

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

400 రోజులు, 4000 కిలోమీటర్లు

# 1500 కిలోమీటర్లు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

నా సోదరుడు స్వామి మీ అక్రమ అరెస్టులకు, వేధింపులకు భయపడే నేత కాదు. ఎదిరించి పోరాడే నాయకుడు. పోలీసులు వైసీపీ క్రియాశీల కార్యకర్తల్లా కాకుండ, చట్టబద్ధంగా వ్యవహరించాలి. వెంటనే స్వామిని విడుదల చేయాలి. తమ పట్ల వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న అహంకార ధోరణిని దళిత సమాజం గమనిస్తోంది. మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధం అయ్యింది.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



# క్విట్ జగన్ .. సేవ్ ఆంధ్రప్రదేశ్

## టిడిపి మహానాడులో తీర్మానం

**ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు, దాడులు**

**సిఎం కోర్టు మినహాయింపులు ఎలా పొందగలుగుతున్నారు?**

**టిడిపి అధికారంలోకి రాగానే ప్రకృతి వినాశనం, సంపద ధ్వంసం పై విచారణ**

**సహజవనరుల సద్వినియోగంతో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళిక**

రాష్ట్రంలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదు. అవినీతి, క్రిమినల్ రాజకీయాల నుంచి విముక్తి కావాలంటే ' క్విట్ జగన్ .. సేవ్ ఆంధ్రప్రదేశ్ ' అనేది ప్రజల నినాదం కావల్సిన అవసరముంది. ఆంధ్రప్రదేశ్ సిఎం దేశంలోనే అత్యంత ధనికుడైన ముఖ్యమంత్రి అని ది ఫ్రంట్, ఏడిఆర్ వంటి సంస్థలు వెల్లడించాయి. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వ్యక్తులు, వ్యవస్థలు, మీడియా, ప్రతిపక్షాలపై దుష్ప్రచారాలు, అక్రమ కేసులతో దాడులతో చేయటం పరిపాటయింది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పదేళ్ళ నుంచి బెయిల్ పై ఎలా వుండగాలిగారు? కోర్టు వాయిదాలకు సైతం హాజరవ్వకుండా ఎలా మినహాయింపు పొందగలుగుతున్నారు? అనేది సామాన్యుని మదిలో మెదిలే ప్రశ్నగా వున్నది. లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత పై మోపిన కుంభకోణాలతో పోల్చితే రాష్ట్ర ముఖ్యమంత్రి కుంభకోణాల విలువ ఎన్నో రేట్లు అధికంగా వుంది. జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్ సిఎం లుగా వున్నప్పటికీ వారికి లేని మినహాయింపులు ఆంధ్రప్రదేశ్ సిఎం కు ఎలా పొందగలుగుతున్నారన్న ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. 2004 లో కేవలం కోటి 73 లక్షలు మాత్రమే ఆస్తి కలిగి.

(2లో)

# యువగళం 1500 కిలోమీటర్లు పూర్తి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువ గళం పాదయాత్ర సోమవారం మరో మైలు రాయి చేరుకుంది. కడప అసెంబ్లి నియోజకవర్గంలో ప్రవేశించిన అనంతరం పాద్పయాత్ర 1500 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నది. ప్రతి వంద కిలోమీటర్లకు ఒక నిర్ధిష్ట హామీ ఇస్తున్న లోకేష్ 1500 కిలోమీటర్ల పూర్తయిన సందర్భంగా కడప నగరంలో మెరుగైన డ్రయినేజి వ్యవస్థ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అందుకు గుర్తుగా ఆలంఖాన్ పల్లె వద్ద శిలాఫలకం ఆవిష్కరించారు.



# పిల్ల సైకోలు కాదు .. నువ్వేరా తేల్చుకుందాం

**మానసిక వైకల్యంతో సైకోగా మారింది ఎవరో తెలుసుకో ప్యాలెస్ బ్రోకర్!**

**తండ్రి శవం పక్కన ఉండగానే సంతకాలు సేకరించిన సైకో ఎవరు?**

**ప్రజా మ్యానిఫెస్టో దెబ్బకు వైసిపి ప్రభుత్వం షేక్**

**చేసే పనులన్నీ ఫేక్. అందుకే ఫేక్ జగన్ అని పేరు పెట్టా**

**భూబకాసురుడు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి**

**చెన్నూరు బహిరంగసభలో నిప్పులు చెరిగిన యువనేత లోకేష్**

చీకట్లో కోడిగుడ్లు వెయ్యడం, పిల్ల సైకోల్ని పంపడం కాదు జగన్. దమ్ముంటే నువ్వే నేరుగారా తేల్చుకుందామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవాల్ విసిరారు. చెన్నూరు బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తూ నిప్పులు చెరిగారు. ప్రసంగం మొదలయ్యాక నమాజ్ విన్పించడంతో కొద్దిసేపు ప్రసంగాన్నిఆపి, తర్వాత ప్రారంభించాను. అనంతరం లోకేష్ మాట్లాడుతూ యువగళం.

**జగన్‌కు నారా లోకేష్ సవాల్**



మనగళం,ప్రజాబలం. యువగళం దెబ్బకి జగన్ కి 70 ఎంఎం సినిమా కనపడుతుంది. కడప గడ్డ పై యువగళం ప్రజాగర్జన చూసి జగన్‌కి

(XIIలో)




# ప్రమాదపుటంచున డ్వాక్రా సంఘాల మనుగడ

## ప్రభుత్వంపై తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ చార్జి షీట్ విడుదల



రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా డ్వాక్రా సంఘాల ఉనికి ప్రమాదంలో పడింది. స్వావలంబన, ఆర్థికాభివృద్ధి ఆశయాలతో మొదలుపెట్టిన డ్వాక్రా సంఘాల భవిష్యత్ నేడు ప్రశ్నార్థకంగా మారింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా వున్న నారా చంద్రబాబు నాయుడు కనబర్చిన ప్రత్యేక శ్రద్ధ కారణంగా డ్వాక్రా సంఘాలు దినదిన ప్రవర్ధమానమై బలీయమైన వ్యవస్థగా రూపు దిద్దుకున్నాయి. డ్వాక్రా సంఘాలు అంటేనే ఆంధ్రప్రదేశ్ పేరు చెప్పుకునే

(2లో)

చైతన్యరథం

# 1500 కి.మీ. మైలురాయిని చేరుకున్న యువగళం పాదయాత్ర

- కడపలో మెరుగైన డ్రైనేజి వ్యవస్థ నిర్మాణానికి శిలాఫలకం
- చెన్నూరు-కొండపేట బ్రిడ్జిపై 1500 అడుగుల యువగళం జెండా ప్రదర్శన



జనగళమే యువగళమై మహోజ్వలంగా సాగుతున్న యువగళం పాదయాత్ర కడప శివారు అలంఖాన్ పల్లె వద్ద 1500 కి.మీ. మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా యువనేత లోకేష్ కడపనగరంలో మెరుగైన డ్రైనేజి వ్యవస్థ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. యువగళం పాదయాత్ర 117వరోజు కమలాపురం



అసెంబ్లీ నియోజవర్గ పరిధిలో హోరెత్తింది. అడుగడుగునా మహిళలు, యువకులు యువనేతకు ఎదురేగి హారతులిస్తూ గుమ్మడికాయలతో దిష్టితీసి అపూర్వ స్వాగతం పలికారు. మలికాసీపల్లో 1500 కిలోమీటర్లు చేరుతుందనగా, చెన్నూరు - కొండపేట బ్రిడ్జిపై 1500 అడుగుల భారీ యువగళం జెండా ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి సెల్ఫీ





దిగి యువనేత ఆనందాన్ని పంచుకున్నారు. 5కోట్లమంది ప్రజల ఆశీస్సులు, 70లక్షలమంది కార్యకర్తల మనోభీష్టమే యువగళానికి ప్రేరణగా నిలచిందని తెలిపారు. 1500 అడుగుల భారీ పతకాన్ని ప్రదర్శించిన కార్యకర్తలను లోకేష్ అభినందించారు. చెన్నూరులో





నిర్వహించిన బహిరంగసభకు కనీవినీ ఎరుగని రీతి జనం హాజరయ్యారు. చెన్నముక్కపల్లి క్యాంప్ సైట్ లో వైసిపి నుంచి పెద్దఎత్తున నాయకులు యువనేత లోకేష్, కమలాపురం ఇన్ చార్జి పుత్తానరసింహారెడ్డి సమక్షంలో



టిడిపిలో చేరారు. అనంతరం 117వరోజు పాదయాత్ర ప్రారంభమై కొండపేటలో కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. చెన్నూరు లో లోకేష్ కి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. లోకేష్ ని చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి తరలివచ్చారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్ కి అభివాదం తెలిపారు.

అందరినీ ఆప్యాయంగా కలుస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఎవరినీ నిరాశపర్చకుండా తనను కలిసేందుకు వచ్చిన వారితో యువనేత ఫోటోలు దిగడంతో ప్రజలు ఆనందం వ్యక్తంచేశారు. తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు తదితర సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. మరో ఏడాదిలో రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. రైతులు, ముస్లింలు, నిరుద్యోగులు, వివిధ గ్రామాల ప్రజలు యువనేతను కలిసి సమస్యలను విన్నవించారు. 117వరోజు యువనేత లోకేష్ 15.7 కి.మీ. దూరం నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1509.4 పూర్తయింది. ఐరన్ సర్కిల్ వద్ద యువనేత పాదయాత్ర కడప అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది.






చైతన్యరథం

# బలిజల అభివృద్ధికి కృషిచేసింది టిడిపినే!

**కాపు రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం**
**సొంత జిల్లాకు జగన్ చేసింది ఏమిటి?**
**రిజర్వేషన్ రద్దుతో కాపులకు తీరని నష్టం**
**బలిజలతో ముఖాముఖిలో నారా లోకేష్**



రాయలసీమ లో బలిజలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకురావడానికి కృషిచేసింది టిడిపియేనని తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మైదుకూరు నియోజకవర్గం భూమయ్యపల్లెలో బలిజ సామాజికవర్గీయులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... బలిజలు జగన్ చేతిలో బాధితులుగా మారారు. రాయలసీమ లో బలిజల్ని జగన్ ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. తన పిల్లలు విదేశాల్లో చదివితే చాలు పేద విద్యార్థులు విదేశాల్లో చదవకూడదు అనే ఆలోచనలో జగన్ విదేశీ విద్య పథకం రద్దు చేశారు. గతంలో కాపులకు అమలు చేసిన రిజర్వేషన్ కి మేము కట్టుబడి ఉన్నాం. జగన్ కక్ష తో కాపు కార్పొరేషన్ ని నిర్వీర్యం చేశారు. పేదరికానికి కులం, మతం, ప్రాంతం ఉండవు. బలిజలకు పెద్ద ఎత్తున అవకాశాలు ఇస్తాం. వారిని గెలిపించాల్సిన బాధ్యత మీ పై ఉంది.

**20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం!**

జగన్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని భ్రష్టు పట్టించి తల్లిదండ్రులు, విద్యార్థులని మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాడు. పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. వైసిపి ప్రభుత్వమే మండలి లో టిడిపి ప్రభుత్వంలో 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయని ఒప్పుకుంది. కడప ప్రజలు ఆలోచించాలి 10 సీట్లలో, 2 ఎంపి స్థానాల్లో వైసిపి ని భారీ మెజారిటీ తో గెలిపించారు. సిఎం సొంత జిల్లా అంటే ఎలా అభివృద్ధి చెందాలి? కేవలం జయంతి, వర్ధంతి కి తప్ప కడప ఆయనకి గుర్తు రావడం లేదు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే ఇప్పటి వరకూ బాధితులకు దిక్కు లేదు. టిడిపి కి 2014 కడప జిల్లా లో ఒకే సీటు ఇచ్చినా అభివృద్ధి ఎంటో చేసి చూపించాం. 2024 ఎన్నికల్లో అదే 10 సీట్లు టిడిపి కి ఇవ్వండి. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం. చెయ్యకపోతే కాలర్ పట్టుకొని నన్ను నిలదీయండి.

**అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ టిడిపి!**

అభివృద్ధి కి కేర్ ఆఫ అడ్రస్ టిడిపి. యువతను క్రీడల్లో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాం. టిడిపి రాజంపేట పార్లమెంటు నుండి 12 సార్లు బలిజ వ్యక్తిని పార్లమెంటుకు పంపిస్తే, జగన్ రెడ్డి రాజంపేట ఎంపీ సీటును మిథున్ రెడ్డికి కట్టబెట్టి బలిజలను వంచించారు. తిరుపతి అసెంబ్లీ సీటును తెలుగుదేశం పార్టీ బలిజలకు కేటాయిస్తే, జగన్ రెడ్డి సొంత వర్గానికి కట్టబెట్టాడు. బలిజ వర్గానికి చెందిన సి.రామచంద్రయ్యను రెండు సార్లు రాజ్యసభ్యుడిగా అవకాశం కల్పించాం. పసుపులేటి బ్రహ్మయ్యను మంత్రి పదవి ఇచ్చాం. చదలవాడ కృష్ణమూర్తికి టీటీడీ ఛైర్మన్ గా నియమించాం. బి.కె.సత్యప్రభను ఎమ్మెల్యే సీటు, ఆమె భర్త ఆదికేశవులు నాయుడుని ఎంపీ చేశాం. విద్యా ఉద్యోగాల కల్పనలో రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీ మేరకు 5శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. వైఎస్ గారు రిజర్వేషన్ ఇస్తానని ఇవ్వలేదు. జగన్ ఏకంగా కాపులకు ఇచ్చిన రిజర్వేషన్లు కట్ చేసాడు.

**కాపులకు రూ.3,100 కోట్లు ఖర్చుచేశాం!**

టిడిపి అధికారంలోక ఉండగా కాపు కార్పొరేషన్ ద్వారా రూ.3100 కోట్లు ఖర్చు చేశాం. ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా 4,528 మంది విద్యార్థుల్ని విదేశాల్లో చదివించాం. ఎన్టీఆర్ ఉన్నత విద్యా పథకం ద్వారా రూ.28.26 కోట్లతో 1,413 మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చాం. కాపు కార్పొరేషన్ ద్వారా 66.50 కోట్లు రుణాలుగా ఇచ్చాం. 33,594 మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చాం. ఉప ముఖ్యమంత్రి పదవిని కాపులకిచ్చాం. ప్రతి జిల్లాలో రూ.5 కోట్లతో కాపు భవన్‌లను నిర్మించాం. కాపు కార్పొరేషన్ రుణాలకు చేసుకున్న 47వేలకు పైగా దరఖాస్తులను రద్దు చేశారు. కాపులకు కల్పించిన రిజర్వేషన్‌ను రద్దు చేయడం ద్వారా ఉద్యోగాలు కోల్పోయారు. స్కూళ్లు, కాలేజీల్లో రిజర్వేషన్ల ప్రాతిపదికన అందించే వేలాది సీట్లు కాపు విద్యార్థులు కోల్పోయారు.

**కాపుభవన్ లను నిలిపేశారు!**

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాపు భవన్స్ నిర్మాణానికి రూ.165 కోట్లు కేటాయిస్తే.. జగన్ రెడ్డి ఆ నిర్మాణాలను సైతం పూర్తి చేయకుండా ఆపేసాడు. కాపులకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలైన అన్ని పథకాలు రద్దు చేశారు. కాపు నేస్తం అంటూ.. అన్ని వర్గాల్లోని మహిళలకు ఇచ్చే పథకాన్నే కాపులకు ప్రత్యేకంగా ఇస్తున్నట్లు చెబుతున్నారు. రైతు భరోసా పథకాన్ని కాపులకు దూరం చేసి.. రైతుల్ని కూడా కులాల వారీగా విడగొట్టారు. జగన్ కాపు కార్పొరేషన్ నిర్వీర్యం చేసి ఒక్క రూపాయి రుణం ఇవ్వలేదు. కాపులను ఆర్థికంగా, రాజకీయంగా దెబ్బతీశాడు జగన్. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అమలు చేసిన విదేశీ విద్య పథకం, నిరుద్యోగ భృతి మళ్లీ ప్రారంభిస్తాం.

**ముఖాముఖి సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

భూమయ్యపల్లెలో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో పలువురు బలిజ సామాజికవర్గ ప్రతినిధులు తమ సమస్యలను లోకేష్ ఎదుట వ్యక్తీకరించారు.

నాగరాజు మాట్లాడుతూ... టిడిపి పాలనలో వచ్చిన రిజర్వేషన్ ను జగన్ తొలగించి తీవ్ర అన్యాయం చేశాడు. దీని వలన విద్య, ఉపాధి అవకాశాలు కోల్పోయాం. మేము ఆర్థికంగానూ, రాజకీయంగానూ వెనుకబడి ఉన్నాం. నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరాడు.

అన్నయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వం వచ్చిన తరువాత బలిజ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిన విదేశీ విద్య, స్కాలర్ షిప్స్ రద్దు అయ్యి మానసిక ఒత్తిడి కి గురి అవుతున్నారు. విదేశాలు వెళ్లిన వారు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నత విద్య చదవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశాడు.

మనోహర్ మాట్లాడుతూ... వైసిపి పాలనలో కాపు కార్పోరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణం రావడం లేదు. కమ్యూనిటీ భవనాలు నిర్మాణం చెయ్యడానికి ప్రభుత్వం ఎటువంటి సహాయం అందడం లేదు. స్వయం ఉపాధికి జగన్ ప్రభుత్వం లో ఎటువంటి సహాయం అందడం లేదన్నారు.

వెంకటగిరి మాట్లాడుతూ... బలిజలని బీసీల్లో చేర్చితేనే మాకు న్యాయం జరుగుతుందని చెప్పారు.



# ప్రమాదపుటంచున డ్వాక్రా సంఘాల మనుగడ

## నాలుగేళ్ల వైసీపీ పాలనలో డ్వాక్రా మహిళలకు జరిగిన అన్యాయంపై చార్జ్‌షీట్

వైసీపీ నాలుగేళ్ల పాలనలో మహిళలకు జరిగిన అన్యాయం గత 40 ఏళ్లలో ఏ ప్రభుత్వంలో కూడా జరగలేదు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డ్వాక్రా మహిళల్ని వంచించారు. ఒకప్పుడు డ్వాక్రా సంఘాలంటే ఆంధ్రప్రదేశ్ పేరు చెప్పుకునే పరిస్థితి నుండి నేడు రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలు లేకుండా చేసే కుట్ర జరుగుతోంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ చర్యల వల్ల డ్వాక్రా సంఘాల ఉనికి ప్రమాదంలో పడింది. స్వావలంబన, ఆర్థికాభివృద్ధి ఆశయాలతో మొదలుపెట్టిన డ్వాక్రా సంఘాల భవిష్యత్ నేడు ప్రశ్నార్థకంగా మారింది. దశాబ్దాల తరబడి చంద్రబాబు తీసుకున్న శ్రద్ధ కారణంగా దినదిన ప్రవర్ధమానం చెందిన డ్వాక్రా వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారు. వైసీపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సింగిల్ విండో విధానంతో డ్వాక్రా సంఘాల ఆర్థిక మూలాలను దెబ్బతీస్తున్నారు. డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలను గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోకి తేవడంతో బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలకు అర్హత పొందాలంటే వాలంటీర్ల అనుమతి తప్పనిసరి అంటూ వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారు.

1) కోటి మంది సభ్యులు ఏటా రూ.9 వేల కోట్లకు పైగా పొదుపు.. రూ. 21 వేల కోట్లకు పైగా బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని రాష్ట్ర ప్రగతికి బాటలు వేసేందుకు డ్వాక్రా సంఘాలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది.

2) అభయహస్తం కింద ఎల్ఐసీలో దాచుకున్న రూ. 2,000కోట్లకు పైగా నిధులను స్వాహా చేసి, స్త్రీ నిధి రుణాలను నిలిపేసి మహిళల ఆర్థిక మూలాలపై జగన్ రెడ్డి దెబ్బకొట్టారు.

3) జగనన్నసంపూర్ణ గృహ హక్కు ఒటిఎస్ పథకానికి డబ్బులు చెల్లించేందుకు డ్వాక్రా గ్రూపుల పొదువులో నుంచి రుణాలు బలవంతంగా ఇప్పించాలని అక్క, చెల్లెమ్మల పొదుపు ఖాతాలు ఖాళీ చేయించారు. సంఘాల్లో సభ్యత్వం లేకుండా ప్రైవేటు వడ్డీ వ్యాపారులతో అధికారులే అధికవడ్డీకిరుణం ఇప్పించి 'కాల్ మనీ' తరహా దందాకు తెరలేపారు.

4) ఎన్నికల సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మహిళా సంఘాలకు సున్నా వడ్డీ అమలు చేస్తానని, మొత్తం వడ్డీ భరిస్తానని అక్క చెల్లెమ్మలకు హామీలు గుప్పించారు. అధికారం చేపట్టగానే మాట మార్చారు. సున్నా వడ్డీ పరిమితిని కుదించడంతో ఒక్కో మహిళకు రెండు వేలకు మించి లబ్ధి చేకూరలేదు.

5) ఉద్యోగులకు జీతాలివ్వడానికి, పెన్షన్లకు కూడా అప్పులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే అందిన చోటల్లా అప్పులు చేయడంతో.. కొత్త అప్పులు ఇచ్చేందుకు బ్యాంకులు, ఆర్బీఐ, ఆర్థిక సంస్థలు వెనకాడుతున్నాయి. ఈ నేపథ్యంలో డ్వాక్రా సంఘాలకు చెందిన రూ. 8,706 కోట్లపై కన్నేశారు. ఆ సొమ్ము జాతీయ బ్యాంకుల్లో ఉంటే తీసుకోవడం సాధ్యం కాదని గుర్తించి.. పట్టణ కో ఆపరేటివ్ బ్యాంకుల్లోకి మార్చాలని ఆదేశాలు ఇచ్చారు.





# ప్రమాదపుటంచున డ్వాక్రా సంఘాల మనుగడ

6) రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు సభలు జరిపినా డ్వాక్రా మహిళలు తప్పనిసరిగా హాజరుకావాలి లేకుంటే ప్రభుత్వం నుంచి లభించే సంక్షేమ పథకాలు నిలిపేస్తామని సున్నా వడ్డీ రాయితీ, ఆసరా, చేయూత తదితర పథకాలు అందబోవని బెదిరించి హక్కులను కాలరాస్తున్నారు.

7) చేయూత పథకానికి అన్ని అర్హతలున్నా సచివాలయాల్లో కులం, రాజకీయ పార్టీలను చూసి కోత కోస్తున్నారు. ప్రభుత్వం చెప్పిన దానికన్నా అదనంగా ఒక యూనిట్ వాడినా, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నా అనర్హులుగా ప్రకటిస్తున్నారు.

8) చెత్తపన్ను చెల్లిస్తేనే డ్వాక్రా సంఘాల మహిళలకు చేయూత పథకం అందిస్తామని ప్రభుత్వం ఆదేశాలిచ్చి మహిళలను వేధిస్తోంది.

9) వందా, యాభైకి భర్త దగ్గర చెయ్యి చాచే స్థితి నుంచి డ్వాక్రా ఏర్పాటుతో నెలకు రూ. 10,000 సంపాదించుకునే స్థాయికి మహిళలను తీసుకెళ్లి వారి ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు బాటలు వేస్తే వాటిని జగన్ నాశనం చేశారు.

10) చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ ఎగొట్టారన్న జగన్ మాటలు అబద్ధం. రూ. 13,655 కోట్ల రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి రూ. 18,500 కోట్లు రుణమాఫీ చేస్తే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

11) సింగిల్ విండో విధానం పేరుతో డ్వాక్రా మహిళలను వాలంటీర్ల పెత్తనం కిందకు తీసుకువచ్చి వారి హక్కుల్ని కాలరాశారు.

12) డ్వాక్రా మహిళలకు టీడీపీ హయాంలో రూ. 5 లక్షల వరకూ సున్నా వడ్డీ రాయితీ ఇస్తే రూ. 10 లక్షలు వడ్డీ రాయితీ ఇస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చి మాటతప్పి రూ. 3 లక్షలకు కుదించి కోటి మంది డ్వాక్రా మహిళలను మోసం చేశారు.

13) ఆర్పీలను తొలగించి వారి కుటుంబాన్ని రోడ్డున పడేసేందుకు కంకణం కట్టుకున్నారు.

14) డ్వాక్రా సంఘాల స్వతంత్రతను, స్వీయ విచక్షణను దెబ్బతీసేలా వాటిని గ్రామ సచివాలయం పరిధిలోకి తెచ్చారు. రుణాల కోసం సభ్యులు ఇకపై గ్రామ వాలంటీర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితికితెచ్చారు.

15) డ్వాక్రా సంఘాల నిధులను తాకట్టు పెట్టి బ్యాంకుల నుండి ప్రభుత్వం రుణం పొంది ఆ నిధులను నవరత్నాలకు మళ్లించే ప్రయత్నంలో వున్నారు.

16) వైఎస్ఆర్ జగనన్న ఇంటి నిర్మాణం కోసం డ్వాక్రా సభ్యులు బ్యాంకుల్లో దాచుకొన్న సొమ్మును రుణంగా ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ చర్యతో పొదుపు సంఘాల స్ఫూర్తి దెబ్బతినడమే కాదు,సభ్యుల మధ్య విభేదాలు తలెత్తాయి.

17) రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల్లో 98 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉంటే 'ఆసరా పథకం' 78 లక్షల మందికి మాత్రమే అందింది. మిగతా 20 లక్షల మంది అక్కా చెల్లెమ్మలకు ఎగనామం పెట్టారు.

18) గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోనూ నివశించే పేదల ఆర్థిక స్వావలంభన కోసం రూపొందించిన స్వయం సహాయక సంఘాలను వైసీపీ కార్యకర్తలుగా మార్చే కుట్రకు తెరలేపారు





# ప్రమాదపుటంచున డ్వాక్రా సంఘాల మనుగడ

19) గ్రామ సమాఖ్య లోని డ్వాక్రాసంఘాల సంఖ్యకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 28,000 మందియానిమేటర్ల నియామకం జరిగింది. ఇప్పుడు ధ్వాక్రా సంఘాల విలీనం పేరుతో 10,000 మందిని తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. కొద్దిపాటి జీతంతో పనిచేసే యానిమేటర్ల భవిష్యత్ ను అంధకారంలోకి నెడుతున్నారు.

20) పట్టణాల్లో మహిళా సంఘాలు బ్యాంకుల్లో మాత్రమే హహిళలు పొదుపు చేస్తున్నారు. ఇప్పుడు స్లమ్ లెవెల్ ఫెడరేషన్ (ఎస్ఎల్ఎఫ్) లోనూ పొదుపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో మహిళా సభ్యులపై పొదుపు భారం పడుతోంది.

21) డ్వాక్రా సంఘాలను బ్యాంకుల నుంచి సొసైటీలకు మళ్లిస్తే తద్వారా సహకార ఎన్నికల్లో లబ్ధి చేకూరుతుందని కుట్రలకు తెరలేపారు.

22) ఆసరా పథకం పేరుతో రాష్ట్రంలోని కోటి మంది డ్వాక్రా మహిళలను నిట్టనిలువునా మోసం చేశారు.

23) డ్వాక్రా సంఘాలకు ఇచ్చే ఋణ పరిమితిని రూ.10లక్షల నుంచి రూ.20లక్షలకు పెంచడంతో పాటు వారి పొదుపు ఖాతాలపై ఎలాంటి ఆంక్షలు పెట్టకూడదని ఆర్బీఐ స్పష్టం చేసినా ఋణ పరిమితిని రూ.3లక్షలకే కుదించి మహిళల్ని మోసం చేశారు.

24) బ్యాంకుల నుంచి తీసుకున్న ఋణాలను సకాలంలో తిరిగి చెల్లించే డ్వాక్రా మహిళలకు ప్రభుత్వమే వడ్డీ చెల్లించే పథకం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి అమలులో ఉన్నా జగన్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఆ డబ్బులు చెల్లించకపోవడంతో డ్వాక్రా సంఘాలే ఈ వడ్డీని చెల్లించాల్సి వస్తోంది.

25) ప్రభుత్వం నుండి డబ్బులు తీసుకుంటున్న డ్వాక్రా మహిళలు పనికిమాలినవాళ్లు అని మంత్రి ధర్మాన ప్రసాదరావు కోటి మంది మహిళలను అవమానించినా సీఎం స్పందించలేదు.

26) – వైసీపీ ప్రచార ఆర్భాటాలకు ధ్వాక్రా మహిళలను ఇబ్బంది పెడుతున్నారు. ఆసరా పథకం చెక్కుల పంపిణీ పేరుతో ప్రతి మండలంలోనూ సభలు పెట్టి డప్పు కొడుతున్నారు మండుటెండల్లో సభలకు సొంత ఖర్చులతా రావాలంటూ ఒత్తిళ్లు పెడుతున్నారు. బలవంతం చేసి బెదిరించి మహిళలను తరలిస్తున్నారు. అందుకు తగ్గట్టు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించారు.

27) మహిళా సంఘాల సభ్యులకు డబ్బు వేశామని జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి రెండు నెలలు దాటినా మహిళల బ్యాంకు ఖాతాల్లో ఇంతవరకు డబ్బులు పడలేదు.

28) ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ధ్వాక్రా మహిళలకు ప్రభుత్వాలే రుణాలిచ్చి వ్యాపారాలు చేయించేవి. తద్వారా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి బాటలో నడిచేవి. వైసీపీ ప్రభుత్వం కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది.

29) అక్కచెల్లెమ్మల శ్రమను వైసీపీ నేతలు దోచుకుంటున్నారు. పొదుపు సంఘాల మహిళలు పోగు చేసుకున్న సొమ్ముకు కాపలాగా ఉండాల్సిన డీఆర్ డీఏ సిబ్బందిలో కొందరు వైసీపీ నేతలతో కుమ్మక్కై కోట్లాది రూపాయలు దారిమళ్లించారు. ఒక్క అనంతపురంలోనే రూ. 30 కోట్లు మాయం చేశారు.

30) ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన డ్వాక్రా మహిళలకు ఆర్థిక చేయూతనందించి జీవనోపాధి కల్పించేందుకు ఉద్దేశించిన 'ఉన్నతి' పథకానికి నిధులు కేటాయింపులో వైసీపీప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. టీడీపీ హయాంలో రూ.811 కోట్లకు పైగా నిధులు ఇవ్వగా వైసీపీ హయాంలో మొండిచేయి చూపారు.





# ప్రమాదపుటంచున డ్వాక్రా సంఘాల మనుగడ

31) డ్వాక్రా సంఘాల లావాదేవీలపై టీడీపీ హయాంలో ఏటా ఆడిట్ నిర్వహించేవారు. కానీ సభ్యుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పదేళ్లకు ముందు ఏర్పాటైన సంఘం నుండి రూ. 2000 పదేళ్లలోపు వాటికి రూ. 1000 చొప్పున వసూలు చేస్తున్నారు.

32) వైసీపీ కార్యక్రమాలకు హాజరుకావాలని తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో గడప గడపకు కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలంటూ డ్వాక్రా గ్రూపు మహిళలకు డిప్యూటీ మేయర్ ఆదేశాలు జారీ చేశారు.

33) మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామంటూ జగనన్న మార్ట్ లను ఏర్పుటు చేయడానికి ఒక్కో డ్వాక్రా గూపు నుంచి రూ. 2 వేల నుంచి రూ. 5 వేల వరకు వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే ప్రభుత్వ పథకాలను అడ్డుకుంటామని బెదిరిస్తున్నారు.

34) 2008లో అప్పటి ప్రభుత్వం ఆమ్ ఆద్మీబీమా యోజన, అభయహస్తం లాంటి బీమా పథకాల ఫలాలను కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చురుకుగా ఉన్న డ్వాక్రా సంఘాల సభ్యులను నియమిస్తే.. జగన్ ప్రభుత్వం రాగానే వారిని తొలగించి వాలంటీర్లను నియమించారు.

35) చంద్రబాబు నాయుడు దీపం పథకం కింద 25 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇస్తే జగన్ కొత్తగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వకపోగా సిలిండర్ ధరలు పెంచారు.

36) డ్రాక్రా గ్రూపుల ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న సంజీవని జనరిక్ మెడికల్ షాపులను నిర్వీర్యం చేశారు.

37) "మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి డోన్ పురపాలక ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు.. మహిళలు గ్రూపులు అన్నీ హాజరవ్వాలి,లేకుంటే హాజరు వేసుకొని జరిమానా వేస్తాం" (13.10.2022.) మెప్మా అధికారి బెదిరింపు.

"విశాఖ మూడు రాజధానుల గర్జన సభకు ప్రతి డ్వాక్రా గ్రూపు నుంచి మహిళలు రావాలి.. లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయి. మీటింగ్ కు రానివాళ్ల పేర్లు నమోదు చేసి డ్వాక్రా గ్రూపుల్లో నుంచి తీసివేస్తాం" (15.10.2022.) మెప్మా అధికారులు.

డ్వాక్రా సంఘాల మెడలపై కత్తి పెట్టి బెదిరించి, బాధించి, వేధించి సభలకు తరలిస్తున్నారు. సమావేశాలకు రానివారి నుంచి డబ్బులు కూడా వసూలు చేస్తున్నారు.

### జగన్ రెడ్డి హామీ.. అమలులో మోసం

38) ఏప్రిల్ 11, 2019 నాటికి డ్వాక్రా మహిళలకు ఉన్న రుణాలన్నింటినీ ఆసరా పేరుతో మాఫీ చేస్తానని జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రూ. 27,451 కోట్లు మాఫీ చేయాలి. కానీ రూ. 25,517 కోట్లుగా పేర్కొన్నారు. తర్వాత సుమారు రూ. 2 వేల కోట్లు కోత పెట్టి.. రూ. 25 వేల కోట్లే అంటున్నారు. రూ. 2 వేల కోట్లు డ్వాక్రా మహిళలు ఎన్నికలకు ముందు 10 రోజుల్లోనే చెల్లించేశారా?

39) తెలుగుదేశం ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్ని అధిగమించి వాయిదాల్లో రుణమాఫీ చేస్తే విమర్శలు చేసిన జగన్ రెడ్డి.. ఆర్థిక స్థితి బాగుందని చెబుతూనే నాలుగు వాయిదాల్లో చెల్లిస్తామని,ఆచరణలో లబ్ధిదారుల్లో భారీగా కోత పెడుతూ ద్రోహానికి పాల్పడుతున్నారు.





# ప్రమాదపుటంచున డ్వాక్రా సంఘాల మనుగడ

40) డ్వాక్రా సంఘాల ప్రస్తుత రుణాలు (31.03.2022) నాటికి రూ. 40,490 కోట్లకు చేరి డ్వాక్రా సంఘాలు రుణం భారంలోకి కూరుకుపోయాయి.

41) పొదుపు మహిళలు బ్యాంకులో లోన్ తీసుకున్నప్పుడు బ్యాంక్ అధికారులు కచ్చితంగా డిపాజిట్ చేయాలని ఒత్తిడి తెస్తున్నా , పొదుపు లోన్లు తీసుకోకుండా అడ్డుపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

42) అభయ హస్తం పథకం కలిగిన పొదుపు మహిళలకు పెన్షన్ పొందడానికి అర్హత ఉన్నా పెన్షన్లు ఇవ్వడంలేదు

## చంద్రన్న పాలనలో డ్వాక్రా మహిళలకు సాయం

పథకం .................................. నగదు మొత్తం

బ్యాంకు లింకేజీ .................... రూ. 67,500 కోట్లు

పసుపు-కుంకుమ ................ రూ. 10,000 కోట్లు

రుణమాఫీ ........................... రూ. 8,500 కోట్లు

వడ్డీ రాయితీ ........................ రూ. 2,550 కోట్లు

ఉన్నతి .................................. రూ. 811 కోట్లు

స్త్రీ నిధి ............................... రూ. 4,455 కోట్లు

- ప్రభుత్వ, వైసీపీ సభలకు జనం తరలింపు కోసమే డ్వాక్రా సంఘాలు ఉన్నాయనేలా దుస్థితిని తెచ్చారు.
- ఇసుక ఆదాయం తాడేపల్లి ప్యాలెస్ కు చేరగా..ధాన్యం కొనుగోళ్లు దళారులపాలయ్యాయి.
- అభయహస్తం నిధులు రూ.2,100 కోట్లను ఎల్బీసీ లాక్కుంది.
- సున్నా వడ్డీ రుణాలు రూ.10లక్షలకు పెంచుతానని హామీ ఇచ్చి రూ.3 లక్షలకు కుదించారు.
- బ్యాంకుల్లోని రూ.10,741 కోట్ల పొదుపు సొమ్మును కొట్టేశారు.
- 18.63 శాతం అంటూ పచ్చి అబద్దాలు మాట్లాడారు.
- సున్నా వడ్డీ రుణాలు రూ.3లక్షల కుదించారు.
- రూ.27 వేల కోట్ల రుణమాఫీకి గానూ, ఆసరా పేరుతో జగన్ రెడ్డి ఇచ్చింది రూ.19,178 కోట్లు మాత్రమే, సున్నా వడ్డీ అంటూ ప్రచారం, పావలా వడ్డీకి పరిమితం, సున్నా వడ్డీ కింద చెల్లించాల్సింది రూ. 4645 కోట్లు. కానీ, చెల్లించింది రూ. 1261 కోట్లే
- ఆసరాతో గ్రూపు మొత్తానికి రూ.25 వేలు (ఒక్కొక్కరికి రూ.2500 మాత్రమే)
- వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అనుమతి ఉంటేనే రుణాలు 11. మొండి బకాయిదారులకు మాత్రమే లబ్ధి, ఎస్సీ, ఎస్టీ
- వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అనుమతి ఉంటేనే
- మొండి బకాయిదారులకు మాత్రమే లబ్ధి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు టోకరా
- శిక్షణ కేంద్రాలు లేవు. స్వయం ఉపాధి లేదు.
- కొత్త కనెక్షన్లు శూన్యం, గ్యాస్పై వ్యాట్ 10% పెంపు 14. జగన్ రెడ్డి పాలనలో మహిళలపై 52వేలకు పైగా అత్యాచారాలు, హత్యలు, అఘాయిత్యాలు, దౌర్జన్యాలు, మహిళా భద్రత శూన్యం.

చైతన్యరథం

# వైసీపీ నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు

## కమలాపురంలో వారందరినీ పార్టీలోకి ఆహ్వానించిన లోకేష్

వచ్చే ఎన్నికల్లో కమలాపురంలో గెలుపేలక్ష్యంగా టీడీపీ కార్యకర్తలు పనిచేయాలని అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాక్షసపాలనను అంతమొందిస్తేనే కడపజిల్లా వాసులకు స్వేచ్ఛ కలుగుతుందని తెలిపారు. చెన్నముక్కపల్లి విడిది కేంద్రంలో కమలాపురం నియోజకవర్గం తప్పెట్ల గ్రామానికి చెందిన సర్పంచ్ గడికోట శాంత, భర్త సుధాకర్ రెడ్డి, గండిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచులు గాలి ప్రసాద్ రెడ్డి, దర్శన్ రెడ్డి, మిట్టపల్లికి చెందిన మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, గోనుమాకపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, అంబవరం మాజీ ఎంపీటీసీ ముంతా జానయ్య, సీనియర్ నేతలు రామసుబ్బారెడ్డి, నాగేంద్ర రెడ్డి, దళిత నేతలు కొప్పుల జగన్, అనిల్, చంటితో పాటు పలువురు దళిత యువకులు సోమవారం లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పిన లోకేష్ సాదరంగా పార్టీలోకి





ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ సీఎం సొంత జిల్లాలోనే ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి ఉందని, కడప జిల్లాలోనూ జగన్ పనైపోయిందని పేర్కొన్నారు. జగన్ ను నమ్ముకున్నవారే వైసీపీ నుండి బయటకు వస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ జగన్ కు కడప జిల్లాలో ఎదురుగాలి వీచిందన్నారు. పార్టీలో చేరిన పలు గ్రామాల వారు, నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వారూ లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. మిట్టపల్లికి చెందిన 20 కుటుంబాలు, గంగిరెడ్డిపల్లికి చెందిన 30 కుటుంబాలు, గోనుమాకులపల్లికి చెందిన 30 కుటుంబాలు, అలిదిన, పాయసంపల్లి, వడదుర్తి, చడిపిరాళ్లకు చెందిన ఎస్సీలు, ఎస్ఆర్ నగర్, జెజి నగర్ కాలనీ, ఉప్పర్పల్లికి చెందిన 40 కుటుంబాలు, తోలగంగనపల్లికి చెందిన 8 కుటుంబాల వారితో పాటు పలువురు టీడీపీలో చేరారు.

## ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం

### నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం తపెట్ల గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి కడప జిల్లాలో ఇసుక అక్రమాలు పెరిగి పోయాయి. జిల్లాలో 11 క్వారీలకు అనుమతులుంటే, రెట్టింపు క్వారీల్లో అనధికారికంగా ఇసుక తవ్వుతున్నారు. జెపి వెంచర్స్ పేరుతో రాత్రింబవళ్లు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వుతున్నారు. భూగర్భజలాలు మరింత ఇంకిపోయేలా లోతుగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. దొంగ వేబిల్లులతో ఇసుక తోలుతూ సీనరేజీ ఆదాయానికి గండికొడుతున్నారు. తపెట్ల గ్రామంలోని రోడ్లు ఇసుక రవాణా వాహనాల వల్ల పాడైపోయాయి. జిల్లా వ్యాప్తంగా నెలకు సుమారు రూ.50కోట్లు దోచుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి సొంత బంధువులు బినామీ పేర్లతో దోచుకుంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక అక్రమ ఇసుక తవ్వకందారులపై చర్యలు తీసుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో ఇసుక మాఫియా ధనదాహం కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 61 మంది అమాయకులు బలయ్యారు, వారికి ఇంతవరకు ఎటువంటి పరిహారం అందజేయలేదు. జయప్రకాష్ పవర్ వెంచర్స్ అనే బినామీ సంస్థను అడ్డుపెట్టుకొని అడ్డగోలు దోపిడీపర్వానికి తెరలేపారు. గత నాలుగేళ్లుగా ఇసుక ద్వారా జగన్ అండ్ కో రూ.10వేల కోట్లు దోచుకున్నారు. స్థానిక నదుల నుంచి ఇసుకను పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. నదీజలాలను పరిరక్షిస్తూ ఇసుక విధానాన్ని సరళీకరించి స్థానికులకు అందుబాటులోకి తెస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



## విజయవాడ, కడపలలో హజ్ హౌస్‌ల నిర్మాణం

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విజయవాడ, కడప హజ్ హౌస్ ల నిర్మాణాన్ని పూర్తిచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కమలాపురం నియోజకవర్గం చెన్నూరు హజ్ హౌస్ వద్ద మండల మైనారిటీలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. చెన్నూరు గ్రామంలోని ఖిల్లా మసీదుకు టీడీపీ పాలనలో 12.55ఎకరాల స్థలం ఇచ్చారు. ఆ భూమిని హజ్ హౌస్ నిర్మాణానికి కేటాయించి, రూ.28కోట్లతో నిర్మాణ పనులు చేపట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక హజ్ హౌస్ ను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దానిలోని ఫర్నీచర్, ఫ్యాన్లు, బీరువాలు, ఫ్రిజ్ లను కూడా దొంగిలించారు. హజ్ హౌస్ ను పట్టించుకోకపోవడం వల్ల అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. హజ్ హౌస్ వద్ద పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు మొలిచి పందులు తిరిగే స్థితిలో ఉంది. నేటికీ హజ్ హౌస్ వద్ద ఎటువంటి ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించడం లేదు. హజ్ హౌస్ కు సెక్యూరిటీ, స్టాఫ్ ఎవర్నీ ప్రభుత్వం నియమించలేదు. మీరు అధికారంలోకి వచ్చాక హజ్ హౌస్ నిర్మాణాన్ని పూర్తిచేయండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో మైనారిటీల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కరువైంది. వేలకోట్ల రూపాయల వక్ఫ్ ఆస్తులను వైసిపినేతలు విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. పవిత్రమైన ప్రార్థనా స్థలాలను కూడా వైసీపీ దొంగలు వదలడం లేదు. పేద ముస్లింలను పూర్తి ప్రభుత్వ ఖర్చులపై హజ్ యాత్రకు పంపిస్తాం. మైనారిటీల ఆస్తుల సంరక్షణకు చర్యలు చేపడతాం. రాష్ట్రవ్యాప్తంగా వైసిపీ నేతలు ఆక్రమించిన మైనారిటీల ఆస్తులను స్వాధీనం చేసుకొని తిరిగి వక్ఫ్ బోర్డుకు అప్పగిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



## మోటార్లకు మీటర్లు రద్దు చేస్తాం

### నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చాక మోటార్లకు మీటర్లు రద్దుచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం చెన్నూరు క్రాస్ వద్ద కమలాపురం నియోజకవర్గ రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా నియోజకవర్గంలో 14,452 వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. మోటార్లకు మీటర్లు బిగించడం ద్వారా ఒక్కో రైతునుంచి రూ.35వేలు వసూలు చేసేందుకు ప్లాన్ వేశారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులపై రూ.88వేల కోట్లు రైతులపై భారంపడే అవకాశం ఉంది. మీరు అధికారంలోకి వచ్చాక మోటార్లకు మీటర్లు లేకుండా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. మోటార్లకు మీటర్లు పెట్టడం ద్వారా జగన్ రైతుల మెడకు ఉరితాడు బిగించాలని చూస్తున్నాడు. వైసిపి అధికారంలోకి వచ్చాక గతంలో టిడిపి ప్రభుత్వం అమలుచేసిన రైతు సంక్షేమ పథకాలన్నీ జగన్ రద్దుచేశారు. ఇప్పటికే జగన్ అనాలోచిత విధానాల కారణంగా రాష్ట్రరైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. రైతులకు అన్నదాత పథకం కింద ఏటా రూ.20వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో నిరుద్యోగులకు ఉద్యోగాలు

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి ఇక్కడ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం చెన్నూరు పోలీస్ స్టేషన్ వద్ద కమలాపురం నియోజకవర్గ నిరుద్యోగులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

కడపజిల్లాలో స్టీల్ ప్లాంట్ తెచ్చి ఉద్యోగాలిస్తామని జగన్మోహన్ రెడ్డి చెప్పారు. రెండుసార్లు శంకుస్థాపన చేసేరే తప్ప, నేటికీ అక్కడ పనులు ప్రారంభించలేదు. ప్రతియేటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పిన జగన్ మాటతప్పిమడమ తిప్పారు టీడీపీ అధికారంలోకి వచ్చాక కడపజిల్లా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. టీడీపీ పాలనలో గ్రూపు ఉద్యోగాలు, ఇంజినీర్ ఉద్యోగాలు పెద్దఎత్తున భర్తీ చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రతియేటా జాబ్ క్యాలెండర్ ఇచ్చి యువతను ఆదుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. అబద్దాలు, మోసం, వంచనకు ప్రతిరూపం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. అధికారంలోకి వచ్చాక 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని చెప్పి నిరుద్యోగులను నిండాముంచారు. జగన్ మాయమాటలు నమ్మి మోసపోయిన 470మంది నిరుద్యోగులు తీవ్ర నిరాశ,నిస్పృహకు గురై ఆత్మహత్య చేసుకున్నారు. కడప స్టీల్ ప్లాంట్ కు టిడిపి హయాంలో భూసేకరణ చేసి శంకుస్థాపనచేస్తే, మళ్లీమళ్లీ శిలాఫలకాలు వేయడం తప్ప ఈయన చేసిందేమీ లేదు. అధికారంలోకి వచ్చాక ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ప్రభుత్వోద్యోగాలు భర్తీచేస్తాం. ప్రైవేటురంగంలో 20లక్షల ఉద్యోగావకాశాలు కల్పించి నిరుద్యోగాన్ని నిర్మూలిస్తాం. చదువుకున్న నిరుద్యోగులకు నెలకు రూ.3వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి అందజేస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

## పరిశీలనకు నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక దివ్యాంగులకు ఆర్టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణసౌకర్యం కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కమలాపురం నియోజకవర్గం శేషయ్యవారిపల్లిలో నియోజకవర్గంలోని దివ్యాంగులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అన్ని జిల్లాల్లో దివ్యాంగుల సంక్షేమ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి. వికలాంగులకు పెన్షన్ పెంచుతామని వైసీపీ మోసం చేసింది. మీరు అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల పెన్షన్ ను రూ.6వేలకు పెంచాలి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల సాకులతో 95వేల మంది దివ్యాంగుల పెన్షన్లను వైసిపి ప్రభుత్వం తొలగించింది, వాటన్నింటినీ పునరరుద్ధరించాలి. దివ్యాంగుల రోస్టర్ పాయింట్ టాప్-10లో పెట్టాలి. స్వయం ఉపాధి కల్పిస్తే దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపినవారవుతారు. భార్యభర్తలు దివ్యాంగులైతే వారిలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలి. చదువులేని వారికి రూ.5లక్షలు రుణం ఇప్పించాలి. దివ్యాంగులున్న కుటుంబానికి అంత్యోదయ కార్డుల ద్వారా 35కేజీల బియ్యం, ఉచితంగా 6 సిలిండర్లు ఇవ్వాలి. ఆర్టిసీలో వికలాంగుల రిజర్వేషన్ ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలి. ప్రభుత్వ కార్యాలయాలకు దివ్యాంగులు వెళ్లేలా ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేయాలి. సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులు, వాళ్ల కుటుంబ సభ్యులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. దివ్యాంగుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేసింది. సదరం సర్టిఫికెట్లు ఇవ్వకుండా దివ్యాంగులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వంలో దివ్యాంగుల సంక్షేమానికి రూ.6,500 కోట్లు ఖర్చుచేశాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సర్టిఫికెట్లు కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా శాశ్వత సర్టిఫికెట్లు జారీచేస్తాం. వైసిపి అధికారంలోకి వచ్చాక ట్రైసైకిళ్లు, త్రీ వీలర్ స్కూటర్లు, కృత్రిమ అవయవాలు పంపిణీ నిలిపేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల ఉపాధికి సబ్సిడీ రుణాలను అందజేస్తాం. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ర్యాంపుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# జీవో 217 ను రద్దుచేస్తాం

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 217 జిఓను రద్దుచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా కమలాపురం నియోజకవర్గం శేషయ్యవారిపల్లిలో మత్స్యకార సంఘాల ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

మత్స్యకారుల జీవనానికి గొడ్డలిపోటుగా పరిణమించిన జీఓ 217ను పూర్తిగా రద్దు చేయాలి.చెరువుల్లో పూడికలు తీయించి చేపలను కాపాడాలి. ఉపాధిహామీ పథకం ద్వారా మత్స్యకార సంఘాలకు పూడికతీత పనులు ఇప్పించాలి. మత్స్యకార బీమా పథకాన్ని ఏ ప్రమాదంలో చనిపోయినా వర్తింపజేయాలి. రాయలసీమ మత్స్యకారులకు కూడా మత్స్యకార భరోసా పథకాన్ని వర్తింపజేయాలి. గతంలో ఇచ్చిన విధంగా ప్రతి చెరువుకు చేపపిల్లలను ఉచితంగా అందించాలి. మత్స్యకారులకు గతంలో ఇచ్చిన విధంగా పనిముట్లు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు సబ్సిడీపై ఇప్పించాలి. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి. ప్రతి పట్టణం, నియోజకవర్గంలో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలి. బెస్త కార్పొరేషన్ ద్వారా మత్స్యకారులకు జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలి. రాయలసీమ ప్రాంతంలో మత్స్య డిప్లమో కాలేజీ ఏర్పాటు చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. మత్స్యకారుల పొట్ట కొట్టేందుకు జగన్ ప్రభుత్వం జీఓ 217 తెచ్చింది. చెరువులు, కాలువలు, నదులను కూడా వైసీపీ నేతలు కబ్జా చేసి మత్స్యకారులకు అన్యాయం చేస్తున్నారు. ఆదరణ పథకాన్ని రద్దు చేసి మత్స్యకారులకు సబ్సిడీ పథకాలను రద్దు చేశారు. చెరువులు, నదులు, కాల్వలు చేపలవేటకు మత్స్యకారులకు హక్కు కల్పిస్తాం. మత్స్యకార భరోసాను రాయలసీమలో మత్స్యకారులకు కూడా అమలుచేస్తాం. ప్రతి నియోజకవర్గంలో చేపలమార్కెట్లు ఏర్పాటు చేసి మత్స్యకారులకు షాపులు కేటాయిస్తాం. చేపలవేటకకు అవసరమైన బోట్లు, వలలను సబ్సిడీపై అందజేస్తాం. మత్స్యకారులకు బీమా సౌకర్యం, ఆదరణ పథకాలను పునః ప్రారంభిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# ఇసుక విధానాన్ని సరళీకరిస్తాం

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక ఇసుక విధానాన్ని సరళీకరించి స్థానికులకు అందుబాటులోకి తెస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కడప వినాయక్ నగర్ జంక్షన్ లో 49వ డివిజన్ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక రూ.1300కు ఇంటికి చేరేది. వైసీపీ అధికారంలోకి వచ్చాక యూనిట్ ఇసుక 8వేలు పెట్టినా దొరకని పరిస్థితి నెలకొంది. వైసిపి ప్రభుత్వం వచ్చాక నిర్మాణాలు లేక కడపలో దాదాపు 500 ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు, కూలీలకు పనులు లేకుండా పోయాయి. చెరువులో మట్టి తోలాలంటే పెనాల్టీల పేరుతో వేధిస్తున్నారు. ఇసుక రేటు పెరగడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఫైనాన్స్ లో ట్రాక్టర్లు తెచ్చిన వారు డబ్బులు కట్టలేక ట్రాక్టర్లు కోల్పోయారు. మీరు అధికారంలోకి వచ్చాక పాత ఇసుక విధానాన్ని తెచ్చి ఆదుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ధనదాహం కారణంగా 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. స్థానిక నదుల్లో ఇసుక ఇక్కడి ప్రజలకు దొరక్కుండా పొరుగురాష్ట్రాలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్క ఇసుకపైనే గత నాలుగేళ్లలో జగన్ అండ్ కో రూ.10వేల కోట్లు దోచుకున్నారు. మళ్లీ నిర్మాణరంగాన్ని పరుగులు తీయించి కార్మికులకు చేతినిండా పని కల్పిస్తాం. రవాణా వాహనాలపై అడ్డగోలు జరిమానాలకు స్వస్తి పలికి, ఉపాధి కల్పిస్తాం.

చైతన్యరథం

# వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం

నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే పంట పెట్టుబడులను తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కమలాపురం నియోజకవర్గం ఉప్పరపల్లి క్రాస్ వద్ద వీరపునాయనిపల్లె మండల రైతులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా మండలంలో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గులాబీ తెగులు వల్ల పత్తిపంట దెబ్బతింది. ఎకరానికి క్వింటా పత్తి కూడా దిగుబడి రాలేదు. పెట్టుబడి ఖర్చులు కూడా రాకపోవడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోయారు. అప్పులు తీర్చలేక రైతులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. టీడీపీ పాలనలో ఫసల్ బీమా కింద రైతులే స్వయంగా ప్రీమియం కట్టేవారు. ఇన్సూరెన్స్ వచ్చేది. వైసీపీ పాలనలో ఎలాంటి ఇన్సూరెన్స్ రావడం లేదు. అకాల వర్షాలతో రైతులు నష్టపోతే కనీసం పట్టించుకున్నవారు లేరు. మీరు అధికారంలోకి వచ్చాక పంటల బీమా అందించి రైతులను ఆదుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా వైసిపి ప్రభుత్వం నకిలీ విత్తనాల మాఫియాను జగన్ పెంచిపోషిస్తున్నారు. కల్తీవిత్తనాల కారణంగా పంట దిగుబడులు తీవ్రంగా దెబ్బతిని రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. దేశం మొత్తం ఎపిరైతులు అప్పుల్లో మొదటిస్థానంలో ఉండగా, ఆత్మహత్యల్లో 3వస్థానంలో ఉన్నారు. పంటల బీమాను ప్రభుత్వమే కడుతుందని చెప్పి జగన్మోహన్ రెడ్డి రైతులను దారుణంగా మోసగించారు. అన్నదాతల కష్టాలు గమనించాక చంద్రబాబునాయుడు మహానాడులో అన్నదాత పథకాన్ని ప్రకటించారు. అధికారంలోకి వచ్చాక ఏటా రూ.20వేల రూపాయల సాయం అందిస్తాం. నకిలీవిత్తనాల మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం. రైతులకు గతంలో అందించిన డ్రిప్ సబ్సిడీ, ఇతర పథకాలను తిరిగి పునరుద్ధరిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## గ్రామాల్లో ఇంటింటికి తాగునీటి కుళాయిలు

నారా లోకేష్ హామీ

వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, ఇంటింటికీ తాగునీటి కుళాయి అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కమలాపురం నియోజకవర్గం చెన్నూరు పోలీస్ స్టేషన్ వద్ద స్థానిక ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతపత్రం సమర్పించారు. మా గ్రామంలో 13వేల మంది ఓటర్లు ఉన్నారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ జరగడం లేదు. టీడీపీ పాలనలో మా గ్రామానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.25కోట్లు  కేటాయించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక వాటిని రద్దు చేసింది. డ్రైనేజీ ఊసెత్తడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి డ్రైనేజీలు నిర్మించండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామసీమలను నిర్వీర్యం చేశారు. పంచాయతీలకు చెందిన రూ.8,600కోట్లను జగన్ దారి మళ్లించాడు. గ్రామాల్లో రోడ్లపై తట్టమట్టి పోసే దిక్కులేదు. పరువుకోసం భయపడి సొంత డబ్బులతో పనులుచేసిన సర్పంచ్ లు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. టిడిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ. సిసి రోడ్లు నిర్మించామని లోకేష్ వారికి చెప్పారు.





## ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం

నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతాంగం, కూలీలకు ఉపయోకరంగా మారుస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కమలాపురం నియోజకవర్గం రమణయ్యపల్లి క్రాస్ వద్ద కమలాపురం నగరపంచాయితీ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కమలాపురంను నగర పంచాయతీగా మార్చారు. దీన్ని ఆధారంగా చేసుకుని మా గ్రామంలో ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేశారు. పంచాయతీగా ఉన్నప్పుడు ఈ గ్రామంలో 4,500 ఉపాధిహామీ జాబ్ కార్డులుండేవి. కమలాపురంలో 70శాతం మంది దినసరి కూలి పనులపై ఆధారపడి జీవించేవారు ఉన్నారు. వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధిహామీ పనులు చేసుకుని బ్రతికేవారు. నేడు పనులు లేకపోతే పస్తులుండాల్సిన పరిస్థితులు తెచ్చారు. నగర పంచాయతీ చేసిన నాటి నుండి కుళాయిపన్ను, చెత్తపన్ను, ఇతరత్రా పన్నులుకట్టలేకపోతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మా పంచాయతీలోని పేదలను ఆదుకోవాలి. ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించి న్యాయం చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. కేవలం పన్నుల బాదుడు కోసమే ముఖ్యమంత్రి జగన్ గ్రామాలను నగర పంచాయితీలుగా అప్ గ్రేడ్ చేశాడు. వివిధ రకాల పన్నులతో జనానికి చుక్కలు చూపించడం తప్ప ఆయా గ్రామాల్లో చేసిందేమీ లేదు. గ్రామీణ ప్రజలకు వరమైన ఉపాధి హామీ పథకాన్ని కమలాపురం ప్రజలకు తొలగించడం అన్యాయం. ఈవిధంగా అప్ గ్రేడ్ చేసిన గ్రామాల్లో ఉపాధి హామీ కొనసాగించే అంశంపై కేంద్రానికి లేఖరాస్తాం. అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షించి ప్రజలకు ఉపశమనం కలిగిస్తాంమని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



# పిల్ల సైకోలు కాదు .. నువ్వేరా తేల్చుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

నిద్రపట్టడం లేదు. నాకు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నాడు. నాపై కోడిగుడ్లు వేస్తే నీ కడుపు మంట తగ్గదు. ఈనో వాడు జగన్. క్లెమోర్ మైన్లకే భయపడని కుటుంబం మాది. నీ కోడిగుడ్లకు బయపడతాం అని ఎలా అనుకున్నావ్? ముందే చెప్పా సాగనిస్తే పాదయాత్ర. అడ్డుకుంటే దండయాత్ర. భయం మా బయోడేటా లో లేదు. కమలాపురం కదం తొక్కింది. కుందూ,పెన్నా, పాపాగ్ని నదుల త్రివేణి సంగమం కమలాపురం. మతసామరస్యానికి ప్రతీక కమలాపురం దర్గా. దక్షణ కాశీ చెన్నకేశవ ఆలయం, సంగమేశ్వర ఆలయం. అగస్త్యేశ్వరాలయం ఉన్న పుణ్య భూమి కమలాపురం. ఎంతో ఘన చరిత్ర ఉన్న కమలాపురంలో పాదయాత్ర చెయ్యడం నాఅదృష్టం అని లోకేష్ చెప్పారు. జగన్ ది పరదాల బ్రతుకు. మీ లోకేష్ ది యువగళం. నా దారికి అడ్డు రావొద్దు. అడ్డొస్తే మీకు అడ్రెస్ లేకుండా చేస్తా. తాడేపల్లి ప్యాలస్ లో బ్రోకర్ ఒకడు ఉన్నాడు. వాడి పేరు సజ్జల. ఒళ్లు కొవ్వెక్కి కొట్టుకుంటున్నాడు. మానసిక వైకల్యం గురించి మాట్లాడుతున్నాడు. తండ్రి శవం పక్కన ఉండగానే సీఎం అవ్వాలని సంతకాలు సేకరించిన జగన్ కి మానసిక వైకల్యం ఉంది ప్యాలస్ బ్రోకర్. సొంత బాబాయ్ ని లేపేసిన జగన్ కి మానసిక వైకల్యం ఉంది ప్యాలస్ బ్రోకర్. సొంత తల్లిని. చెల్లిని తరిమేసిన జగన్ కి మానసిక వైకల్యం ఉంది ప్యాలస్ బ్రోకర్. మానసిక వైకల్యంతో సైకో గా మారింది జగన్. లండన్ మందులు వాడుతుంది జగన్. ముందు ఆ విషయం తెలుసుకో ప్యాలస్ బ్రోకర్. గుర్తు పెట్టుకో మీ సైకో బ్యాచ్ కి షాక్ ట్రీట్మెంట్ ఇచ్చేది ఈ లోకేష్ మాత్రమే. యువగళం లో కష్టాలు చూసాను... కన్నీళ్లు తుడుస్తాను. మీరు పడుతున్న కష్టాల గురించి తెలుసుకొని మీ చంద్రన్న భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించారని చెప్పారు.

### ప్రజా మ్యానిఫెస్టో దెబ్బకు వైసిపి షేక్

ప్రజా మ్యానిఫెస్టో దెబ్బకి వైసిపి షేక్ అయ్యింది. జగన్ తో సహా వైసిపి నాయకులు అంతా మ్యానిఫెస్టో ఎలా అమలు చేస్తారని అడుగుతున్నారని లోకేష్ వెల్లడించారు. జగన్ నిక్కర్ వేసుకోక ముందే సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేసింది టిడిపి. జగన్ అప్పుల అప్పారావు.చంద్రన్న సంపద సృష్టికర్త. వైసిపి అంటే వైన్, మైన్, స్యాండ్, ల్యాండ్ గుర్తొస్తాయి. టిడిపి అంటే పక్కా ఇళ్లు.రూ.2కే కిలో బియ్యం. అన్న క్యాంటీన్ గుర్తొస్తాయి. జగన్ ఫేక్ లీడర్. చంద్రన్న దమ్మున్నలీడర్. జగన్ ఇచ్చిన హామీలు అన్ని ఫేక్. చేసే పనులు అన్ని ఫేక్ అందుకే ఫేక్ జగన్ అని పేరు పెట్టాను. ఫేక్ జగన్ మహిళలను నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నాడు. ఇప్పుడు జే బ్రాండ్స్ బూమ్. ప్రెసిడెంట్ మెడల్. గోల్డ్ మెడల్ లాంటి బ్రాండ్లు తెచ్చి మహిళల తాళిబొట్లు తెంచుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. మీ సమస్యలు తెలుసుకున్న తరువాత మీ అన్న చంద్రన్న భవిష్యత్ కు గ్యారెంటీ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించారు. మహాశక్తి పథకం కింద ఆడబిడ్డ నిధి, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. తల్లికి వందనం, ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు దీపం పథకం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఉచిత ప్రయాణం. మహిళలకు ఉచిత ప్రయాణం. జగన్ మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచితే.మీ అన్న చంద్రన్న టికెట్ లేకుండా చెయ్యబోతున్నారని వివరించారు.

### యువత భవితను నాశనం చేసిన జగన్

ఫేక్ జగన్ యువత భవిష్యత్తును నాశనం చేసాడని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6.500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. ఫేక్ జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. విత్తనాలు. ఎరువులు. పురుగుల మందులు అన్ని నకిలీవే. పుండు మీద కారం జల్లినట్టు ఇప్పుడు ఏకంగా మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని వెల్లడించారు.

### అబద్ధాలు చెప్పడం జగన్ కున్న జబ్బు లక్షణం

జగన్ కి ఒక జబ్బు ఉంది. మైథోమానియా సిండ్రోమ్ తో జగన్ బాధపడుతున్నాడు అని లోకేష్ పేర్కొన్నారు. ఈ జబ్బు లక్షణాలు ఏంటో తెలుసా? ఉన్నది లేనట్టు. లేనిది ఉన్నట్టు అబద్దాలు చెప్పడం ఈ జబ్బు లక్షణం. మైథోమానియా సింద్రోమ్ వలనే జగన్ నేను పేదవాడ్ని అంటూ పదే పదే అబద్దం చెబుతున్నాడు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నా, లక్ష రూపాయల చెప్పులు వేసుకొని తిరుగుతున్నా వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగుతున్నా పేదవాడ్ని అంటూ అబద్ధం చెబుతాడు. బెంగుళూరు లో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టీవి. ఛానల్ ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. మైథోమానియా సింద్రోమ్ వలన జగన్ అబద్దాలు చెబుతూ అబద్ధంలోనే బ్రతికేస్తాడు. పేదలు పడుతున్న బాధలు యువగళం లో చూసాను. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదాయాన్ని రెట్టింపు చేసి పేదరికం లేని రాష్ట్రం చేస్తామన్నారు.

### కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్

ఫేక్ జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్ అని లోకేష్ విమర్శించారు. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. ఫేక్ జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు.ఫేక్ జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. ఫేక్ జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ ఫేక్ జగన్ అని ధ్వజమెత్తారు.

### జగన్ కడపకు పట్టిన శని

జగన్ కడప బిడ్డనని బిల్డప్ ఇస్తున్నాడు. ఆయన కడప బిడ్డ కాదు కడపకి పట్టిన శని అని లోకేష్ ఆరోపించారు. పులివెందుల బస్ స్టాండ్ తప్ప సీఎం గా నువ్వు సొంత జిల్లాకి చేసింది ఏంటో చెప్పే దమ్ముందా జగన్? 2014 లో కడప జిల్లా ప్రజలు టిడిపి కి ఇచ్చింది ఒకే సీటు అయినా జిల్లాని అభివృద్ధి చేసాం. పులివెందులకు నీళ్లు ఇచ్చాం. 10 కి 10 సీట్లు ఇస్తే జగన్ ఏం చేసాడు? స్టీల్ ప్లాంట్ పూర్తి చేసాడా? ఒక్క ప్రాజెక్టు కట్టాడా? ఉన్న ప్రాజెక్టులు నాశనం చేసాడు. అన్నమ్మయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే ఈ రోజు వరకూ బాధితులకు న్యాయం జరగలేదు. వర్థంతి, జయంతికి తప్ప జగన్ కడప జిల్లాకి వచ్చింది లేదు. ఇక్కడ సమస్యలు పట్టించుకుంది లేదు. యువగళం లో నేను సమస్యల పై పోరాడిన తరువాత దున్నపోతు ప్రభుత్వం నిద్ర లేచింది. గండికోట నిర్వాసితులకు నాలుగేళ్ల తరువాత పరిహారం ఇస్తామని అధికారులు ఇప్పుడు హడావిడి చేస్తున్నారు. అది యువగళం దెబ్బ. నాలుగేళ్లు పసుపు రైతుల కష్టాలు జగన్ కి కనపడలేదు. ఇప్పుడు హడావిడి గా పసుపు కొంటాం అంటూ హడావిడి చేస్తున్నారు అది యువగళం పవర్ అని వెల్లడించారు.

### బాబాయిని చంపిందెవరు?

కడప గడ్డ పై నిలబడి అడుగుతున్నా హూ కిల్డ్ బాబాయ్?అని లోకేష్ ప్రశ్నించారు. బాబాయ్ ని లేపేసిన జగన్, అవినాష్ నారాసుర రక్త చరిత్ర అని దొంగనాటకాలు ఆడారు. ఇప్పుడు అది జగనాసుర రక్త చరిత్ర అని తేలిపోయింది. అరెస్ట్ నుండి తప్పించుకోవడానికి అవినాష్ నాన్నని జైలుకి పంపాడు. తల్లికి నరకం చూపించాడు. సొంత చెల్లికి న్యాయం చెయ్యలేని వాళ్లు రాష్ట్రంలోని మహిళలకు ఏం న్యాయం చేస్తారు? చెల్లి ఉసురు అన్నలకు తగలడం ఖాయం అని హెచ్చరించారు.

### అధికారంలోకి రాగానే బిసి ఉపకులాలకు నిధులు

బీసీలు పడుతున్న కష్టాలు నేను చూసాను. 26 వేల అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం అని లోకేష్ వెల్లడించారు. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజిరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధి కి నిధులు కూడా ఇవ్వడం లేదు. కమలాపురంలో 28 కోట్లతో టిడిపి హయాంలో హజ్ హౌస్ నిర్మించాం. ఆ భవనాన్ని వాడకుండా వదిలేసారు. మైనార్టీలపై జగన్ కి ఎంత కక్షో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. డిప్యూటీ సీఎం అంజాద్ బాషా గారు సీఎం ని ఎందుకు నిలదీయడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించాలి. 2019 ఎన్నికల్లో మీరు ఎంతో కష్టపడి డబ్బు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారని చెప్పారు.

XIIIకి



# పిల్ల సైకోలు కాదు .. నువ్వేరా తేల్చుకుందాం

(XII వ పేజ తరువాయి)



### ఉద్యోగులనూ వేధిస్తున్నాడు

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడని లోకేష్ తెలిపారు. టీచర్లను లిక్కర్ షాపుల ముందు నిలబెట్టి అవమానించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. జీతం ఒకటో తారీఖున వచ్చే దిక్కు లేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇదని విమర్శించారు.

### భూబకాసురుడు రవీంద్రనాథ్ రెడ్డి

కమలాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి లో నంబర్ 1 చేస్తాడని భారీ మెజారిటీతో రవీంద్రనాథ్ రెడ్డిని గెలిపించారు. సీఎంకి మేనమామ నియోజకవర్గం అంటే ఎలా ఉండాలి? అభివృద్ధి పరుగులు పెట్టాలి? కానీ ఇక్కడ సీన్ రివర్స్. అభివృద్ధి నిల్లు. అహంకారం. అవినీతి, భూకబ్జాలు ఫుల్లు అని లోకేష్ ధ్వజమెత్తారు. అభివృద్ధి గురించి ఎవరైనా ప్రశ్నిస్తే పళ్లు రాలగొడతాడు రవీంద్రనాథ్ రెడ్డి. ఇసుక,మట్టి,గ్రావెల్ దందా, భూకబ్జాలకు కమలాపురాన్ని కేర్ ఆఫ్ అడ్రస్ గా మార్చేసాడు రవీంద్రనాథ్ రెడ్డి. కొందరికి తాగుడు అంటే వ్యసనం..మరి కొందరికి జూదం వ్యసనం.. కమలాపురం ఎమ్మెల్యే కు మాత్రం భూకబ్జాలు అంటే వ్యసనం. పూర్వం బకాసురుడు ఊరికి ఒకరిని బలికోరినట్టుగా రవీంద్రనాథ్ రెడ్డి పేదలు, ప్రభుత్వ, చివరికి శ్మశాన భూముల్ని సైతం కబ్జా చేస్తున్నాడు. అందుకే పేరు మార్చాను ఆయన రవీంద్రనాథ్ రెడ్డి కాదు భూబకాసురుడు. సొంత పార్టీ వాళ్లను కూడా వేధించడం ఆయన స్పెషాలిటీ అని పేర్కొన్నారు. కడప టౌన్ శివారు ప్రాంతంలో రూ.200 కోట్లు విలువ చేసే 54 ఎకరాల భూమిని కొట్టేసాడు. ఇప్పుడు అక్కడ వెంచర్ వేసి సెంటు 13 లక్షలకు అమ్మేస్తున్నాడు భూబకాసురుడు. ఆయన అనుచరుడు రాజేంద్రనాథ్ రెడ్డి. ఆ భూములు కొని ఎవరూ మోసపోవద్దు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ భూములు స్వాధీనం చేసుకుంటాం. లేపాక్షి భూములు లేపేయడానికి భారీ స్కెచ్ వేసాడు. 20 వేల కోట్లు విలువైన 9 వేల ఎకరాల భూమిని చీప్ గా 500 కోట్లకు కొట్టేయడానికి ఒక కంపెనీలో కొడుకుని డైరెక్టర్ గా చేర్చాడు. సర్వారాయ ప్రాజెక్టు సమీపంలో 400 ఎకరాలు ఆక్రమించి చేపల చెరువులు, పండ్ల తోటలు వేసాడు భూబకాసురుడు. వల్లూరు మండలం గోటూరు వద్ద రూ.100 కోట్ల విలువ చేసే పీర్ల మాణ్యం కబ్జా చేశారు. కడప నగరంలోని మామిళ్ళపల్లె రెవిన్యూ పొలం సర్వే నెంబర్ 39,60 లో సుమారు 130 కోట్లు విలువ చేసే 18 ఎకరాల భూమి కబ్జా. వల్లూరు రెవిన్యూ ఆఫీస్ సమీపంలో రూ 7 కోట్లు విలువ చేసే భూమి కబ్జా. కడప నగర శివార్లలో జయరాజ గార్డెన్ వద్ద పేదలను బెదిరించి రూ.130 కోట్లు విలువ చేసే చేసే 18 ఎకరాలను స్వాధీనం. పెండ్లి మర్రి మండలంలోని పొలతల పుణ్యక్షేత్రం సమీపంలో బినామీ పేర్లతో సుమారు 200 ఎకరాలు స్వాధీనం చేసుకున్నాడు బకాసురుడు రవీంద్రనాథ్ రెడ్డి అని లోకేష్ ఆరోపించారు.

### బుగ్గవంకను ఆక్రమించి థియేటర్

బుగ్గ వంకను ఆక్రమించి ఏకంగా థియేటర్ కట్టాడు. ఆధునీకరణలో ఈయన థియేటర్ కోసం ఏకంగా అలైన్మెంట్ మార్చేసారు. కడప, కమలాపురంలో ఉన్న చుక్కల భూములను కాజేస్తున్నాడు భూబకాసురుడు అని లోకేష్ ధ్వజమెత్తారు. వక్ఫ్ భూములు, దళితుల భూములు, రైతుల భూములు కొట్టేస్తున్నాడు భూబకాసురుడు. ఉమ్మడి కడప జిల్లో వైసిపి నేతలు సుమారుగా 20 వేల ఎకరాలు కాజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక సిట్ వేసి భూములు వెనక్కి లాక్కొని పేదలకు పంచేస్తాం. నేను చెప్పినవి గోరంతే కానీ ఈయన కబ్జాల లిస్ట్ కొండంత ఉంది. కడప జిల్లా లో భూ అక్రమాల పై ప్రత్యేక సిట్ వేసి



బాధితులకు న్యాయం చేసే బాధ్యత నాది.

భూబకాసురుడు వేధింపులు తట్టుకోలేక వైసిపి కౌన్సిలర్ ప్రమీల, ఆమె భర్త నరేంద్ర టిడిపి లో చేరారు. ఫోర్జరీ సంతకంతో ఆమె రాజీనామా చేసినట్టు దొంగ రాజీనామా పత్రాన్ని వాళ్లే సిద్ధం చేసి రాజీనామా ఆమోదించారు. ఆమె భర్త పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు.రైతుల్ని చీట్ చేసిన హిస్టరీ ఈ భూబకాసురుడు సైకో ది. గతంలో తన ఎరువుల ఫ్యాక్టరీ నుండి నకిలీ ఎరువులు సరఫరా చేసినందుకు 420 కేసు కూడా నమోదు అయ్యింది. సర్వారాయ సాగర్ వలన బాగుపడింది ఇద్దరే...జగన్, ఆయన మేనమామ భూబకాసురుడు. సగం నీరు జగన్ సిమెంట్ కంపెనీ కి వాడుకుంటున్నాడు. భూబకాసురుడు చెరువులో మట్టి మొత్తం కాజేసాడు. ఇప్పుడు అక్కడే చేపల చెరువు, పండ్ల తోటలు ఏర్పాటు చేసి మిగిలిన నీటిని ఆయన వాడుకుంటున్నాడు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే కట్ట కింద రైతులకు కాలువలు ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తాం. పెండ్లిమర్రి, వల్లూరు, సీకే దిన్నె మండలాల్లో చెరువులు మొత్తం కొల్లగొట్టి భూబకాసురుడు, అనుచరులు కలిసి మట్టిని దోచుకుంటున్నారు. ఓబాయపల్లె, కొప్పోలు, తప్పెట్ల, పుత్తచిన్నయపల్లె,గోటూరు చెరువుల్లో భారీగా మట్టి దోపిడీ జరుగుతుందని ఆరోపించారు.

కమలాపురాన్ని అభివృద్ధి చేసింది టిడిపి

కమలాపురంని అభివృద్ధి చేసింది టిడిపి. తాగు, సాగునీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, గ్రామాల్లో సిసి రోడ్లు వేసింది టిడిపి. మీరేం చేసారు? అని లోకేష్ ప్రశ్నించారు. పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. సీఎం హోదాలో జగన్ కమలాపురం వచ్చినప్పుడు వరాలు ఇచ్చాడు. ఆయన ఎం అన్నాడో గుర్తుందా? సాటి మనిషికి సాయం చేస్తే ఆ మనిషి గుండెల్లో శాశ్వతంగా ఉంటాం అన్నాడు. రూ.905 కోట్లతో కమలాపురాన్ని అభివృద్ధి చేస్తున్నా అంటూ శంకుస్థాపన చేసాడు. కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ కి నీటి సౌకర్యం కల్పించి 3 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పాడు. కంపెనీలు తెచ్చాడా? మూడు లక్షలు కాదు ముప్పై ఉద్యోగాలు ఇచ్చాడా? కమలాపురం టౌన్ లో ప్రధాన సమస్య రైల్వే బ్రిడ్జ్. రూ.39 కోట్లతో నిర్మాణానికి శంకుస్థాపన చేసాడు. హామీ గాల్లో కలిసిపోయింది. రూ.88 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం అన్నాడు. అది కాస్తా సర్వేలతో సరిపోయిందని చెప్పారు.

### పైప్ లైన్ పనులు ఏమయ్యాయి?

రూ.60 కోట్లతో కమలాపురంలో తాగునీటి నీటి సమస్య పరిష్కారం కోసం పైప్ లైన్ నిర్మాణ పనుల కోసం శంకుస్థాపన చేసాడు పని ముందుకు కదలలేదు అని లోకేష్ విమర్శించారు. వరద నీరు వెళ్ళడానికి రూ.8 కోట్లతో చేపట్టిన కినీటి కాలువ నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. రూ.3 కోట్లతో నగర పంచాయతీ కార్యాలయం నిర్మాణం అన్నాడు. బిల్డింగ్ కట్టాడా? రూ.36 కోట్లతో బిసి గురుకుల పాఠశాల నిర్మాణం అన్నాడు? చేసాడా? రూ.15 కోట్లతో ఆప్కాబ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కడతా అన్నాడు? కట్టాడా?రూ.213 కోట్లతో గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులో ఫేజ్ 1 ప్యాకేజి 2 లో మిగిలిన పనులు అన్ని పూర్తి చేసి 35 వేల ఎకరాలకు నీరు ఇస్తా అన్నాడు ఇచ్చాడా? కమలాపురం. చెన్నూరు లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోరారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఏర్పాటు చేస్తాం. ఇళ్లు లేని పేదలకు టిడ్కో ఇళ్లు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా త్రాగునీరు అందిస్తామని చెప్పారు.

### హజ్ హౌస్ ను ప్రారంభిస్తాం

టిడిపి అధికారంలోకి వచ్చాక హజ్ హౌస్ ని ప్రారంభిస్తామని లోకేష్ వెల్లడించారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని పెండింగ్ పనులు పూర్తిచేస్తాం. మామ, అల్లుళ్ళకు కమలాపురం చాలా ఇచ్చింది. కమలాపురానికి మామ, అల్లుడు ఎం ఇచ్చారు? గుండు సున్నా. టిడిపి ని కమలాపురం లో గెలిపించండి. అభివృద్ధిని కమలాపురానికి పరిచయం చేస్తాం. టిడిపి నాయకుల పై దాడులు, అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రెచ్చిపోతున్న వైసిపి నాయకుల్ని వదిలిపెట్టను. కమలాపురం లో ఉన్నా కెన్యా కి పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా అని లోకేష్ హెచ్చరించారు.



# టిడిపి ఎమ్మెల్యే స్వామి గొంతు నొక్కేందుకే వైసీపీ కుట్రలు

**స్వామిపై వైసీపీ కక్షసాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నా**
**: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**



కొండపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామిపై వైసీపీ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. నాడు అసెంబ్లీలో దాడి నుంచి నేటి అక్రమ అరెస్టు వరకు..ప్రతి చర్య దళిత నాయకుడైన స్వామి గొంతు నొక్కేందుకు ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రే. తమ పట్ల వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న అహంకార ధోరణిని దళిత సమాజం గమనిస్తోంది. మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధం అయ్యిందన్నారు. నా సోదరుడు స్వామి మీ అక్రమ అరెస్టులకు, వేధింపులకు భయపడే నేత కాదు. ఎదిరించి పోరాడే నాయకుడు. పోలీసులు వైసీపీ క్రియాశీల కార్యకర్తల్లా కాకుండా... చట్టబద్ధంగా వ్యవహరించాలి. వెంటనే స్వామిని విడుదల చేయాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వైసీపీ సర్కారు సైకోయిజానికి పరాకాష్ట**
**: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



టిడిపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి అరెస్టు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. శాంతస్వభావి, దళిత మేధావి అయిన డాక్టర్ స్వామి, జగన్ సర్కారు అవినీతిని ప్రశ్నిస్తున్నారనే పదేపదే టార్గెట్ చేసి మరీ వేధిస్తున్నారన్నారు. అధికారంలో ఉండి, విపక్ష దళిత ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించడం అంటే ముమ్మాటికీ కక్షసాధింపు చర్యేనని, డాక్టర్ స్వామిపై దాడిచేసి అత్యంత అమానవీయంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు.

**టీడీపీ ఎమ్మెల్యే స్వామి అరెస్టు జగన్ రెడ్డి ప్రభుత్వ సైకోయిజానికి నిదర్శనం**
**: టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, కింజారపు అచ్చెన్నాయుడు**



వైసీపీ అవినీతి మరకలను ప్రతిపక్షనేతలకు అంటగట్టే కుట్రని, ప్రతిపక్ష ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి అధికార పార్టీ పిలుపునివ్వడం దుర్మార్గమని టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, కింజారపు అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి దుస్తులు చించి దాడికి పాల్పడటం జగన్ రెడ్డి ప్రభుత్వ సైకోయిజానికి నిదర్శనం. దాడికి పాల్పడ్డ వైసీపీ నేతలను వదిలిపెట్టి టీడీపీ ఎమ్మెల్యే స్వామిని అరెస్టు చేయడం అనైతికం, అప్రజాస్వామికం. ప్రతిపక్షనేతలకు లేని అవినీతి మరకలు అంటగట్టి వారి ప్రతిష్టను దెబ్బతీయడంలో భాగంగానే ఎమ్మెల్యే బాలవీరాంజనేయ స్వామి ఇంటి ముట్టడికి వైసీపీ పిలుపునిచ్చింది. అవినీతి, లూటీలు వైసీపీ పేటెంటు హక్కులు. పిల్లల పాల ప్యాకెట్లు, చిక్కీలలో కూడా కమీషన్లు కొట్టేసిన చరిత్ర వైసీపీ నాయకులది. దళిత ఎమ్మెల్యేలు అంటే జగన్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదు. ఎమ్మెల్యే స్వామి జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను సమర్థవంతంగా ఎండగడుతున్నారనే ఆయనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. మీ బెదిరింపులకు స్వామి బయపడుతాడనుకుంటే అది మీ భ్రమే. ప్రతిపక్షనేతలను ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. అంతకు రెట్టింపు వారు ప్రజల కోసం పనిచేస్తారని వైసీపీ నాయకులు గుర్తించుకుంటే మంచిది. దళితులను అవమానిస్తున్న జగన్ రెడ్డికి ఆ దళితులే బుద్ధిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. అరెస్టు చేసిన బాలవీరాంజనేయస్వామిని వెంటనే విడుదల చేయాలి. ముఖ్యమంత్రి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.

**కొండేపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామిపై దాడి, అరెస్టు జగన్ రెడ్డి పతనానికి నాంది : టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఎం.ఎస్ రాజు**



రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానాలు కలుగుతున్నాయని, దళిత ఎమ్మెల్యేపై దాడిచేయించిన సైకోరెడ్డికి బుద్ధి చెప్పడానికి దళితులు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి బేషరతుగా దళితజాతికి క్షమాపణ చెప్పాలని టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఎం.ఎస్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకో రెడ్డి దళిత నాయకత్వాన్ని అణచివేయాలనే కుట్ర చేస్తున్నాడు. అందులో భాగంగానే కొండేపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామిపై వైసీపీ గూండాలతో దాడి చేయించాడు. జగన్ రెడ్డిలోని సైకోయిజం రోజు రోజుకు ఎవరెస్టులా పతాకస్థాయికి చేరుకుంటోంది. దళితులతో పెట్టుకున్న ఏ నాయకుడు చరిత్రలో బాగుపడినట్లు లేదు. దళితులతో ఆటలాడుతున్న జగన్ రెడ్డికి కూడా తొందరలో పతనం తప్పదు. ఎమ్మెల్యేకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు ఆయనను ఏ విధంగా అరెస్టు చేస్తారు? టాయిలెట్ల నిర్మాణంలో అక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన వైసీపీ నాయకులు నాలుగేళ్లు గడ్డిపీకారా? టాయిలెట్ల నిర్మాణం ఎటువంటి అవినీతి జరగలేదని క్లీన్ చిట్ ఇచ్చిన తర్వాత రాజకీయం చేయడానికి దళిత ఎమ్మెల్యేకు అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేస్తారా? మీలా కరోన సమయంలో బ్లీచింగ్ పేరుతో ముగ్గుపిండి చల్లి దోచుకున్న చరిత్ర బాలవీరాంజనేయ స్వామిది కాదు. అవినీతి, అక్రమాలకు పేటెంట్ హక్కుదారులు వైసీపీ నాయకులే. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానం కలుగుతోంది. డా. అంబేద్కర్ రాజ్యాంగంలో పౌరులకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులు ఏపీలో దళితులకు నిరాకరించబడు తున్నాయి. దళితులను సాధారణ పౌరులుగా కూడా చూడటం లేదు. దళిత ఎమ్మెల్యే పరిస్థితి ఈ విధంగా ఉంటే మరి సామాన్య దళితుల పరిస్థితి ఏంటి? దళిత ఎమ్మెల్యేపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రి బేషరతుగా దళితజాతికి క్షమాపణ చెప్పాలి. దళితులపై నిత్యం దాడులు చేయిస్తున్న జగన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి దళితులు సిద్ధంగా ఉన్నారు.

**రాష్ట్రంలో ప్రభుత్వ టెర్రరిజం నడుస్తోంది : టిడిపి ఎమ్మెల్యే, పయ్యావుల కేశవ్**



రాష్ట్రంలో ప్రభుత్వ టెర్రరిజం నడుస్తోందని, నిరసన తెలిపితే చంపేస్తారా, ప్రజలకు నిరసన తెలిపే హక్కు లేదా, బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులు అధికారపార్టీ పెద్దలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. కొంతమంది పోలీసులు అధికారపార్టీ పెద్దలకు తొత్తులుగా మారిపోయారు. వైసీపీ పెద్దలు చెప్పినట్లు చేయడమే తమ విధిగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్షపార్టీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి ఇంటి ముట్టడికి వైకాపా నాయకులు పిలుపునిస్తే ఎమ్మెల్యేకు రక్షణ కల్పించాల్సిందిపోయి ముట్టడికి సహకరిస్తారా? ఇదేనా శాంతిభద్రతలు కాపాడటం అంటే? రాష్ట్రంలో ప్రభుత్వ టెర్రరిజం నడుస్తోంది. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలనే టార్గెట్ గా అధికారపార్టీ నేతల చేష్టలు ఉన్నాయి. నాలుగేళ్లైన జగన్ రెడ్డి ప్రభుత్వ వైఖరిలో ఎటువంటి మార్పు లేదు. ప్రభుత్వంపై నిరసన తెలిపితే వారి కుటుంబ సభ్యులపై కక్ష తీర్చుకుంటున్నారు. సుధాకర్ అనే టిడిపి నేత నిరసన ర్యాలీలో పాల్గొన్నారని ఆయన భార్య హనుమాయమ్మను వైసీపీ నాయకుడు ట్రాక్టర్ తో తొక్కించి చంపడం చేస్తుంటే మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అనే అనుమానం కలుగుతోంది. నిరసన తెలిపితే చంపేస్తారా? ప్రజలకు నిరసన తెలిపే హక్కు లేదా? అధికారపార్టీ పెద్దలకు వత్తాసు పలుకుతూ అమాయకులకు అన్యాయం చేయడమే పోలీసుల పనా? ఇప్పటికైనా జిల్లా ఎస్పీ ఈ దారుణంపై వెంటనే స్పదించి దోషులను అరెస్టు చేయాలి. సుధాకర్ కుటుంబానికి న్యాయం చేయాలి. అధికార పార్టీ గూండాల నుంచి ప్రతిపక్ష నేతలకు రక్షణ కల్పించాలన్నారు.

**దళిత ప్రజాప్రతినిధుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేందుకే జగన్ కుట్ర**
**: టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్**



జగన్ రెడ్డి తన స్వార్ధం కోసం దళిత ప్రజాప్రతినిధుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని టీడీపీ శాసన సభ్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ ఎమ్మెల్యేలను సీఎం జగన్ చులకన భావంతో చూస్తున్నారు. మొన్న దళిత మంత్రి ఆదిమూలపు సురేష్ చేత చొక్కా విడిపించిన జగన్ రెడ్డి నేడు దళిత ఎమ్మెల్యే స్వామి చొక్కా చిప్పించారు. జగన్ తన స్వార్ధం కోసం దళిత ప్రజాప్రతినిధుల గౌరవాన్ని మంటగలుపుతున్నారు. తాడేపల్లి ప్యాలెస్ డైరక్షన్ లో స్వామిపై ఇంటిపై వైసీపీ కార్యకర్తలు దాడికి యత్నించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రజల్లో ఎండగడుతున్నారనే జగన్ రెడ్డి స్వామిపై కక్ష కట్టారు. జగన్ రెడ్డి కుట్రలను ఎస్సీ, ఎస్టీ,బీసీలంతా గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. దళిత ఎమ్మెల్యే చొక్కా చింపిన వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు.

**టీడీపీకి వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వలేక ప్రత్యక్ష నేతలపై దాడులు**
**: టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమా**



ప్రశ్నించే గొంతులను నొక్కేందుకే ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వర రావూ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి అక్రమ అరెస్ట్ దుర్మార్గం. వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రలను ప్రశ్నించినందుకే స్వామిపై దాడికి పాల్పడ్డారు. తాడేపల్లి పిల్లికి ఓటమి భయంతో ప్రతిపక్షనేతలను టార్గెట్ చేశాడు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, హత్యలు చేయడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య. ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై ప్రత్యక్షదాడులకు పాల్పడటం, ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేయాల్సిన పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం ప్రభుత్వ టెర్రరిజానికి నిదర్శనం. ముఖ్యమంత్రి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేదంటే జగన్ రెడ్డికి ప్రజలే తగిన శాస్తి చేస్తారన్నారు.

చైతన్యరథం

# పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ప్రవాసాంధ్రుడు కృషి చేయాలి





- అమెరికాలోని హారిస్ బర్గ్‌లో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ దర్శకుడు వై.వీ.ఎస్ చౌదరి

హారీస్ బర్గ్ (అమెరికా)లో రాష్ట్ర పునర్ నిర్మాణం చంద్రబాబుతోనే సాధ్యమని తెలుగు ఎన్ఆర్ఐ సభ్యులు పేర్కొన్నారు. అమెరికాలోని హారీస్ బర్గ్ మహానగరంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, ప్రముఖ దర్శకులు వైవీఎస్ చౌదరి, డాక్టర్ మీగడ రామలింగస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా

**మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ..** జగన్ కబంధ హస్తాల నుంచి చంద్రబాబునాయుడు మాత్రమే రాష్ట్రాన్ని కాపాడ గలుగుతారు. దుర్మార్గుల దౌర్జన్యం కంటే మేధావుల మౌనం సమాజానికి శాపం కాకకూడదు. తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ప్రవాసాంధ్రుడు కృషిచేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని అన్నారు.

**వైవీఎస్ చౌదరి మాట్లాడుతూ..**అన్నిటికంటే నేను ఎన్టీఆర్ అభిమానినని అనిపించుకోవడమే నాకు గర్వంగా, ఆనందంగా ఉంటుంది. నా దినచర్యే ఎన్టీఆర్ నామస్మరణతో ప్రారంభమవుతుంది. ఎన్టీఆర్ నాకు భగవంతుడితో సమానం. తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ చరిత్ర అజరామరంగా నిలుస్తుందన్నారు. డాక్టర్ రామలింగస్వామి మాట్లాడుతూ... ఎన్టీఆర్ తెలుగు భాషకు, తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చారు.

సినీ, రాజకీయ జీవితంలో రారాజుగా వెలుగొందారని అన్నారు. ఎన్ఆర్ఐ తెలుగుదేశం హారీస్ బర్గ్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో సతీష్ చుండ్రు, సాంబ అంచ, వెంకట్ సింగు, వెంకట్ చిమ్మిలి, శశి జాస్తి, రాజా గుండాల, వంశీ ముప్పాళ్ల, శ్రీనివాసరావు కోట, వెంకట సుబ్బారావు ముప్ప, సునీల్ పొందూరి, ప్రవీణ్ జంపన, శ్రీనివాస్ అబ్బూరి, ఉపేంద్ర దేవినేని, సాంబ నిమ్మగడ్డ, శ్రీనివాస్ కాకర్ల, వేణు మక్కెన, రాంబాబు కావూరి, గోపీచంద్ తలశిల, ప్రతాప్ యార్లగడ్డ, కిషోర్ కొంక, భాను మాగులూరి, సాయి బొల్లినేని, చక్రవర్తి, నాగార్జున నల్లమోతు, చంద్ర మైనేని రాంప్రసాద్, కిషోర్ కంచర్ల, రమ చెరుకుమల్లి, భరత్ కట్టా తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని అలరించాయి. ఎన్టీఆర్ రూపాల్లో చిన్నారులు తమ నృత్యప్రదర్శనలతో కనువిందు చేశారు. ఈ వేడుకకు పెద్దఎత్తున మహిళలు, చిన్నారులు హాజరయ్యారు. ప్రముఖ గాయని దీప్తి నాగ్, ప్రసాద్ సింహాద్రి తమ సంగీత విభావరితో ఆకట్టుకున్నారు.

# దక్షిణ ఆస్ట్రేలియా ఆడిలైడ్ నగరంలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

- ముఖ్య అతిథులుగా పాల్గొని సందడి చేసిన నందమూరి వసుంధరదేవీ, తేజస్విని
- ఎన్టీఆర్ వెండి నాణెం, మ్యాగజైన్ ఆవిష్కరణ

దక్షిణ ఆస్ట్రేలియాలోని అడిలైడ్ నగరంలో ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు అక్కడి ఎన్టీఆర్ అభిమానులు, ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నందమూరి బాలకృష్ణ భార్య వసుంధర దేవి, విశిష్ట అతిథిగా బాలయ్య చిన్న కుమార్తె తేజస్విని హాజర్య సందడి చేశారు. వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగువారు అధిక సంఖ్యలో పాల్గొన్ని ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శత జయంతిని పురస్కరించుకొని టీడీపీ అడిలైడ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన మ్యాగజైన్‌ని తేజస్విని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అడిలైడ్ ఎన్ఆర్ఐ టీడీపీ నేతల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన 6 గ్రాముల వెండి నాణెంని వసుంధరదేవి విడుదల చేశారు. వినూతన్నమైన ఆలోచనలతో ఎన్టీఆర్ కీర్తిని భావితరాలకు అందించేందుకు చొరవ చూపిన నిర్వహకుల్ని వసుంధరదేవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అభిమానుల కోరిక మేరకు నటసింహం బాలయ్యకు ఆయన భార్య ఫోన్ చేసి వీడియో కాల్









ద్వారా సభనుద్దేశించి మాట్లాడించారు.

స్థానికంగా ఉన్న తెలుగువారు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నడం పట్ల ధన్యవాదములు తెలుపుతూ, ఇదే ఉత్సాహంతో అందరూ కలిసికట్టుగా రాష్ట్ర భవిష్యత్‌కు కృషి చేయాలని బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ వేడుక సందర్భంగా నిర్వహించిన పలు సంప్రదాయ సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చివరిగా అతిథులను ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి నాణేలతో కూడిన మోమెంటంతో పాటు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అలంకరణ ఏర్పాట్లు, ఎన్టీఆర్ జీవిత ముఖ్య విశేషాలతో ఏర్పాటు చేసిన గ్యాలరీ చూపరలను ఆకట్టుకున్నాయి. అన్ని కమిటీల సభ్యులు, వాలంటీర్ల కష్టం వల్లనే నగరంలో ఎప్పుడు లేని అంత అంగరంగ వైభవంగా శతజయంతి వేడుకలను నిర్వహించామని టీడీపీ దక్షిణ ఆస్ట్రేలియా ప్రెసిడెంట్ నవీన్ నేలవల్లి తెలిపారు. సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# సోషల్ మీడియా వేదికగా మేనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చెయ్యండి

## మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు



సోషల్ మీడియా వేదికగా మొదటి విడత మేనిఫెస్టో ను విస్తృతంగా ప్రచారం చెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. సోమవారం తాటిపాక గ్రామంలో గొల్లపల్లి నివాసం వద్ద జరిగిన నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం సమయంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేసుకోపోవటం వల్ల ఓటమి చవి చూడాల్సి వచ్చిందని, అప్పట్లో సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేసిన వైస్సార్సీపీ పార్టీ ని రాష్ట్ర ప్రజలు నమ్మి మోసపోయారన్నారు. మన తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, ఇటీవల చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మొదటి విడత మేనిఫెస్టో ను సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, వైస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు ఏ విధంగా నష్టపోయారో తెలియజెప్పవల సిన బాధ్యత సోషల్ మీడియా ప్రతినిధుల పై ఉందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమే అని, మరల చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ప్రజలకు తెలియ జెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాగంటి స్వామి, రుద్రరాజు బంగార్రాజు, కందికట్ల మహేష్, జిల్లెళ్ళ పావెల్ రెడ్డి, కొల్లు అంజిబాబు, నామన మణికంత, బోళ్ల రాజేష్, బొక్కా పృధ్వి, యాండ్ర ధోని, సండూరి యువకిశోర్, కడలి రమేష్, కుంచె గంగాచలం, కట్టా తరుణ్, లంకలపల్లి వెంకటేశ్వరరావు, చిట్టాల సూర్యనారాయణ, కొల్లు ఏడుకొండలు, రాపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు తూట్లు

## : రావిపాటి సాయికృష్ణ



పర్యావరణ పరిరక్షణకు తూట్లు పొడు స్తూ ముఖ్యమంత్రి పర్యటనలప్పుడు భద్రత పేరుతో వందల ఏళ్ల నాటి వృక్షాలను నిలువునా వైకాపా సర్కార్ నరికివేయటం హేయమైన చర్య అని కొండలు గుట్టలు సహజవనరులను దోచుకుంటూ వైకాపా వినాశం దిశగా ముందుకెళ్తున్నారని కేవలం టిడిపి ప్రభుత్వం హయాంలో పర్యావరణహితం కోసం జన్మభూమి,క్లీన్ అండ్ గ్రీన్,వనం మనం, హరితాంధ్ర ప్రదేశ్ వంటి కార్యక్ర మాలు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేపట్టారని అందుకు ప్రత్యక్ష ఉదాహరణే గుంటూరు సమీ పంలో 63.31 హెక్టార్ల విస్తీరణంలో నిర్మించిన నగర వనం అంటూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం అవ్వాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ పిలుపులిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు, ఎపి గ్రీన్ అవార్డు గ్రహీత ఈదర రత్నారావు,బుడ్డా సుధాకర్,చిక్కాల శివకుమర్, హుస్సేన్, బాజి, నవీన్, బషీర్,వాసు తథితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనం వెంకట రమణా రెడ్డి పై దాడి చేసిన వారిపై పోలీసులు కేవలం బెయిలబుల్ కేసులు నమోదు చేయడంతో, మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర రావు మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తో కలిసి జిల్లా ఎస్పీ గారిని కలిసి అనం వెంకట రమణా రెడ్డి పై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కోరడం జరిగింది.



తెనాలి నియజకవర్గం కొలకలూరు గ్రామంలో (05-06-2023) జనజాగృతి యాత్రలో భాగంగా ఇంటింటికి మన తెలుగుదేశం అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఈ దుర్మార్గమైన ప్రభుత్వంలో ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో ,వీరు చేస్తున్న అరాచకాలు మోసాలను ప్రజలకు తెలియజేసే కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# కొండేపి ఎమ్మెల్యే స్వామికి వైసీపీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి: నూకసాని బాలాజీ



ప్రశాంత వాతావరణమునకు పెట్టింది పేరైన కొండపి నియోజకవర్గంలో ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తున్నారని, ఎమ్మెల్యే స్వామి పట్ల వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత అమానుషంగా ఉందని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్వామి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత అమానుషమని, ఒక ప్రజా ప్రతినిధి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని, ఆ పోలీస్ అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని నూకసాని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే స్వామి పై వైసిపి దాడి చేసిందని, నియోజవర్గంలో ఇప్పటికి రెండుసార్లు స్వామి పై దాడికి పాల్పడ్డారని, నియోజవర్గంలో ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని తగిన బుద్ధి చెబుతారని నూకసాని హెచ్చరించారు.పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని, వైసిపి కార్యకర్తలుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని నూకసాని విమర్శించారు.

# క్విట్ జగన్.. సేవ్ ఆంధ్రప్రదేశ్

## 3. సహజ వనరుల దోపిడీ - ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, రెడ్ శాండిల్ మాఫియా




**2004లో కేవలం కోటి 73 లక్షలు మాత్రమే ఆస్తి కలిగి, హైదరాబాద్‌లో ఉన్న ఇల్లు కూడా అమ్ముకొనే స్థితిలో ఉన్న జగన్ రెడ్డి కేవలం 18 ఏళ్లలోనే రూ.3లక్షల కోట్లకు పైగా ఆస్తికి యజమానిగా ఎలా అమాంతం ఎగబాకారు? బహిరంగంగా 16 కంపెనీలకు, రహస్యంగా 50 సూట్ కేసు కంపెనీలకు, వేలాది ఎకరాలకు, 5 నగరాల్లో అదిరిపోయే ప్యాలెస్‌లకు అధిపతి ఎలా అయ్యాడు?**

- 2004-2009 మధ్య జగన్ రెడ్డి కుటుంబ దోపిడీ ...................................... రూ. 1,03,000 కోట్లు

  సీబీఐ గుర్తించిన అక్రమ ఆస్తుల విలువ ..................... రూ. 43,000 కోట్లు

  సీబీఐ గుర్తించకుండా వదిలేసిన అక్రమాస్తుల విలువ ...... రూ. 60,000 కోట్లు

- 2019-23 మధ్య సీఎంగా దోచుకున్న అక్రమ సంపాదన ............................ రూ. 2,27,500 కోట్లు

**మొత్తం ........................................................ రూ. 3,30,500 కోట్లు**

జగన్ రెడ్డి పదేళ్ల నుండి బెయిల్‌పై ఎలా ఉండగలిగారు? కోర్టు వాయిదాలకు కూడా హాజరవ్వకుండా ఎలా మినహాయింపు పొందుతున్నారు.? లాలూ ప్రసాద్ యాదవ్, జయలలితపై మోపబడిన కుంభకోణాలతో పోల్చితే జగన్



# క్విట్ జగన్.. సేవ్ ఆంధ్రప్రదేశ్

రెడ్డి కుంభకోణాల విలువ వెయ్యి రెట్లు ఎక్కువ. జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్ సీఎంలుగా ఉన్నప్పటికీ వారికి లేని మినహాయింపులు జగన్ రెడ్డి ఎలా పొందగలుగుతున్నారు.? లూటీ సొమ్ముతో, అధికార బలంతో, క్రిమినల్ చర్యలతో వ్యవస్థల్ని మేనేజ్ చేయడం కారణం కాదా? తాను వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ, దాన్ని కప్పిపెట్టుకోవడానికి తన అవలక్షణాలను టీడీపీకి అంటగట్టి చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారంటూ అబద్దపు ప్రచారం చేస్తున్నారు. తన అవలక్షణాలను ఎదుటి వారికి అంటగట్టడం జగన్ రెడ్డి నైజంగా ఉన్నది.

ఈ దోపిడీని కప్పిపెట్టుకొనేందుకు టీడీపీ నేతల్ని గజదొంగలు అంటూ ప్రజల సొమ్ముతో నిర్వహించే ప్రభుత్వ బహిరంగ సభల్లోనే నిందలేస్తున్నారు. జగన్ రెడ్డికి మించిన రాజకీయ గజదొంగ దేశంలో మరెవ్వరూ లేరనేది పచ్చి నిజం. జగన్ రెడ్డి దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం అని దిప్రింట్, ఏడీఆర్ వంటి సంస్థలు పేర్కొన్నాయి. తన లూటీని, ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వ్యక్తులు, వ్యవస్థలు, మీడియా, ప్రతిపక్షాలపై దుష్ప్రచారాలు, అక్రమ కేసులతో దాడులు చేస్తున్నారు. చిన్నాన్న హంతకుల్ని సమర్థిస్తున్నారు. ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ లేదు. అవినీతి, క్రిమినల్ రాజకీయాల నుండి విముక్తి కావాలంటే 'క్విట్ జగన్... సేవ్ ఆంధ్రప్రదేశ్' అనేది ప్రజల నినాదం కావాలి.

**జగన్ రెడ్డి కుటుంబ అవినీతి (2019-2023)**

| | | |
|---|---|---|
| 1. | మద్యం దోపిడీ | రూ.41,000 కోట్లు |
| 2. | మైనింగ్ దోపిడీ | రూ.35,000 కోట్లు |
| 3. | ఇసుక దోపిడీ | రూ.12,000 కోట్లు |
| 4. | సిలికా+బీచ్ శాండ్ దోపిడీ | రూ.10,000 కోట్లు |
| 5. | భారతి సిమెంట్స్ | రూ.12,000 కోట్లు |
| 6. | సాగునీటి ప్రాజెక్టుల్లో కమిషన్లు | రూ.2,500 కోట్లు |
| 7. | విద్యుత్ ఒప్పందాలు | రూ.10,000 కోట్లు |
| 8. | భూ కుంభకోణాలు | రూ.40,000 కోట్లు |
| 9. | పోర్టుల్లో అవినీతి | రూ.4,000 కోట్లు |
| 10. | అమూల్ కమిషన్ | రూ.1,000 కోట్లు |
| 11. | ప్రభుత్వ కొనుగోళ్లలో వాటాలు | రూ.10,000 కోట్లు |
| 12. | ఎర్రచందనంలో వాటా | రూ.25,000 కోట్లు |
| 13. | గంజాయి, డ్రగ్స్ | రూ.10,000 కోట్లు |
| 14. | లేపాక్షి భూ కుంభకోణం | రూ.15,000 కోట్లు |
| | **మొత్తం** | **రూ.2,27,500** |



# క్విట్ జగన్.. సేవ్ ఆంధ్రప్రదేశ్

## ల్యాండ్

- విశాఖలో జగన్ రెడ్డి అండ్ కో రూ.40 వేల కోట్ల విలువైన భూముల్ని కబ్జా చేశారు.
- కడప జిల్లాలో స్టీల్ ఫ్యాక్టరీ పెడతానని రూ.15 వేల కోట్ల విలువైన ఓబులాపురం గనులను దోచుకున్న గాలి జనార్ధనరెడ్డికి మళ్లీ గనులు కేటాయించేందుకు ఏకపక్షంగా ఆదేశాలిచ్చారు.
- లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో అనంతపురంలో 4వేల ఎకరాలు సేకరించారు. ఆ భూముల్ని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ.4500 కోట్లకు పైగా అప్పులు తీసుకున్నారు. అందులో నుండి రూ.750 కోట్లను కమిషన్ల రూపంలో భారతిరెడ్డి మాఫియా, జగతి పబ్లికేషన్స్, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ లోకి మళ్లించారు. దివాళా తీశామని చెబుతూ అవే భూముల్ని కేవలం రూ.500 కోట్లకు మేనమామ రవీంద్రనాథ్ రెడ్డికి చెందిన ఎర్తిన్ కంపెనీ ద్వారా దక్కించుకునేలా ఒత్తిడి తెచ్చారు.
- వాన్‌పిక్ పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో 27,029 ఎకరాలు సేకరించి, ఎలాంటి పనులు చేయలేదు. ఇప్పుడు ఆ భూముల్ని కొట్టేసేందుకు జగన్ రెడ్డి అధికారాన్ని వాడుకుంటున్నారు.
- 22ఎ జాబితాలో ఉన్న 1.34 లక్షల ఎకరాల భూ రికార్డుల మార్పిడికి జే ట్యాక్స్ రూ.10వేల కోట్లు.

## శాండ్ & బీచ్ శాండ్

- ఇసుక మాఫియా ద్వారా రూ.12 వేల కోట్ల కుంభకోణం జరుగుతోంది. నెల్లూరు జిల్లాలో సిలికా మైనింగ్ ద్వారా రూ.3000 కోట్లు దోచుకున్నారు.
- భీమునిపట్నంలో 90.15 హెక్టార్లు (222 ఎకరాలు), మచిలీపట్నంలో 1978.47 హెక్టార్లు (4,888 ఎకరాలు)లలో బీచ్‌శ్యాండ్ మైనింగ్‌కు అనుమతి తెచ్చుకుని రూ.2,93,400 కోట్ల దోపిడీకి ప్లాన్ చేశారు.

## మైన్

- విశాఖ-తూర్పుగోదావరి సరిహద్దుల్లో బమిడికలొద్దిలో 121 హెక్టార్ల విస్తీర్ణంలో జర్తా లక్ష్మణరావు అనే గిరిజనుడి పేరుమీద లాటరైట్ పేరుతో అనుమతులు తీసుకొని బాక్సయిట్ తవ్వకాలు జరుపుతున్నారు. వైవి సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి, లవకుమార్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి భాగస్వామ్యంతో అటవీ చట్టాలను ఉల్లంఘించి రూ.15వేల కోట్ల విలువైన లాటరైట్ తవ్వకాలు జరిపారు.
- జగన్ రెడ్డికి చెందిన సరస్వతీ పవర్స్‌కు గనులు లీజు పొడిగింపు, జలాల కేటాయింపు చేశారు. పంటలకు నీరందక సాగర్ ఆయకట్టు కింద రైతులు ఇబ్బందులు పడుతుంటే జగన్ రెడ్డి తన సొంత కంపెనీ భారతి సిమెంట్స్‌కు జీవితకాలం నీరు మళ్లించుకునేలా జి.ఓ.నెం. 16ను జారీ చేశారు.
- సరస్వతీ పవర్స్ రెన్యువల్ కోసం 25.4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉన్నా... లేదని కోర్టులో తప్పుడు సమాచారం ఇచ్చారు. పర్యావరణ అనుమతుల అప్లికేషన్‌లో ప్రభుత్వ భూమి ఉందని అంగీకరించారు.



# క్విట్ జగన్.. సేవ్ ఆంధ్రప్రదేశ్

**వైన్ - గంజాయి - డ్రగ్స్ :**

- మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్‌కి అనుమతివ్వకుండా ప్రభుత్వ ఖజనాకు వెళ్లాల్సిన రూ.28 వేల కోట్ల ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కి మళ్లింది. మద్యం డిస్టలరీల నుండి కమీషన్ల రూపంలో రూ.13,500 కోట్లు... మొత్తం కలిపి రూ.41,500 కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు చేరింది. నాలుగేళ్లలో రూ.1,22,000 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ప్రభుత్వ లెక్కల్లో రూ.94 వేల కోట్లు మాత్రమే చూపారు.
- ఒకప్పుడు అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు గంజాయిప్రదేశ్‌గా మారింది. 2021లో దేశ వ్యాప్తంగా 7,49,761 కిలోల గంజాయి పట్టుబడితే అందులో 2,00,588 కిలోలు అంటే సుమారు 30శాతం రాష్ట్రంలోనే పట్టుబడింది. పట్టుబడ్డ గంజాయి కేజీలు 2,00,588%ఞ%రూ.27 వేలుౕ రూ.5400 కోట్లు. ఇది కేవలం పట్టుబడినది మాత్రమే.. పట్టుబడకుండా ఉన్నదెంతో జగన్ రెడ్డికే తెలియాలి.

**ఎర్రచందనం మాఫియా :**

- కడప, చిత్తూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని వైసీపీ నేతలకు ఎర్ర చందనం కొంగు బంగారమైంది. నాలుగేళ్లలో రూ.లక్ష కోట్ల విలువైన ఎర్ర చందనం విదేశాలకు తరలించారు. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి బాస్కర్ రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ విజయానందరెడ్డి, కొల్లం గంగిరెడ్డి కనుసన్నల్లో చిత్తూరు జిల్లా శేషాచలం అడవుల్లో ఎర్రచందనాన్ని సముద్ర మార్గాన విదేశాలకు తరలిస్తున్నారు.

**సొంత వాళ్ల దోపిడీ :**

- కాకినాడ పోర్టును అరబిందోకు కట్టబెట్టి, పేదల కోసం కేంద్రం ఇచ్చిన 5,65,964 మెట్రిక్ టన్నులు, మిల్లర్ల నుండి కొట్టేసిన లక్షలాది టన్నుల బియ్యం అక్రమంగా ఎగుమతి చేస్తూ రూ.7వేల కోట్లు దోచుకున్నారు.
- సాక్షికి పత్రికా ప్రకటనలు, మీడియా, హోర్డింగ్స్ ద్వారా రూ.500 కోట్లు దారపోశారు. సాక్షిలో జీతగాళ్లను ప్రభుత్వ సలహాదారులుగా నియమించి వందల కోట్ల ప్రజాధనం దోచిపెడుతున్నారు.
- జగన్ రెడ్డి అవినీతి కేసులు, వివేకా హత్య కేసు, కోడికత్తి కేసు సహా వైసీపీ నేతల కేసులు వాదించే లాయర్లకు ప్రభుత్వ కేసులు అప్పజెప్పి రూ.5000 కోట్ల ప్రజాధనం దోచిపెట్టారు.
- సిమెంటు కంపెనీలను సిండికేట్‌గా చేసి ధరలను పెంచి భారతీ సిమెంట్స్ కంపెనీ షేర్లు పెంచుకున్నారు. రూ.12వేల కోట్లు దోచేశారు.

**బియ్యం మాఫియా :**

- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన రూ.2 వేల కోట్ల విలువైన 5.65 లక్షల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని పక్క దారి పట్టించారు. అదే సమయంలో ధాన్యం కొనుగోళ్లు, మిల్లర్లకు సరఫరాలో రూ.4700 కోట్ల కుంభకోణం కలిపి మొత్తంగా రూ.7 వేల కోట్ల విలువైన బియ్యం గతంలో ఎన్నడూ లేని విధంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఐవరీకోస్ట్, బెనిన్, సెనెగల్, టోజో వంటి దేశాలకు కాకినాడ వైసీపీ ఎమ్మెల్యే (జగన్ రెడ్డి బినామి) ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, అతని తండ్రి, ఏపీ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ ద్వారంపూడి భాస్కర



# క్విట్ జగన్.. సేవ్ ఆంధ్రప్రదేశ్

రెడ్డి ప్రోద్బలంతో బియ్యం ఎగుమతి చేశారు.

- రేషన్ సంచుల పేరుతో రూ.750 కోట్లు స్వాహా చేశారు. నిత్యావసరాల ధరలు పెంచి ప్రజలపై రూ.647 కోట్లు దోచుకుంటున్నారు.

**జగన్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల ముఠా దోపిడీ :**

| నెం. | జగన్ రెడ్డి మాఫియా | దోపిడీ విలువ |
|---|---|---|
| 1 | మద్యం మాఫియా | 42,000 కోట్లు |
| 2 | విశాఖలో భూ కుంభకోణం | 40,000 కోట్లు |
| 3 | సిమెంటు మాఫియా | 15,000 కోట్లు |
| 4 | ఇసుక మాఫియా | 20,000 కోట్లు |
| 5 | మైనింగ్ మాఫియా | 25,000 కోట్లు |
| 6 | విశాఖ ఏజన్సీలో బాక్సైట్ కుంభకోణం | 15,000 కోట్లు |
| 7 | డ్రగ్స్ (హెరాయిన్)మాఫియా | 21,000 కోట్లు |
| 8 | 22ఎ రికార్డుల మార్పిడిలో జే-ట్యాక్స్ | 10,000 కోట్లు |
| 9 | గంజాయి మాఫియా | 10,000 కోట్లు |
| 10 | ఎర్రచందనం | 25,000 కోట్లు |
| 11 | గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు (13వేల మెగావాట్లు) | 65,000 కోట్లు |
| 12 | ల్యాండ్ మాఫియా | 25,000 కోట్లు |
| 13 | రేషన్ బియ్యం మాఫియా | 7,000 కోట్లు |
| 14 | సెంటు పట్టా భూముల స్కాం | 7,000 కోట్లు |
| 15 | ప్రభుత్వ కార్యాలయాలకు వైసీపీ రంగులకు | 3,500 కోట్లు |
| 16 | మోటార్లకు మీటర్లు | 4,000 కోట్లు |
| 17 | డెయిరీ ఆస్తులు అమూల్ కు | 3,000 కోట్లు |
| 18 | చెరువులు, కాలువల పక్క భూ ఆక్రమణలు | 3000 కోట్లు |
| 19 | సంకల్పసిద్ధి చిట్స్ (కొడాలి, వంశీ) | 1,500 కోట్లు |
| 20 | అరబిందో కు కాకినాడ సెజ్ + గేట్ వే పోర్టులు | 10,000 కోట్లు |



# క్విట్ జగన్.. సేవ్ ఆంధ్రప్రదేశ్

| | | |
|---|---|---|
| 21 | రేషన్ వాహనాలు, అంబులెన్సుల కుంభకోణం ................. | 1,000 కోట్లు |
| 22 | సచివాలయాల్లో సాక్షి పత్రిక, ప్రభుత్వ ప్రకటనలు ............... | 1,000 కోట్లు |
| 23 | జయలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు (చంద్రశేఖర్రెడ్డి)................. | 500 కోట్లు |
| 24 | గుడివాడలో క్యాసినో ........................................ | 500 కోట్లు |
| 25 | గుడ్లు + చిక్కీలు.............................................. | 200 కోట్ల |
| 26 | రీఎంబర్స్ మెంట్ ............................................. | 100 కోట్లు |
| 27 | విద్యాకానుకలు................................................. | 200 కోట్లు |
| 28 | కరోనా కిట్లు ................................................... | 670 కోట్లు |
| 29 | బ్లీచింగ్ ........................................................ | 70 కోట్లు |
| 30 | పేషెంట్ల భోజనాలు ......................................... | 30 కోట్లు |
| 31 | రెమిడిసివిర్ మందుల స్కాం ...................................... | 230 కోట్లు |
| | మొత్తం................................ | 3,56,500 కోట్లు |

**తీర్మానం :**

భవిష్యత్ అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం సద్వినియోగం చేసుకోవాల్సిన సహజ వనరుల్ని అవినీతి, అక్రమాస్తుల సంపాదన కోసం వైసీపీ ప్రభుత్వం చేసిన ప్రకృతి విధ్వంసం క్షమించరానిది. గడచిన నాలుగేళ్లలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, రెడ్ శాండిల్ మాఫియాలతో రాష్ట్ర సంపద రూ.3.56 లక్షల కోట్లు దోచుకుని భవిష్యత్ తరాలకు జగన్ రెడ్డి సహజ వనరుల్ని దూరం చేశారు. అధికారంలోకి వచ్చాక ఈ నాలుగేళ్లలో జరిగిన ప్రకృతి వినాశనం, సంపద ధ్వంసంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన సహజ వనరుల్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రం బాగు కోసం ఉపయోగించేలా తెలుగుదేశం చర్యలు తీసుకుంటుందని ఈ మహానాడు వేదికగా తీర్మానిస్తున్నాం.



ప్రత్యేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/

చంద్రబాబునాయుడు డ్వాక్రా మహిళల్ని ప్రపంచ చిత్రపటంలో చూపారు. డ్వాక్రా మహిళల్ని బిల్ క్లింటన్, బిల్ గేట్ లాంటి నాయకుల పక్కన కూర్చోబెట్టిన ఘనత చంద్రబాబునాయుడిది. డ్వాక్రా మహిళల్ని చంద్రబాబు గొప్ప పారిశ్రామికవేత్తలుగా తయారుచేశారు. - అచంట సునీత



# డ్వాక్రా మహిళల్ని మోసం చేసిన ఘనత జగన్‌దే

**గత ఏ ప్రభుత్వంలోనూ జరగని అన్యాయం డ్వాక్రా మహిళలకు జగన్ పాలనలో జరిగిందని తెలుగు నాడు అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ సభ్యులు అన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో డ్వాకా మహిళలకు జరిగిన అన్యాయంపై తెలుగునాడు అంగన్ వాడి, డ్వాక్రా సాధికార కమిటీ సభ్యులు టీడీపీ కార్యాలయంలో ఛార్జిషీట్ విడుదల చేశారు.**



### తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత మాట్లాడుతూ...

" నేడు గూగుల్ లోకి వెళ్లి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అని కొడితే బటన్ సీఎం, ఫేక్ సీఎం, క్రిమినల్ సీఎం అని వచ్చే పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉంది. ఇంతగా ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను దిగజార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతోంది. అధికారంలోకి రాక మునుపు జగన్ ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారో తెలపాలి. అక్కచెల్లెమ్మలకు, డ్వాక్రా మహిళలకు అధికారంలోకి వచ్చిన మొట్టమదటి సంతకం డ్వాక్రా రుణ మాఫీపై చేస్తానని చెప్పి మహిళలను వంచించారు. అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల కాలంలో డ్వాక్రా మహిళల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం చేసిన మేలు ఏంటి? డ్వాక్రా మహిళల సంక్షేమానికి మీరు ఏం చేశారో తెలపాలి. రాష్ట్రంలో ఒకకోటి 14 లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉన్నారు వారి సంక్షేమానికి తూట్లు పొడిచారు. చంద్రబాబు డ్వాక్రా మహిళలను తన మానసపుత్రికలుగా చూశారు. నిరంతరం వారి అభివృద్ధికి పనిచేశారు. ప్రతి సంక్షేమ పథకాలలో, ప్రతి ప్రభుత్వ కార్యకలాపాల్లో భాగస్వాములు చేసిన ఘనత గత ప్రభుత్వానిది. నేడు జగన్ అధికారంలోకి వచ్చాక డ్వాక్రా సంఘాలను ప్రభుత్వ సభలు, సమావేశాలకు జనాలను తరలించే సంఘాలుగా మార్చారు. ఈ విషయంపై ప్రతి ఒక్కరు బాధపడుతున్నారు. జగన్ డ్వాక్రా మహిళలను కేవలం వారి పల్లకీ మోసేందుకు మాత్రమే వాడుకుంటున్నారు. ప్రభుత్వాలు నిర్వహించే సమావేశాలకు వచ్చే సభ్యులుగా మాత్రమే డ్వాక్రా మహిళల్ని చూశారు. జగన్ ఆసరా ద్వారా కోటి మందికి లబ్ధి చేకూరుస్తానని మాయ మాటలు చెప్పి అధికారంలోక వచ్చాక ఎలాంటి లబ్ధి చేకూర్చలేదు. ఇంతవరకు ఎంత రుణమాఫీ చేశారో తెలపాలి. మార్చి 25వ తేదిన 4వ విడత బటన్ నొక్కారు. ఇంతవరకు డబ్బులు పడలేదు. జగన్ ను బటన్ సీఎం, ఫేక్ సీఎం, క్రిమినల్ సీఎం అనొచ్చు. వైసీపీ డ్వాక్రా మహిళలకు అందించిన సంక్షేమమేమిటో తెలపాలి. 4 సంవత్సరాల కాలంలో మూడవ విడత ఇవ్వాల్సిన రుణ మాఫీ సమయంలో ఖాళీ చెక్కులిచ్చారు. డ్వాక్రా సభ్యులు ప్రభుత్వ సభలు, సమావేశాలకు రాకపోతే మీ సంక్షేమ పథకాలు కట్ చేస్తామని చెబుతున్నారు. ఏజీఎం ల ద్వారా ప్రభుత్వ సభలు, సమావేశాల్లో బలవంతంగా కూర్చోబెడుతున్నారు. డ్వాక్రా మహిళలకు ఖాళీ చెక్కులిచ్చి పెద్ద హంగామా, ఆర్భాటం చేశారు. సాక్షి పేపర్ లో కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనలు ఇచ్చుకున్నారు. గుండాలి భారతీరెడ్డికి మేలు చేసిన మహిళ తాడేపల్లి ప్యాలెస్ నుండి ఒకసారి బయటికొచ్చి చూడాలి. మేలు చేసిన మహిళకు సర్కార్ అభిమానం అని పెద్ద పెద్ద హోర్డింగులు పెట్టి భారతీరెడ్డికి సన్మానం చేశారు. ఆమె ఏం చేశారో తెలపాలి. ఒక కోటి 14 లక్షల మంది మహిళల జీవన విధానం వారి బతుకుతెరువును మీరు నిర్వీర్యం చేశారు. వైఎస్ ఆసరా నుండి రావాల్సిన డబ్బులు ఎక్కడికెళ్లాయి? మీకున్న నాలుగు ప్యాలెస్ లలో ఏ ప్యాలెస్ కి వెళ్లాయో తెలపాలి. ప్రభుత్వ సభలకు డ్వాక్రా మహిళలు రాకపోతే వారిపై అసహనం ప్రదర్శిస్తారా? పనికిమాలిన మహిళలు అని మాట్లాడారు. సభ్యత, సంస్కారం, అభిమానం పురోగతి. టీడీపీ డ్వాక్రా మహిళల్ని 10 రూపాయల సంపాదించే దగ్గర నుంచి 10 వేలు సంపాదించుకునే స్థాయికి తెచ్చింది. వారి నిధులు రూ. 10 కోట్లను నవరత్నాలకు మళ్లించారు. రూపాయి రూపాయి దాచుకున్న అభయహస్తం నిధులు నవరత్నాలకు మళ్లించారు. చంద్రన్న లక్ష కోట్లు డ్వాక్రా మహిళల అభివృద్ధికి ఖర్చు చేశారు. జగన్ లక్ష కోట్లు మహిళలనుంచి దోచుకున్నారు. ఇదేనా జగన్ కు మహిళలపై ఉన్న చిత్తశుద్ధి.. టీడీపీ హయాంలో చంద్రబాబు గోపాలమిత్ర, చంద్రన్న బీమా, కల్యాణమిత్ర ద్వారా ఎంతోమంది పేదలకు మేలు చేశారు. పేదవారు చనిపోతే బీమా మిత్ర పథకం ద్వారా టీడీపీ ప్రభుత్వం ఆదుకునేది. ప్రతి 30 కుటుంబాల చొప్పున ఒకరిని నియమించి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా అని పర్యవేక్షించేవారు. చంద్రబాబునాయుడు సున్నా వడ్డీ రుణాలు మూడు లక్షలే ఇస్తున్నాడు నేను పది లక్షలిస్తానన్న జగన్ ఇచ్చిన హామీ ఏమైంది? చంద్రబాబు ఇచ్చే 5 లక్షలు రుణాన్ని జగన్ 3 లక్షలకు కుదించారు. జగన్ ధన దాహం అధికమైంది. వైసీపీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని డ్వాక్రా మహిళల్ని ఓట్లడగగలరు? కోటి 14 లక్షల మంది మహిళలుంటే కోతల పేరుతో మొదటి విడత 77 లక్షలన్నారు, ఇంకోసారి 75 లక్షలన్నారు. మరోసారి 76 లక్షలన్నారు. ఇలా పథకాలు అమలు చేయాల్సి వచ్చినప్పుడల్లా కోతలు విధించే పరిస్థితి తీసుకొచ్చారు. జగన్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ ఎవరికీ ఉపయోగపడలేదు. న్యాయబద్ధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలందరూ ప్రతి నెల లోను కట్టుకోవాల్సి వస్తోంది. మొండి బాకీలున్న గ్రూపులకు తప్ప జగన్ ప్రభుత్వం చేసిన మేలు ఏమీ లేదు. పసుపు కుంకుమ పథకం కింద చంద్రబాబు ప్రతి మహిళకు 20 వేలు ఇచ్చేవారని" ఆమె వివరించారు.

### అంగన్ వాడీ, డ్వాక్రా రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శి ప్రవీణ మాట్లాడుతూ...

" మహిళలపై అత్యాచారాలు, హత్యలు అధికమయ్యాయి. డ్రగ్ కేసులు ఎక్కువయ్యాయి. హోంమంత్రి రాష్ట్రంలో కనపడడం లేదని యాడ్ ఇచ్చే పరిస్థితి రాష్ట్రంలో ఉంది. రాష్ట్ర సీఎం ఇంతటి దౌర్భాగ్య స్థితిని కల్పించారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తేనే వారికి న్యాయం జరుగుతుందని ప్రతి ఒక మహిళ నమ్ముతోంది. మళ్లీ చంద్రబాబునాయుడును అధికారంలోకి రావడానికి ప్రతి ఒక మహిళ కృషి చేయాలి. మహిళల సంక్షేమం, సాధికారత తెలుగుదేశంతోనే సాధ్యం. వైసీపీ పాలనలో అడుగడుగునా మహిళలు అన్యాయాలకు గురవుతున్నారు. గత ఎన్నికల్లో జగన్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదు".

### అంగన్ వాడీ, డ్వా గుంటూరు విభాగం అధ్యక్షురాలు జానీ బేగం మాట్లాడుతూ..

"డ్వాక్రా మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి దుల్హన్ పథకాన్ని తీసుకొచ్చారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం రిజిస్ట్రేషన్ ద్వారా మహిళలకు అండగా ఉన్నారు. ఇలాంటి ఎన్నో 50 వేలు ఉన్న దుల్హన్ పథకానికి లక్ష రూపాయలు ఇస్తానని మహిళలు అందించారు.

కోటి మంది సభ్యులు ఏటా రూ.9 వేల కోట్లకు పైగా పొదుపు.. రూ. 21 వేల కోట్లకు పైగా బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని రాష్ట్ర ప్రగతికి బాటలు వేసేందుకు డ్వాక్రా సంఘాలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది.

అభయహస్తం కింద ఎల్ ఐసీలో దాచుకున్న రూ. 2,000 కోట్లకు పైగా నిధులను స్వాహా చేసి, స్త్రీ నిధి రుణాలను నిలిపేసి మహిళల ఆర్థిక మూలాలపై జగన్ రెడ్డి దెబ్బకొట్టారు.

జగనన్నసంపూర్ణ గృహహక్కు ఒటిఎస్ పథకానికి డబ్బులు చెల్లించేందుకు డ్వాక్రా గ్రూపుల పొదుపులో నుంచి రుణాలు బలవంతంగా ఇప్పించాలని అక్క చెల్లెమ్మల పొదుపు ఖాతాలు ఖాళీ చేయించారు. సంఘాల్లో సభ్యత్వం లేకుండా ప్రైవేటు వడ్డీ వ్యాపారులతో అధికారులే అధికవడ్డీకిరుణం ఇప్పించి. 'కాల్ మనీ' తరహా దందాకు తెరలేపారు".

### అంగన్ వాడీ, డ్వాక్రా విభాగం కృష్ణా జిల్లా అధ్యక్షురాలు పొదిలి లలిత మాట్లాడుతూ...

"ఏప్రిల్ 11, 2019 నాటికి డ్వాక్రా మహిళలకు ఉన్న రుణాలన్నింటినీ ఆసరా పేరుతో మాఫీ చేస్తానని జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రూ.27,451 కోట్లు మాఫీ చేయాలి.కానీ రూ.25,517 కోట్లుగా పేర్కొన్నారు. తర్వాత సుమారు రూ.2 వేల కోట్లు కోత పెట్టి.. రూ.25 వేల కోట్లే అన్నారు. ఇలా మోసాలకు పాల్పడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్ని అధిగమించి వాయిదాల్లో రుణమాఫీ చేస్తే విమర్శలు చేసిన జగన్ రెడ్డి.. ఆర్థిక స్థితి బాగుందని చెబుతూనే నాలుగు వాయిదాల్లో చెల్లిస్తామని.ఆచరణలో లబ్ధిదారుల్లో భారీగా కోత పెడుతూ చాలా ద్రోహానికి పాల్పడ్డారు. డ్వాక్రా సంఘాలు రుణ భారంలోకి కూరుకుపోయాయి. పొదుపు మహిళలు బ్యాంకులో లోన్ తీసుకున్నప్పుడు బ్యాంక్ అధికారులు కచ్చితంగా డిపాజిట్ చేయాలని ఒత్తిడి తెస్తున్నా . పొదుపు లోన్లు తీసుకోకుండా అడ్డుపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అభయ హస్తం పథకం కలిగిన పొదుపు మహిళలకు పెన్షన్ పొందడానికి అర్హత ఉన్నా పెన్షన్లు ఇవ్వడంలేదు".

# ఏరువాక ప్రత్యేకం

చైతన్యరథం
https://www.telugudesam.org/

టీడీపీ హాయాంలో రైతుల కళ్ళలో ఆనందం చూసిన మనమే. నేటి వైస్సార్సీపీ ప్రభుత్వంలో కన్నీళ్లు చూస్తున్నాం. ఇప్పుడు రైతులు వ్యవసాయం చేయాలి అంటే భయపడుతున్నారు. రైతుల అతి పెద్ద పండుగ ఏరువాక పౌర్ణమి. - వరుపుల సత్యప్రభరాజా



# ఘనంగా ఏరువాక పౌర్ణమి



### గుంతకల్లులో..

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు గారు మరియు రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు గారికి సూచనలు మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు శ్రీ ఆర్ జితేంద్ర గౌడ్ గారి ఆదేశాలు మేరకు ఈ రోజు పామిడి పట్టణం నందు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు %వీనా% లక్ష్మి నారాయణ రెడ్డి, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమం నిర్వహించడం జరిగింది... రైతులు,టీడీపీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి పాలనలో ఏరువాక పౌర్ణమిని ఒక వ్యవసాయ పండుగల చేసుకోవడం జరిగింది.రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు త్రీవ సంక్షోభంలో కూరుకుపోయారు నేడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు రైతు భరోసా, పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోలు, రైతులకు యంత్ర పరికరాలు, పంపిణీలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని,రైతు భరోసాను రైతు దగా చేశారు మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారు,ఈ సైకో జగన్ వచ్చిన తర్వాత పాత పథకాలకే పేర్లు మార్చారు అదేవిధంగా గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి పాలనలో అన్నదాతలను ఆదుకునేందుకు అమలు చేసిన అనేక పథకాలను రద్దు చేశారని,సైకో జగన్ చెప్పేదొకటి చేసేదొకటి ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలు వీడి కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలి పంట నష్టపరిహారం చెల్లింపులతో పాటు పంట ఉత్పత్తులకు తగిన మద్దతు ధర కల్పించాలంటు ప్రభుత్వంపై మండిపడ్డారు...ఈ కార్యక్రమం లో జింకల రామకృష్ణ, వడ్డే శివకుమార్, నారాయణ స్వామి,వడ్డే పెద్ద ఎర్రిస్వామి,బొమ్మ మోహన్,కండ్లపల్లి శ్రీనివాసులు,రామారావు,వెంకటరమణ,రంగముని, మహ్మద్ రఫీ,కరూరు శివ శంకర్, జయకుమార్, రమేష్ నాయక్,సత్య, కొత్తపల్లి శంకర్ రెడ్డి,తపాల్,ఓబులేశు,వెల్డింగ్ బాబా,3వ వార్డు సూరి,ఓబుల్ కిట్ట,రాజన్న, దసరాథ్,గంపమల్లయ్య,మాధవ,రవినాథ్ గౌడ్,రాజు, మస్తాన్,దివాకర్,కొండాపురం శ్రీనా,వలిపి రామాంజినేయులు,మధు,అనుంపల్లి శీనా,ఎర్రిస్వామి,డీలర్ శ్రీనా,చీమల రాము,మల్లికార్జున నాయక్,రాజేంద్ర,దూదు,మరియు పామిడి పట్టణ, మండల రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అనుబంధ కమిటీ అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

### కళ్యాణదుర్గంలో...



అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, కుందుర్పి మండలం లో సంప్రదాయబద్ధంగా ఏరువాక కార్యక్రమం నిర్వహించారు. కుందుర్పి మండల కేంద్రం శివార్లలో కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు దుక్కి దున్ని సేద్యం పనులను ప్రారంభించారు. రైతులు ఆనవాయితీగా జేష్ఠ పౌర్ణమి సందర్భంగా మంచి రోజు అని భావించి తమ తొలకరి వ్యవసాయ పనులను ప్రారంభించుకుంటారు. ఇటీవల కళ్యాణదుర్గం ప్రాంతంలో వర్షాలు పడిన నేపథ్యంలో కుందుర్పి మండల కేంద్రంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు ఏరువాక కార్యక్రమాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు.

## రైతు కన్నీరు తుడుచేది చంద్రబాబు



ఏరువాక పౌర్ణమి శుభసందర్భంగా ఈరోజు జలదుర్గం గ్రామంలో తెలుగు దేశం పార్టీ రైతు విభాగ నాయకులతో కలిసి ఏరువాక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రభుత్వం రైతు పేరు చెప్పి ఓట్లు వేయించుకొని ఈరోజు రైతులను ధగ చేస్తూ కాలం సాగిస్తోన్నారు. వచ్చే చంద్రన్న ప్రభుత్వం లో రైతులకు ప్రతి సంవత్సరం 20000 రూపాయలు , గిట్టుబాటు ధర, నాణ్యమైన ధాన్యం , ఎరువులు , డ్రిప్ ఇరిగేషన్ ,ఇన్పుట్ సబ్సిడీ, పంట కు ఇన్సూరెన్సు లాంటివి ఇచ్చి రైతులకు భరోసా కల్పించటం జరుగుతుందన్నారు



కాకినాడలో...



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మరియు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గారి ఆదేశాల మేరకు " ఎరువాక పౌర్ణమి " కార్యక్రమం మార్కాపురం మండలం లోని రాయవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు రైతులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి గారి తండ్రిగారైన నారాయణరెడ్డి గారు విచ్చేసి మొదటగా పొలంలో పూజ నిర్వహించి అరక దున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

### శింగనమల నియోజకవర్గంలో



శింగనమల నియోజకవర్గం నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు జరిగాయి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు గారు నాగలి పట్టి సేద్యము చేసి పోలం దున్ని రైతులకు మంచి జరగాలని మంచి పంటలు పండాలని రైతుల అందరికి ఏరువాకు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలం వెంకట నరసానాయుడు గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులను బుదేవి వరుణ దేవుడు కరుణించి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవున్ని కోరుకుంటూ రానున్న ఎన్నికల్లో రైతుల కోసం తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు అన్నదాత పథకం కింద 20 వేలు రూపాయిలు సహాయము ప్రకటించడం సంతోషంగా ఉందని రైతులు అన్ని విధాలుగా అండగా ఉండే పార్టీ తెలుగు దేశం పార్టీ అని తెలియజేసారు.

### గుడూరు నియోజకవర్గం..



జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, మాజీ శాసన సభ్యులు, పాశం సునీల్ కుమార్ గారి సూచనలతో~హడూరు మండలం తిప్పవరపాడు గ్రామం నందు మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏరువాక కార్యక్రమం నిర్వహించారు. ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు అతి పెద్ద పండుగ. తొలకరి ఆసన్నమయ్యే సమయంలో దున్నడానికి సిద్ధంగా ఉన్న పంట పొలాన్ని శుద్ధి చేసుకుని సేద్యం మొదలుపెట్టే ఉత్సవమే ఏరువాక. భూమిని పశువులను సేద్యం పనిముట్లు పూజించే పండుగ ఇది. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా మహానాడు వేదికపై ప్రకటించిన మేనిఫెస్టోలో ఆంధ్రప్రదేశ్ లో అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించడం హర్షనీయం.

# వైసీపీ నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు













చైతన్యరథం
https://www.telugudesam.org/

శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులే ఒక వర్గాన్ని కొమ్ముకాసేలా వ్యవహరిస్తూ సమస్యను మరింత జటిలం చేసేలా వ్యవహరించడం దుర్మార్గం

– కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే



## ఎచ్చెర్ల నియోజకవర్గంలోని పలు సమస్యలపై వినతి: కలిశెట్టి



స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ నందు హాజరై ఎచ్చెర్ల నియోజకవర్గం లోని పలు సమస్యలపై జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించిన ఎచ్చెర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొందూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు. ఈ సందర్భంగా నారాయణ పురం కుడికలువ ఆధునీకరణ చేసి రానున్న ఖరీఫ్ సీజన్‌కి రైతజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా సాగునీరు అందించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బాతువ పెద్ద చెరువు (బొరపోతావాని చెరువు) ఆధునీకరణ చేసి ఆప్రాంత రైతులకు న్యాయం చేయాలని కోరారు. పైడిభీమవరం పారిశ్రామిక వాడాలో ఉద్యోగాలు స్థానికులకు 70% ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆ ఉద్యోగాలు ఇవ్వడం పక్కనపెడితే, ఉన్న స్థానిక ఉద్యోగస్తులు హైదరాబాద్ ట్రాన్స్ఫర్ చేస్తున్నారని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఉన్న ఉద్యోగస్తులు ఇక్కడే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డి. మత్స్యలేశంలో ఉన్న రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రం ద్వారా గ్రౌండ్ వాటర్ కలుషితమవుతున్నాయని కోరుతూ 15 రోజులుగా గ్రామస్థులు దీక్షలు చేస్తున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామస్థులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే ఎచ్చెర్ల నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ సప్లై లో వోల్టేజ్ తో కొనసాగుతుందని. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో 7 గురు మహిళలు మరణించడం బాధాకరం:

**- టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు -**



గుంటూరు జిల్లా వట్టి చెరుకూరులో ట్రాక్టర్ బోల్తా పడి ఏడుగురు మహిళలు మరణించడం మనసును తీవ్రంగా కలిచి వేసింది. శుభ కార్యానికి వెళ్తూ విగత జీవులుగా మారడం బాధాకరం. మృతులు అంతా పేద కుటుంబాలకు చెందిన వారు అయినందున, మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. వారి బిడ్డల భవిష్యత్ కు భరోసా ఇచ్చి ఆ కుటుంబాలకు బాసటగా నిలవాలి. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు.

## గుంటూరు జిల్లాలో ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన బాధాకరం: అచ్చెన్నా



గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలంలో ట్రాక్టర్ బోల్తా పడి ఏడుగురు మహిళలు మరణించడం చాలా బాధాకరం. బాధితుల కుటుంబాలకు ఓదార్పు ఇవ్వాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. మృతుల కుంటుంబాలకు 25 లక్షలు పరిహారం ఇవ్వాలి. గాయపడిన వారందరికీ మెరుగైన వైద్యం అందిచాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

## టిడిపికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు: కోళ్ల రాంప్రసాద్



శృంగవరపుకోట నియోజకవర్గం వేపాడ మండలం, కొండగంగుపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో వేపాడ మండలం టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి ఆధ్వర్యంలో కొండగంగుపూడి మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు సమక్షములో ఏర్పాటు చేసిన సమావేశానికి లిరాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకొని రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయగల సత్తా ఒక్క చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. టీడీపీ హయాంలో కోళ్ల లలిత కుమారి సారథ్యంలో కె.జి.పూడి గ్రామానికి తారురోడ్డు వేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తి లో భాగంగా మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించినందుకు గాను వేపాడ మండలం, కొండగంగుపూడి గ్రామంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళలతో, తెలుగుమహిళా కమిటీలతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల "భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ సైకిల్ పార్ట్ హామీలుగా ఇస్తున్న పథకాలు విపులంగా వివరించారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లిలాలి.. లోకేష్ బాబు నాయకత్వం వర్ధిల్లిలాలి.. జోహార్ ఎన్టీఆర్...జై తెలుగుదేశం..జై జై తెలుగుదేశం.. అంటూ నినాదాలు చేశారు.

## వివాదాస్పదమైన బ్యానర్లు తొలిగించే వరకు టిడిపి పోరాటం ఆగదు



మచిలీపట్నంలో ప్రతిపక్షపార్టీ నేతలను కించపరుస్తూ పేర్ని కిట్టు ఏర్పాటు చేసిన బ్యానర్లను తక్షణమే తొలగించాలని లేకపోతే బందరులో శాంతిభద్రతలు అదుపుతప్పే ప్రమాదం ఉందని తెలుగుదేశం పార్టీ నేతలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ బ్యానర్లు తొలిగించే వరకు టిడిపి పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు. మచిలీపట్నంలో గత 10 రోజులుగా బ్యానర్ల వివాదం నలుగుతుంది దీనిపై ఇప్పటివరకు స్థానిక మునిసిపాలిటీగాని, పోలీసులుగాని ఎలాంటి చర్యలు తీసుకుపోకపోవడంతో ప్రజల్లో ఆగ్రహ ఆవేశాలు ప్రజ్వరిల్లే పరిస్థితి ఏర్పడిందని తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ ఫ్లెక్సీలు వివాదంపై దృష్టి సారించి ఈ సమస్యలకు మూల కారణమైన బ్యానర్లను తొలగించి శాంతి భద్రతలను కాపాడాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కోళ్ల లలిత కుమారి





శృంగవరపుకోట మండలం, ధర్మవరం, మామిడిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశానికి శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్కడకి వచ్చిన గ్రామ ప్రజలకు, మహిళలకు, యువతకు మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో గురించి అవగాహన కల్పించారు. మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించినందుకు గాను ధర్మవరం గ్రామం నిరుద్యోగ యువత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, ధన్యవాదాలు తెలియజేశారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన రాజు (కరివేపాకు రాజు) పెదకర్మ కార్యక్రమానికి కోళ్ల లలితకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా బత్తిన రాజు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఒడిశా రైలు ప్రమాద మృతులకు కొవ్వొత్తులతో నివాళి: కోవెలమూడి



ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో టీడీపీ నేతలు లక్ష్మీపురంలోని మదర్ దెరిస్సా విగ్రహం వద్ద కొవ్వుతులతో నివాళు ల్పించారు. అనంతరం రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ఒడిశాలో రైలు ప్రమాదంలో 290 మందికిపైగా మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. దేశ చరిత్రలో ఇది ఒక దుర్దినమని, భారత రైల్వేలో ఇదో విషాదకరమైన రోజు అని ఆవేదన వ్యక్తం చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



యువగళంకు వచ్చే జన ప్రభంజనాన్ని చూసి వైసీపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. పాదయాత్రను అడ్డుకోవాలని, విధ్వంసాలు సృష్టించాలని తెగ ప్రయత్నాలు చేస్తున్నారు.

- భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, టిడిపి ఎమ్మెల్సీ

## రైతులకు మేలు చేయాలనీ ఉద్దేశంతో అన్నదాత పథకం



అమలాపురం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో జిల్లా తెలుగురైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకరరావు, అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అబ్సర్వర్ పెచ్చెట్టి బాబు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆనందరావు మీడియాతో మాట్లాడుతు ఏరువాక కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరు ఎంతో సంతోషంగా జరుపుకోవాలిసి ఉందని కాని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి యొక్క రైతు వ్యతిరేక విధానాలు, రైతు దివాలా విధానాలా వలన ఏరువాక జరుపుకునే స్థితిలో రైతులు లేరు అని వైసీపీ ప్రభుత్వం యొక్క దూరమార్గ విధానలే కారణం అని విమర్శించారు. పంటలు సంతోషంగా పండి రైతులకు సంతోషం కలగాని చంద్రబాబు రైతులకు మేలు చేయాలనీ ఉద్దేశంతో అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సహాయం అందించాలని రానున్న ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా తయారు చేసిన ఘనత చంద్రబాబుదే



వైసిపి ప్రభుత్వం రైతుని అప్పుల పాలు చేసిందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శివకోటి గ్రామంలో జరిగిన ఏరువాక కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులుగా చిటికెల రామ్మోహనరావులు పాల్గొనగా కసుకుర్తి సత్యనారాయణ భూమిలో తెలుగు మహిళలు కసుకుర్తి శ్రీలక్ష్మి, కాండ్రేగుల భవానీ లావణ్య, బందెల పద్మ, కొత్తపల్లి విజయలక్ష్మి, కడలి కృష్ణవేణి లు పూజలు నిర్వహించగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ఎద్దులకు నాగలి కట్టి దుక్కు దున్ని ఏరువాక చేసినారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ భారత దేశంలో ఏరువాక పౌర్ణమి రోజున మొదట పూజలు చేసి దుక్కు దున్నడం సాంప్రదాయం అని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏరువాక కార్యక్రమాలను నిర్వహించాలని అదేశించారని, తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో వ్యవసాయాన్ని ఒక లాభసాటి గా తయారు చేసిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు.

## టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డిపై దాడి దుర్మార్గం: యనమల

టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. వైసీపీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతున్నారన్న కక్షతోనే దాడికి పాల్పడ్డారు. జగన్ రెడ్డి అండతో రాష్ట్రంలో వైసీపీ మూకలు రెచ్చిపోతున్నాయి. పట్టపగలు ప్రతిపక్ష నాయకులపై దాడులకు పాల్పడడం జగన్ రెడ్డి రౌడీ పాలనకు నిదర్శనమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, యనమల రామకృష్ణుడు ఆరోపించారు. ఇలాంటి దాడులతో మమ్మల్ని భయపెట్టాలను కోవడం జగన్ పగటి కల. మాపై ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన నిలబడతాం, ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో కొట్లాడుతాం. ఆనంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని యనమల అన్నారు.



## లోకేశ్ పాదయాత్ర చేసినా, చంద్రబాబు ఢిల్లీ వెళ్లినా, పవన్ కల్యాణ్ వారాహి యాత్ర చేసినా వైసీపీకి భయమెందుకు? : భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

రాయలసీమ ప్రాంత ప్రజలకు జగన్ పై ఎంతటి వ్యతిరేకత ఉందో లోకేశ్ పాదయాత్రకు వస్తున్న జనాన్ని చూస్తేనే తెలుస్తోందని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు. మైదుకూరు నియోజకవర్గం లో యువగళం క్యాంప్ సైట్ నుండి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీకి ఎక్కడ తమ కూసాలు కదిలిపోతాయోనని భయం పట్టుకుంది. చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లి అమిత్ షాతో కలిసి దేశ, రాష్ట్ర సమస్యల గురించి ప్రస్తావిస్తే.. చంద్రబాబు మళ్ళీ అధికారంలోకి రావడానికి పొత్తుల కోసం వెంపర్లాడు తున్నారని సజ్జల అవాకులు, చవాకులు పేలుస్తున్నారు. జగన్ నెలకు రెండు సార్లు ఢిల్లీ ఎందకు వెళ్తున్నారో సమాధానం చెప్పాలని సజ్జలను సూటిగా ప్రశ్నిస్తున్నాం. కేసుల మాఫీ కోసం జగన్ ఢిల్లీ వెళ్తున్నారు. దానికి మేమేనాలి? వివేకా హత్య కేసు నుండి తన కుటుంబ సభ్యులను, అవినాశ్ రెడ్డిని తప్పించమని ప్రాధేయపడటానికి ఢిల్లీ వెళ్తున్నారని తెలుస్తోంది. ఈ విషయాలను సకలశాఖామంత్రి స్పష్టం చేయాలి. సజ్జల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధులు రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం సీఎం ఢిల్లీ వెళ్లారని చెప్పలేకున్నారు. హోంమంత్రి, ఆర్థిక శాఖ మంత్రిని కలిసినట్లు ఏరోజైనా ప్రెస్ మీట్ పెట్టి చెప్పారా? మీ రాజకీయ ప్రయోజనాల కోసం, మీ కేసుల మాఫీ కోసమే జగన్ ఢిల్లీ వెళ్తున్నారు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు ఆశించి మాత్రం కాదు. మీ మీద ప్రజలు దాడులు చేయకుండా ఉండేందుకు ఢిల్లీ వెళ్తున్నారు. చంద్రబాబు అమిత్ షాను కలిస్తేనే వైసీపీకి లాగులు తడుస్తున్నాయి. అందుకే సజ్జల ఎగిసి పడుతున్నాడు. వైసీపీ చేసే అరాచకాలు, విధ్వంసాలకు ఎక్కడ అడ్డుకట్ట పడుతుందో అని వైసీపీకి భయం పట్టుకుంది. పొత్తులు ఉన్నా, లేకున్నా 2023 ఆఖర్లోనో లేదా 2004లో ఎన్నికలు జరిగినా తెలుగుదేశం ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన వారాహి వాహనంలో యాత్రను ప్రారంభిస్తానని చెబితే దాన్ని వక్రీకరించి వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. 175కు 175 సీట్లు వస్తాయని మాట్లాడే మీరు రాష్ట్రానికి ఏం చేశారు? డిఫ్యాక్టో ముఖ్యమంత్రి సజ్జల టీడీపీ పై వ్యంగంగా మాట్లాడటానికి విపరీతమైన ఆసక్తి చూపుతున్నారు. ఎన్ని అవాంతరాలు సృష్టించినా, ఎన్ని అడ్డంకులు కలిగించినా లోకేశ్ పాదయాత్ర వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. ప్రతిపక్ష పార్టీపై నిందలు వేయడం సరికాదు. యువగళంకు వచ్చే జన ప్రభంజనాన్ని చూసి వైసీపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. లోకేశ్ పాదయాత్రను అడ్డుకోవాలని, విధ్వంసాలు సృష్టించాలని తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. కిరాయి మూకలతో లోకేశ్ పై కోడిగుడ్లు వేయించారు. ప్రజల్లో ద్వేషాన్ని రగిల్చాలని చూస్తున్నారు. లోకేశ్ పాదయాత్రలో వైసీపీ ఫ్లెక్సీలేంటి? కడప జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన 3 బహిరంగ సభల్లోను, పాదయాత్రకు లభించిన ప్రజా మద్దతు వెలకట్టలేనిది. రాష్ట్రంలో ఇంతటి అఖండ మద్దతు ఎవరికీ లభించి ఉండదు. వైసీపీ అవినీతి, అక్రమాలు ఇంకెన్నాళ్లో సాగవు. ఇప్పటికైనా రాయలసీమ వాసుల సమస్యల పరిష్కారం వైసీపీ ప్రభుత్వం కోసం కృషి చేయాలి. జగన్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఎన్నికలకు పోవాలని టీడీపీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. సజ్జల అవాకులు, చవాకులు పేలిస్తే చూస్తూ ఊరుకునేదిలేదని హెచ్చరిస్తున్నామని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు.

టీడీపీ అధికార ప్రతినిధి ముద్దిపట్ల సూర్యప్రకాశ్ సకల శాఖ మంత్రి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు లోకేష్ లపై అవాకులు చవాకులు పేల్చారు. లోకేష్ కు పుట్టుకతోనే మానసిక వైకల్యం ఉందని చెప్పారు. టిడిపి మేనిఫెస్టోను విమర్శించే అర్హత ఎవరికీ లేదు. ప్రజలు టీడీపీని నమ్మరని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్నారని సకల శాఖ మంత్రి చెప్పడం విడ్డూరం. సజ్జలే పుట్టుకతో మానసిక వికలాంగుడు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలవుతుందని సీఎంకు, సజ్జలకు, వైసీపీ నాయకులకు దేవుడు శాపం పెట్టినట్లు ఉన్నాడు, లేచింది మొదలు అబద్ధాలే మాట్లాడుతున్నారు. టీడీపీ మేనిఫెస్టో, నాయకత్వం గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదు. వైసీపీ మేనిఫెస్టోను 98.5 శాతం నెరవేర్చామని అబద్ధాలు చెబుతున్నారు. టీడీపీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మరని చెప్పడానికి ఎంత ధైర్యం? వైసీపీ నాయకులు సీపీఎస‌ను అటకెక్కించారు. జనవరి 1వ తేదిన జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైంది? చంద్రబాబు 42 శాతం పీఆర్సీ ఇస్తే దానికన్నా మెరుగైన పీఆర్సీ ఇస్తామన్నారు ఏమైంది? 25 మంది ఎంపీలను ఇవ్వండి కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారు ఏమైంది? 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ అన్నారు ఏమైంది? వృద్ధులకు వృద్ధాశ్రమాలు అన్నారు.. ఆ వృద్ధాశ్రమాలు ఏమయ్యాయి? ఎన్నికలకు ముందు వైసీపీ ఇచ్చిన వందలాది హామీలను నెరవేర్చలేదు. 2014-19 వరకు ఈ రాష్ట్రాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు ఆనాడు చంద్రబాబు ప్రయత్నించి అభివృద్ధి చేసి చూపిస్తే వైసీపీ వచ్చాక రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు. కేసుల మాఫీ కోసం ప్రయత్నిస్తున్నారు తప్ప రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేశారు. సిగ్గులేని మంత్రులు పోలవరాన్ని, అమరావతిని నాశనం చేశారు. ప్రత్యేక హోదా రానివ్వకుండా చేశారు. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. కొత్తగా ఏ ఒక్క పరిశ్రమ రాష్ట్రానికి రాలేదు. లోకేష్ పాదయాత్రతో వైసీపీ నాయకుల పునాదులు కదిలిపోతున్నాయని అన్నారు. లోకేశ్ పాదయాత్ర ప్రారంభించక ముందు నడవలేడన్నారు, నడవడం రాదన్నారు. నడవనివ్వమన్నారు. ప్రస్తుతం మాత్రం భయకంపితులవుతున్నారు. కొడాలి నాని తన ప్రెస్ మీట్ లో ఏవేవో కారుకూతలు కూశాడు. లోకేశ్ పాదయాత్ర 15 వందల రోజులు పూర్తవుతోంది. ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.



అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

జూన్ నెల వచ్చినా ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించలేదు. కనీసం పంటలపై ఉన్నతస్థాయి సమీక్ష కూడా నిర్వహించలేదు. రైతు భరోసా కేంద్రాలు.. రైతు దగా కేంద్రాలుగా మారాయి. - ప్రత్తిపాటి పుల్లారావు, మాజీమంత్రి



# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా ఏరువాక

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పిలుపు మేరకు టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో వాడవాడలా సాంప్రదాయబద్ధంగా ఏరువాక పౌర్ణమిని జరుపుకున్నారు. రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాల నడుమ పొలాల్లో భూమి పూజ నిర్వహించి, నాగలితో దుక్కిదున్ని వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ రైతులు ఆనందంగా ఉండాలంటే టిడిపి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.

### నాగలి పట్టిన మండలి బుద్ధప్రసాద్



మోపిదేవి : బొబ్బర్లంక గ్రామంలో ఏరువాక పౌర్ణమిని రైతులు ఆనందోత్సాహాల నడుమ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. పొలాల్లో భూమి పూజ నిర్వహించి, నాగలితో దుక్కిదున్ని వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. మండలి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నాగరికత ఎంత మారినా నాగలి లేకుండా వ్యవసాయం జరగదని, రైతు లేకుండా పూట గడవదని అన్నారు. ప్రతి ఏడాది జ్యేష్ఠ పూర్ణిమ నాడు అన్నదాతలు ఎడ్లు, నాగలి, ఇతర వ్యవసాయ పనిముట్లకు పూలు, పసుపు, కుంకుమ, ధూప దీపాలు మొదలైనవాటితో పూజించి, దుక్కి దున్నడంతో ప్రారంభించి, వ్యవసాయ పనులలో ఎటువంటి ఆటంకాలు లేకుండా మంచి పంటలు పండాలని భగవంతుని కోరుకుంటూ వ్యవసాయ పనులు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ఏరువాక పూర్ణిమ పర్వదినాన్ని ఎంతో గొప్పగా జరిపేవారమని, ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను అబద్ధపు మాటలతో మోసగించటం సరిపోతుంది అన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు ధాన్యం బకాయిలు కూడా సరిగా చెల్లించటం లేదు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నాలుగేళ్లుగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.



## టిడిపి అధికారంలోకి వస్తే రైతులకు స్వర్ణయుగమే : ప్రత్తిపాటి

టిడిపి అధికారంలోకి వస్తే రైతులకు స్వర్ణ యుగమే అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం కనపర్రులో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో ఏరువాక పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. కనపర్రులో ఎడ్లు, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. వినాయకుడి ఆలయంలో స్థానిక రైతులు, నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం రైతులతో కలిసి పొలంలో దుక్కి దున్ని వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. రైతుల కోసం అన్నదాత పథకాన్ని ప్రకటించినందుకు కృతజ్ఞతగా రైతుల సమక్షంలో చంద్రబాబు చిత్రపటానికి ప్రత్తిపాటి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి అన్నదాతలకు అత్యంత ప్రీతికరమైన పండగని, ఈ శుభదినాన ఏరువాక ప్రారంభించే అన్నదాతలకు సిరుల పంట పండుతుందనే విశ్వాసమని అన్నారు. రైతు చల్లగా ఉంటేనే జాతి కడుపు చల్లగా ఉంటుందని, ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి వ్యవసాయ పనులు సజావుగా సాగి అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షిస్తున్నాని తెలిపారు. రైతు ఆనందంగా ఉంటే సమాజం కూడా సంతోషంగా ఉంటుందన్నారు. రైతు కోసం అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, రైతు భరోసాను... రైతు దగాగా మార్చారని, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెడుతూ అన్నదాతల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారని ఆరోపించారు.



### గురజాలలో..

రైతులకు రుణమాఫీ, వ్యవసాయ పరికరాలు, ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత టిడిపీకే దక్కుతుందని పిడుగురాళ్ల నియోజకవర్గ టిడిపి నేతలు అన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో సోమవారం కామేపల్లి హైవే మాచవరం రోడ్‌లో ఏరువాక పూర్ణిమ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతులను విస్మరించి వ్యవసాయ పరికరములు, నాణ్యమైన గింజలు ఎరువులు కూడా ఇవ్వని పరిస్థితిలో రైతులను అధోగతి పాలు చేశారు. చివరకు రైతుల మోటార్లకు కూడా మీటర్లు బిగించి వారి మెడలకు ఉరితాళ్ళు పడేలాగా చేశారు. కావున రైతు సోదరులందరూ ఎవరిది రైతు ప్రభుత్వం ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని, నిన్న మహానాడు వేదికగా రైతులకు బ్రహ్మాండమైన మేనిఫెస్టోను రూపొందించిన చంద్రబాబు గారికి కృతజ్ఞతలు తెలిపి రాబోవు ఎన్నికల్లో చంద్రబాబుని మరలా ముఖ్యమంత్రి చేయడానికి రైతులందరూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండల పార్టీ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, రాష్ట్ర పార్టీ కార్యదర్శి తురక వీరస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### పెనమలూరులో...

కంకిపాడు మండలం కోమటికుంట లాక్కుల వద్ద ఏరువాక నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బోడె ప్రసాద్, కంకిపాడు మండల పార్టీ అధ్యక్షుడు రవీంద్ర, ఉయ్యూరు మండల పార్టీ అధ్యక్షుడు కుటుంబరావు, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకర్ బాబు, నియోజకవర్గ పరిశీలకుడు జువ్వ రామకృష్ణ పాల్గొన్నారు.



## దేవినేని వెంకటరమణ సేవలు మరువలేనివి

నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి, టిడిపికి దేవినేని వెంకటరమణ చేసిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. 24వ వర్ధంతిని పురస్కరించుకొని దేవినేని వెంకట రమణ, ప్రణీత ఘాట వద్ద దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నివాళలర్పించారు. అనంతరం గాంధీ సెంటర్‌లో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ ఎత్తిపోతల పథకాలను డాక్టర్ కె.ఎల్ రావు తరువాత ఈ ప్రాంతానికి పరిచయం చేసిన వ్యక్తి దేవినేని వెంకట రమణ అని, సూర్యచంద్రులు ఉన్నంత కాలం స్వర్గీయ దేవినేని వెంకట రమణ, తంగిరాల ప్రభాకరరావు ప్రజల హృదయాల్లో ఉంటారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే టిడిపిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.



## చంద్రబాబు చిత్రపటానికి ధాన్యాభిషేకం

టిడిపి మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ ఈపూరులో మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి వరి ధాన్యాలతో ధాన్యాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులుతో కలిసి ఏరువాకను ప్రారంభించారు.

## సాంప్రదాయబద్ధంగా ఏరువాక పౌర్ణమి

కుందుర్పి మండలంలో సోమవారం సాంప్రదాయబద్ధంగా ఏరువాక పౌర్ణమిని నిర్వహించారు. కుందుర్పి మండల కేంద్రం శివార్లలో కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు దుక్కి దున్ని సేద్యం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి రైతులకు మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు, రాయితీతో సరఫరా చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారు.
నేడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.
మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగించారు.
అన్నదాతల బాగుపడాలంటే మరలా చంద్రన్న పాలన రావాలి.
– సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

## ఇంకెంత మందిపై దాడి చేస్తారు.. మీ కళ్లమంట చల్లారలేదా?: దేవినేని



రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డిపై దాడి చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలపై దాడులు చేయడం సబబా అని ప్రశ్నించారు. ఇంకెంత మందిపై దాడి చేస్తారని నిలదీశారు. సీఎం జగన్ కనుసన్నల్లో, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి డైరెక్షన్‌లోనే దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. నెల్లూరులో మీడియాతో దేవినేని ఉమ మాట్లాడుతూ "ఇంకెంత మందిపై దాడి చేస్తారు? మీ కళ్లమంట చల్లారలేదా అని దేవినేని ఉమ ప్రశ్నించారు. దాడుల కుట్రదారులెవరో బయటకు రావాలని, దీనికి మంత్రి కాకాణి, సీఎం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. "జగన్ కనుసన్నల్లో.. సజ్జల డైరెక్షన్‌లోనే దాడులు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంపై ఎస్పీ, డీఐజీ, డీజీపీ సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డిపై కొందరు దాడికి యత్నించారు. నెల్లూరులోని బీవీనగర్‌లో తన కార్యాలయం నుంచి కిందికి దిగుతున్న ఆయనపై కొందరు యువకులు కర్రలతో దాడి చేసేందుకు యత్నించారని, అప్రమత్తమైన టీడీపీ నాయకులు, ఆనం అనుచరులు వారిని ప్రతిఘటించారు. దీంతో దుండగులు తాము వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు, తీసుకొచ్చిన కర్రలు అక్కడే వదిలి పరారయ్యారని తెలిపారు.

## వైసిపి పతనానికి రోజులు దగ్గర పడ్డాయి: దేవతోటి



వైసిపి నేతల బరితెగింపు చర్యలకు త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకునే పరిస్థితి వస్తుందని, కొండెపి ఎమ్మెల్యే స్వామిని అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, దేవతోటి నాగరాజు ఆరోపించారు. వైసిపి నేతల చరిత్రను పరిశీలిస్తే చాలామంది నేరచరిత్ర ఉన్నవారే. అందుకని నీతి నిజాయితీలతో ఉన్న టిడిపి నేతలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ నేతలు రౌడీ మూకల్లా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ దేశంలో రాష్ట్ర పరువును బజారుకు తెచ్చిపెట్టారు.

## ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో నక్క ఆనంద బాబు



బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం, చుండూరు మండలం పెద్దగాదెలవర్రు గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా పెద్దింటమ్మ తల్లి దేవస్థానంలో వ్యవసాయ పనిముట్లు, నాగలికి, యడ్లకి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు గ్యారంటీలో బాగంగా చంద్రబాబు రైతులకు ప్రకటించిన పథకాలకు కృతజ్ఞతగా చంద్రబాబు చిత్రపటానికి మాజీమంత్రి నక్కా ఆనంద బాబు వరి వడ్లతో అభిషేకం చేశారు. అనంతరం రైతులతో కలిసి ట్రాక్టర్ తో పొలం దున్నిన మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు. ఏరువాక రోజు రైతులందరూ వ్యవసాయ పనులు ప్రారంభించారు. చంద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేయడం జరిగింది.

## రైతులంతా సుభిక్షంగా ఉండాలి: వేగేశన నరేంద్ర వర్మ



వ్యవసాయదారులకు ప్రీతికరమైన పండుగ ఏరువాక పౌర్ణమి సందర్భంగా కర్లపాలెం మండల టిడిపి ఆధ్వర్యంలో పెద్ద గొల్లపాలెం గ్రామంలో నిర్వహించిన ఏరువాక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని రైతులందరికీ ఏరువాక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే గోపిరెడ్డికి పబ్లిసిటి తప్ప ప్రజా సమస్యలు పట్టవా?



వైసీపీ పాలనలో నరసరావుపేట నియోజకవర్గం సమస్యల వలయంగా మారిపోయిందని, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి పబ్లిసిటీ తప్ప ప్రజా సమస్యలు పట్టవా అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డా॥చదలవాడ అరవింద బాబు ప్రశ్నించారు. నరసరావుపేటలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందనలో పలు సమస్యల పై జాయింట్ కలెక్టర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం డా॥ చదలవాడ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలు కింది స్థాయి అధికారులు పాటించటం లేదని అన్నారు. లింగంగుంట్లలో పీర్ల మాన్యంలో వైసీపీ జిల్లా కార్యాలయం నిర్మించడం ప్రభుత్వ ఆదేశాలు ఉల్లఘించడమేనన్నారు.పీర్ల మాన్యం భూమిలో నిర్మాణానికి అధికారులు ఎలా అనుమతిలిచ్చారని నిలదీశారు. దీని పై నిజనిర్ధారణక కమీటీ వేసి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ములకలూరులో వితంతు మహిళకు మూడేళ్ల నుంచి పింఛన్ రావటం లేదని అధికారులు తక్షణమే స్పందించి ఫించన్ మంజూరు చేయాలని కోరారు.అకాల వర్షాలకు నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతుల్ని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతిరాల బాలు,బాషా,బంగారం తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌కు దేవినేని ఉమా పరామర్శ..



అనారోగ్య నిమిత్తం చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అబ్దుల్ అజీజ్‌ను నెల్లూరు నగరంలోని హరనాథపురంలో గల ఆయన నివాసంలో టీడీపీ సీనియర నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. అజీజ్‌ను పరిశీలించిన వారిలో ఆనం వెంకటరమణారెడ్డి, చేజర్ల వేంకటేశ్వరరెడ్డి, వేమిరెడ్డి పట్టాభ రామిరెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, తాళ్ళపాక అనురాధ తదితరులు

## గూడూరులో ఘనంగా ఏరువాక పౌర్ణమి



గూడూరు మండలం తిప్పవరపాడు గ్రామం నందు మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏరువాక కార్యక్రమం నిర్వహించారు. మీడియాతో మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు అతి పెద్ద పండుగ. తొలకరి ఆసన్నమయ్య సమయంలో దున్నడానికి సిద్ధంగా ఉన్న పంట పొలాన్ని శుద్ధి చేసుకుని సేద్యం మొదలుపెట్టే ఉత్సవమే ఏరువాక. భూమిని పశువులను సేద్యం పనిముట్లు పూజించే పండుగ ఇది. రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు ఏరువాక రోజు రైతులందరూ వ్యవసాయ పనులు ప్రారంభించారు.

## రైతన్న భవిష్యత్తుకు తెలుగుదేశం గ్యారెంటీ: ముత్తుముల



ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, తాళ్లపల్లె గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ రైతు సోదరులందరికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ, దేశానికీ వెన్నుముక అయిన రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. అయితే ప్రస్తుతం ఏపీలో ఏ ఒక్క రైతు సంతోషంగా లేడని, రైతు పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి వైసీపీ పాలనలో రైతు అప్పులతో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండవ స్థానంలో ఉన్నామన్నారు. రైతు రాజ్యమే సంకల్పంగా, అన్నదాతకు అండగా టీడీపీ అధినేత చంద్రబాబు పాలన సాగుతుందని సూచిస్తూ "అన్నదాత పథకం" ప్రకటించారని బక్కచిక్కిన రైతాంగాన్ని బలోపేతం చేయుటమే లక్ష్యంగా ప్రతీ రైతుకు ప్రతీ యేటా రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించనుంది అని, రైతుల సంక్షేమం, లాభసాటి వ్యవసాయం తెలుగుదేశంతోనే సాధ్యం.

చైతన్యరథం

https://www.telugudesam.org/



సీఎం జగన్ పాలనలో ఒక దళిత ఎమ్మెల్యేకే రక్షణ లేదు. ఇక సామాన్య దళిత, గిరిజనులకు రక్షణ ఎక్కడ ఉంటుంది

- పరిటాల సునీత, మాజీ మంత్రి

## ఈసారి వైసిపికి ఓటమి తప్పదు: పరిటాల సునీత



తెలుగుదేశం పార్టీ కొన్ని పథకాలు తీసుకొస్తేనే వైసీపీ నాయకులకు నిద్ర పట్టడం లేదని. అదే పూర్తి స్థాయి మ్యానిఫెస్టో ప్రకటిస్తే వారి పరిస్థితి ఏంటని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మహానాడు వేదికగా ప్రజలు మెచ్చే మినీ మ్యానిఫెస్టో విడుదల చేసినందుకు కృతజ్ఞతగా రాప్తాడు టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జై చంద్రబాబు అన్న నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో ఏ రాజకీయ పార్టీ ఇవ్వని విధంగా అన్ని వర్గాలకు న్యాయం చేసేలా మేనిఫెస్టో ప్రకటించారన్నారు. రైతులు, మహిళలు, యువత మెచ్చే విధంగా ఈ మ్యానిఫెస్టో ఉందన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టో ప్రకటించిన వెంటనే వేగంగా ఇది జనంలోకి వెళ్లిందన్నారు. రానున్న రోజుల్లో మరింత సంక్షేమ, అభివృద్ధి దిశగా బడ్జెట్ ఉంటుందన్నారు.

## వర్షాలు కురవాలి మెండుగా.. పంటలు పండాలి దండిగా: కాలవ



నాలుగేళ్ల వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా డీ. హీరేహాల్ మండలం ఎమ్.హనుమాపురంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు, టీడీపీ నాయకులతో కలిసి పొలం పనులను ప్రారంభించారు. వ్యవసాయ పనిముట్లు, ఎద్దులకు పూజలు చేసి దుక్కిదున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. వరుస పంట నష్టాలతో నాలుగేళ్లుగా రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారన్నారు. ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా కేంద్రాల వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రైతు భరోసా సాయం కూడా అరకొరగానే అందుతోందన్నారు. తెలుగుదేశం హయాంలో నారా చంద్రబాబునాయుడు వ్యవసాయ రంగానికి ఇతోధికంగా ప్రోత్సాహమివ్వడంతో పాటు అన్నదాతలకు అడుగడుగునా ఆపన్న హస్తం అందించారన్నారు. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించిన ఘనత చంద్రబాబుకె దక్కుతోందన్నారు.

## ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే టిడిపి ధ్యేయం



వైసీపీ ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని. అసలే కష్టాల్లో ఉన్న రైతాంగానికి ఇది మరింత శాపంగా మారిందని పరిటాల శ్రీరామ్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజవర్గంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏరువాక కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో శ్రీరామ్ ప్రారంభించారు. బత్తలపల్లి మండలం రామాపురం గ్రామంలో ఆదివారం శ్రీరామ్ రైతులతో కలసి ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా పొలాల్లో నేలతల్లికి, అలాగే కాడెద్దులకు ప్రత్యేక పూజలు చేసి, రైతులతో కలసి వేరుసెనగ విత్తన సాగును టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రైతులు పడుతున్న కష్టాల నుంచి గట్టెక్కించడానికి రైతు అనుకూల మ్యానిఫెస్టోని చంద్రబాబు తీసుకొచ్చారు. ప్రతి రైతుకు 20వేల పెట్టుబడి సాయంతో పాటు అలాగే గతలో ఇచ్చిన విధంగా అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. రానున్న రోజుల్లో పూర్తి స్థాయి మ్యానిఫెస్టోలో రైతులకు పూర్తి ప్రధాన్యం ఇస్తారన్నారు. అలాగే ఏరువాక ప్రారంభం సందర్భంగా రైతులంతా సంతోషంగా పంటలు సాగు మొదలు పెట్టాలని, వర్షాలు బాగా కురవాలని శ్రీరామ్ ఆకాంక్షించారు.

## జగన్ పాలనలో దళిత ఎమ్మెల్యేకే రక్షణ లేదు: పరిటాల సునీత



సీఎం జగన్ పాలనలో ఒక దళిత ఎమ్మెల్యేకే రక్షణ లేదని, ఇక సామాన్య దళిత, గిరిజనులకు రక్షణ ఎక్కడ ఉంటుందని రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ప్రకాశం జిల్లా, కొండేపి ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామి పై దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ దాడులని సునీత వ్యాఖ్యానించారు. పదే పదే స్వామినే లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే స్వామి ఇంటి ముట్టడికి వైసీపీ నేతలు పిలుపునిస్తే.. ఎమ్మెల్యేకు రక్షణ ఇవ్వాల్సిందిపోయి ముట్టడికి పోలీసులు సహకరించడమేంటని ప్రశ్నించారు. వీరాంజనేయ స్వామిపై దాడి, పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ఘనంగా జరిగిన ఏరువాక పౌర్ణమి



సత్యవేడు నియోజకవర్గంలో సత్యవేడు ఇంచార్జ్ డాక్టర్ హెలెన్ హేమలత డాక్టర్ హెలెన్ హేమలత, గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రైతు కోసం రైతుని రాజును చేయడం కోసం రాబోవు కాలంలో రైతే రాజు అని తెలియజేశారు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చేస్తారని తెలియజేశారు. క్లస్టర్ ఇంచార్జి మనస్వామి యాదవ్ మాట్లాడుతూ రైతు కోసం యువత కోసం మహిళల కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. యువత అధ్యక్షులు లక్ష్మీపతి రాజు మాట్లాడుతూ యువత ఏంటో ఇంతకుముందుగానే ఎమ్మెల్సీ ఎలక్షన్లో నిరూపించుకున్నారు రాబోయే ఎలక్షన్లలో మళ్లీ యువత చంద్రబాబుకి పట్టం కడతారని తెలియజేశారు. మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతును ఆదుకునేది ఒక తెలుగుదేశం ప్రభుత్వమే అని తెలియజేశారు. మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం పాటుపడే ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడుని తెలియజేశారు.

## పరిపాలన చేతగాని ముఖ్యమంత్రి జగన్: బాబా ఫక్రుద్దీన్ వలి



రాష్ట్రంలో ఒక్క ఇల్లు పేదలకు కట్టించలేని చేతగాని వైసిపి ప్రభుత్వమని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి.తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్ర ప్రభుత్వ తరఫున పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేయలేదని తెలిపారు. అంతే కాకుండా గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇంటి బిల్లులు ఇవ్వకుండా నిలుపుదల చేసినారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన పట్టణ అభివృద్ధి సంస్థల కారణంగా జగనన్న కాలనీలో కేంద్ర ప్రభుత్వ తరఫున ఇండ్ల నిర్మాణం జరుగుతున్నది. అంతేగాని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇల్లు కట్టించలేని పరిస్థితుల్లో ఉండటము సిగ్గుచేటని అన్నారు.

## దళిత నేతల మీద వైసిపి కక్ష సాధింపు చర్యలకు దిగుతుంది



దళిత నేతల మీద వైసిపి కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమనేని వందనాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. కొండేపి ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామి మీద ప్రభుత్వం కక్షసాధింపులకు పాల్పడుతుంది. పదే పదే స్వామినే లక్ష్యంగా దాడులు చేస్తున్నారని. అసెంబ్లీ సాక్షిగా స్వామి పై రెండు సార్లు దాడి జరిగిందన్నారు. జగన్ రెడ్డి డైరెక్షన్ లోనే ఎమ్మెల్యే స్వామి పై దాడులు చేస్తున్నారన్నారు. దళితులు ప్రజాప్రతినిధులుగా ఎదగడం జగన్ రెడ్డి కు నచ్చదు. ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే లు అవినీతి చేశారని అనడం హాస్యాస్పదమన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# రాష్ట్రీయం



ఆనం వెంకటరమణారెడ్డి గారిపై దాడి వైసిపి మూకల పనే. అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే ప్రభుత్వానికి ఎందుకు ఇంత ఉలికిపాటు. టీడీపీ వాయిస్ బలంగా వినిపిస్తున్న ఆనంను లక్ష్యంగా చేసుకుని దాడికి దిగిన వైసిపి ఫ్యాక్షన్ మూకలకి తగిన గుణపాఠం చెబుతాం. - నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

## యువనేతను కలిసిన దుంపలగట్టు, పాటిమీదపల్లె గ్రామస్తులు

మైదుకూరు నియోజకవర్గం దుంపలగట్టు, పాటిమీదపల్లె గ్రామస్తులు సోమవారం యువనేత లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో సీసీరోడ్లు, శ్మశాన వాటిక లేవు. తాగునీరు సమస్య అత్యధికంగా ఉంది. దుంపలగట్టులో టోల్ ప్లాజా పెట్టినప్పుడు దుంపలగట్టు, పాటిమీదపల్లె గ్రామసమస్యలు తీరుస్తామని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారని, అయితే కాంట్రాక్టర్ పనులను అసంపూర్తిగా వదిలేసి వెళ్లిపోయారు. రోడ్లు, డ్రైనేజి సరిగాలేకపోవడతో వర్షపు నీరు వీధుల్లో నిల్వ ఉండిపోతోందని తెలిపారు. నేషనల్ హైవే అధికారులు మా సమస్యల్ని పరిష్కరించకుండా వదిలేశారు. దుంపలగట్టు ఎస్సీకాలనీ, పాటిమీదపల్లె



గ్రామాలకు 60మీటర్లు డ్రైన్, 80మీటర్ల సర్వీస్ రోడ్డు, 70మీటర్ల స్లోప్ ప్రొటెక్షన్ వాల్ కావాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలని విన్నవించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామసీమలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. సొంత ప్రాంతమైన రాయలసీమలో ప్రజలకు గుక్కెడు నీళ్లివ్వలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్. గ్రామపంచాయితీలకు చెందిన రూ. 8, 660 కోట్లు జగన్ ప్రభుత్వం దొంగిలించడంతో పంచాయితీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా నిధుల్లేవు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దుంపలగట్టు, పాటిమీదపల్లె గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ప్రతిఇంటికీ కుళాయి అందజేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. గ్రామంలో సి, సి రోడ్లు, శ్మశాన వాటికను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు.

### పాదయాత్ర సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి: మాజీ మంత్రి



మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆదివారం కడప జిల్లా ఎస్పీని కలిశారు. యువగళం పాదయాత్ర సజావుగా సాగడానికి తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఇటీవల ప్రొద్దుటూరులో జరిగిన యువగళం పాదయాత్రలో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు లోకేష్ మీద దాడి చెయ్యడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడిన వారి మీద చర్యలు తీసుకోవాలని ఎస్పిని కోరినట్టు తెలిపారు.

### టిడిపిను అత్యధిక మోజారిటీతో గెలిపించండి: ఇంటూరి



రానున్న శాసనసభ ఎన్నికల్లో టిడిపిను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ బేదాభిప్రాయాలు మరిచి చిత్తశుద్ధి, అంకితభావంతో కలిసి పనిచేయాలని కార్యకర్తలకు సోమవారం సూచించారు. అనంతరం ఇంటూరి మాట్లాడుతూ. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని కోరారు. వ్యక్తిగత విభేదాలు పక్కనబెట్టి టిడిపి గెలుపే పరమావధిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

### దాడి దురదృష్టకరం: అజీజ్



ఆనం వెంకటరమణా రెడ్డి పై దాడి దురదృష్టకరమని టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్. అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు విమర్శలను ఛాలెంజ్‌గా తీసుకున్నామని కానీ ఏనాడు దాడులు చేయలేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పరిస్థితి పూర్తిగా తిరగబడిందన్నారు. అధికార పార్టీ అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకు భౌతికదాడులకు దిగడం దారుణమన్నారు.

### ఏరువాక పౌర్ణమి గురించి వైసీపీ నాయకులు మాట్లాడతాం విడ్డూరం



పెడన నియోజకవర్గం పెడన రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శలపాటి వీర ప్రసాద్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి గురించి వైసీపీ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల గురించి మాట్లాడే అర్హత ఈ వైసీపీ నాయకులు గానీ ఈ ముఖ్యమంత్రి గాని లేదన్నారు. రైతులు పండించిన ధాన్యానికి డబ్బులు సకాలంలో ఇవ్వలేరు, తడిసిన ధాన్యాన్ని కొనలేరు. రైతు పండించే ధాన్యానికి మద్దతు దర ఇవ్వలేరు. దగా కోరు ప్రభుత్వం అయినటువంటి ఈ వైసీపీ ప్రభుత్వం రైతులను మోసం చేసి ఈరోజు రైతులు గురించి ఎంపీపీ మాట్లడే అర్హత లేదన్నారు. పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు చేస్తూ, ప్రజాస్పందన చూసి ఓర్వలేక ఇలా మాట్లాడడం పద్ధతి కాదని హితువు పలికారు.

## ప్రాణమున్నంత వరకు టిడిపితోనే

### బలవంతపు చేరికలు మానుకోండి టిడిపి హెచ్చరిక



టిడిపికి కంచుకోట లాంటి కొలమానసపల్లి పంచాయతీ అయ్యం రెడ్డిపల్లి గ్రామం నుండి సుమారు 20 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలోకి బలవంతంగా కండువా కప్పి ఆహ్వానించినట్లు అయ్యం రెడ్డిపల్లి వాసులు మీడియా సమావేశంలో తెలిపారు. వారి సమాచారం మేరకు ఆదివారం రోజున ఎద్దుల పండుగకు అనుమతుల కోసం ఎమ్మెల్యే వెంకటే గౌడ దగ్గరకు వెళితే అక్కడున్న కొంతమంది వైసీపీ స్థానిక నేతలు మాకు బలవంతంగా పార్టీ కండువా కప్పి, మేము జగన్ మోహన్ రెడ్డి పాలన మెచ్చి వైసీపీలోకి వచ్చినట్లుగా కొంతమంది ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా అవాస్తవం. మేము ఇష్ట పూర్తిగా పార్టీలోకి వెళ్లలేదని సమావేశంలో తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు కూడా తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తామని జరిగిన ఘటనపై తెలుగుదేశం పార్టీ నాయకులకు క్షమాపణలు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన మాజీ సర్పంచ్ సెల్వ రాజు వ్యక్తిగత ఇష్టంతో పని లేకుండా బలవంతంగా పార్టీలోకి చేర్చుకోవడం అమానుషమని, ఇలాంటి నీచ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.

### విజయోత్సవ సభ అట్టర్ ప్లాప్: మాదినేని



మంత్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని విజయోత్సవ సభకు జనాన్ని తరలించిన సభ అట్టర్ ప్లాప్ గా మారిందని టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో ఉమన్న విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమను దోపిడీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవినీతి అక్రమాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మంత్రి ఉషాశ్రీచరణ్‌లు నిర్వహించిన విజయోత్సవ సభకు విలువ లేకుండా పోయిందన్నారు.

# ఎందుకు వేధింపులు

ప్రభుత్వ ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సైకో తత్వానికి నిదర్శనంగా భావించాలి. పాలకులు నిరంకుశంగా వ్యవహరిస్తే ప్రశ్నించే హక్కు ప్రజలకు తప్పకుండా ఉంటుంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు గమనిస్తే ప్రజాస్వామ్యంలో ఉన్నామా? రాచరికంలో ఉన్నామా? అన్న అనుమానం కలగక మానదు. రాజ్యాంగం కల్పించిన హక్కులను జగన్ ప్రభుత్వం హరిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటడం గర్హనీయు అంశం. జగన్ నియంతృత్వ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతభత్యాలు అందేలా చట్టం చేయాలని కోరుతూ ఉద్యోగుల సంఘం నేతలు అప్పటి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచంద్ ను కలిసినందుకే వేధింపు చర్యలకు దిగుతున్నారనడంలో ఇటువంటి అనుమానం లేదు. జిపిఎఫ్, బీమా సొమ్ముల్ని జగన్ వాడుకోవడం, సమయానికి జీతాలు, ఆర్థిక ప్రయోజనాలు కల్పించకుండా ప్రశ్నిస్తే వేధిస్తారా? రాష్ట్రంలో ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఫైనాన్షియల్ కోడ్‌లోని 72వ నిబంధన ప్రకారం ఉద్యోగులు, పెన్షన్లు, ఇతర క్లెయిమ్స్‌ను మొదటి హక్కుదారులుగా చేర్చాలని గవర్నర్‌ను కోరడం నేరమా? అన్న విషయాలు చర్చనీయంగా మారాయి. రాష్ట్రంలో హత్యలు చేసిన నేరస్తులు యదేచ్ఛగా తిరుగుతున్నారు, కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఉద్యోగులు మాత్రం బిక్కు బిక్కుమని బ్రతుకుతున్నారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షునితో సహా మిగిలిన సభ్యులపై పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులని బనాయిస్తున్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయమని ప్రశ్నించినందుకు కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటు గా చెప్పుకోవాలి. వేతనం పొందటం ఉద్యోగుల హక్కు కాదా? సలహాదారులకు క్రమం తప్పకుండా వేతనాలు,అలవెన్సులు చెల్లిస్తూ ప్రభుత్వం సీపీఎస్ రద్దును అమలు చేయమన్నందుకు ఉపాధ్యాయులపై దాడులు చేయించారు. వేతనం పొందటం ఉద్యోగుల హక్కు కాదా? సకాలంలో జీతాలు ఇవ్వరా? రెండు డీఏలకు సంబంధించిన 60 నెలల బకాయిలు ఓపీఎస్ ఉద్యోగాలు ఖాతాల్లోకి జమకాని విషయం వాస్తవమేగా. టెక్నికల్ సమస్య పేరుతో ఉద్యోగుల జీపీ ఎఫ్ ఖాతాల నుంచి వెనక్కి తీసుకున్న నగదును ఇంతవరకు తిరిగి ఎందుకు జమచేయలేదో ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

11 వ పీఆర్సీ అమలులోకి వచ్చి సంవత్సరన్నర కాలం గడిచినా ఒక్కో ఉద్యోగిని రావాల్సిన బకాయిల లెక్కలు ఇప్పటికీ ఎందుకు చెల్లించలేదన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇకనైనా జగన్ ఉద్యోగులపై కక్ష్యసాధింపు చర్యలు ఆపి సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తే బాగుంటుంది.

# మహానాడు మేనిఫెస్టో పథకాలు ఆచరణాత్మకమైనవే

చంద్రబాబు మహానాడు వేదిక ద్వారా ఎన్నికల మేని పేస్టో మొదటి దశను విడుదల చేశారు. చంద్రబాబు. ప్రకటించిన వజ్రాలు వంటి పథకాలు ఆచరణాత్మక మైనవేనని అందరూ అభిప్రాయ పడుతున్నారు.ఈ పథకాలు పేదల భవిష్యత్ కు,వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహద పడగలవు. సంక్షేమం-అభివృద్ధి-సామాజిక న్యాయం చంద్రబాబు ఆదేశిక సూత్రాలు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ సూత్రాలు పాటిస్తూ పరిపాలన సాగించడం చంద్రబాబు లక్ష్యం.ఊహించని రీతిలో ప్రకటించిన పథకాలపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో ఈ పథకాలు తెలుగుదేశం పార్టీకి ఓట్ల వర్షం కురిపించబోతున్నాయి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. చంద్రబాబు కొట్టిన పథకాల దెబ్బకు అధికార పార్టీ వైసీపీ నాయకులకు కాళ్ళ కింద భూమి కదిలి పోయి చంద్రబాబు పై తిట్ల దండకం అందుకున్నారు.ఈ పథకాలు తమ అధికార పీఠానికి బీటలు వారుస్తాయని, బటన్ నొక్కుడు సభల్లో జగన్ రెడ్డి చిందులు తొక్కుతున్నారు. తమ పథకాలు తెలుగుదేశం పార్టీ కాపీ కొట్టిందని జగన్ రెడ్డి, మంత్రులు వాపోతున్నారు. అసలు సంక్షేమం పుట్టిందే తెలుగుదేశం పార్టీ దొడ్లో అని గుర్తుపెట్టుకోవాలి. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం పునాదులపై ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని నిర్మించారు. మరొకరి వద్ద సంక్షేమం పథకాలు కాపీ కొట్టాల్సిన అవసరం లేదు తెలుగుదేశం పార్టీకి. పథకాలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నారు వైసీపీ నాయకులు. చంద్రబాబు ఆచరణాత్మక పథకాలే ప్రకటించారు తప్ప,ఆచరణ సాధ్యం కానీ పథకాలు ప్రకటించలేదు. రాష్ట్రంలో అధికార పార్టీ దోపిడిని అరికడితే ఇటువంటి పథకాలు మరెన్నో అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలు పెంచవచ్చు. నాలుగేళ్లుగా నవరత్నాల పేరుతో ప్రజలకు పేలాలు పంచి దులాలు దోచుకుంటున్నారు వైసీపీ నాయకులు. జగన్ రెడ్డి అమలు చేస్తున్ననవరత్నాలు అన్నీ నకిలీవే.ఒక్క రత్నం కూడా ప్రజల కు ఆకలి, అవసరాలు తీర్చే పథకాలు కావు. చంద్రబాబు ప్రకటించిన పథకాలు పేదలను ఆర్థికంగా సుస్థిరం చెయ్యనున్నాయి. నవరత్నాల పేరుతో అమలు చేస్తున్నసంక్షేమ పథకాల్లో సగానికి పైగా కోతలు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను తగ్గించారు. జగన్ ప్రభుత్వం అరకొరగా పథకాలు అమలు చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు, కొర్రీలు లేకుండా అర్హులైనా వారందరికి సంక్షేమ పథకాలు అందించాలని చంద్రబాబు నిర్ణయించడం శుభ పరిణామం. అధికారం లోకి వస్తే పెద్ద ఎత్తున సంక్షేమ యజ్ఞం చేపట్టనున్నట్లు మహానాడు మినీ పెస్టో తెలియ జేస్తుంది.

మహిళలకు మహాశక్తి పథకం కింద 18ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్యనున్న మహిళలకు నెలకు రూ.1,500బ్యాంకు ఖాతాలో వేయనున్నారు. అంటే ఏడాదికి రూ.18 వేలు లబ్ధి చేకూర నుంది. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది చదువుకునే పిల్లలుంటే వారికి ఏడాదికి ఒక్కొక్కరికి రూ.15వేలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్నారు. ముగ్గురు పిల్లలుంటే ఏడాదికి రూ 45 వేలు లబ్ధి చేకూరనున్నది. దీంతో మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్ల పథకంతో మహిళలకు స్వాంతన చేకూరనుంది. గతంలో దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత చంద్రబాబుదే. మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. ఈ పథకాలు మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దనున్నాయి. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు వుంటే పోటీకి అర్హులు కాదు. ఇప్పుడు 1994 లో మున్సిపల్ చట్టాన్ని సవరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి పిల్లలు,ఇద్దరు, వున్నా,ముగ్గురు వున్నా పోటీకి అర్హులుగా నిర్ణయించారు. అన్నదాత పథకం కింద రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నారు. పెట్టుబడికి సహకారం అందించడం ద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగం మరింతగా అభివృద్ధి చెందడంతొపాటు, రైతులకు మేలు చేకూరనున్నది. యువశక్తిని గుర్తించి నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాల కల్పనతో పాటు ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ.3వేల చొప్పున భృతి అందించనున్నారు. ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఇవి దోహద పడుతుందని.నెల ఖర్చులకు తల్లి, తండ్రులు పై ఆధారపడ కుండా ఉపయుక్తంగావుంటుందని యువత సంతోష పడుతున్నారు. ఇంటింటికీ మంచి నీటి పథకం కింద ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వనున్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాల కల్పనకు మ్యానిఫెస్టోలో నిర్ణయించడం తమకు కొండంత అండ లభించినట్లు అయిందిఅంటున్నారు, బీసీలు. ఎస్సీలకు.ఎస్టీలకు ఎట్రాసిటీ యాక్టు అమలులో వుంది.ఆ యాక్టు వారిపై దాడులు జరిగినప్పుడు వారికి రక్షణగా నిలుస్తుంది.ఆ విధంగానే బీసీల పై దాడులను నివారించేందుకు వారికి రక్షణ గా ఒక చట్టం తేవాలని చంద్రబాబు నిర్ణయించడం పట్ల బీసీల్లో హర్షాతిరేకాలు వ్యక్తమువుతున్నాయి.

పూర్ టూ రిచ్ పథకం కింద ప్రతి పేదవారిని సంపన్నులను చేయడమే లక్ష్యంగా చంద్రబాబు విజన్ రూపొందించడం జరిగింది. సంపద పెంచడం ఎలాగో తెలిసిన వారికే సంక్షేమం అమలు చెయ్యడం తెలుస్తుంది.1998 లో విజన్ 2020తో సంపద సృష్టికి బీజం వేశారు. అదే స్ఫూర్తితో నేడు విజన్ 2047 రూపొందించారు. సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సమర్థత చంద్రబాబుకు మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం. వైసీపీ నాయకులు చంద్రబాబు అధికారంలోకి వస్తే జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు చరమ గీతం పాడతారని ప్రచారం చేశారు. కానీ మహానాడులో చంద్రబాబు అద్భుత సంక్షేమ పథకాలు ప్రకటించి సంక్షేమ పథకాలు అమలులో తగ్గేదే లేదని నిరూపించి వైసీపీ నాయకుల విమర్శలకు దీటుగా జవాబు ఇచ్చారు. వైసీపీ దుష్టపాలనను అంతమొందించదానికి ఈ పథకాలు ఉపయోగ పడనున్నాయి.జగన్ రెడ్డి అమలు చేస్తున్నసంక్షేమం అంతా ఒక మిధ్య . నవ మోసాలతో ప్రజల్ని వంచిస్తున్నారు. అన్న క్యాంటీన్లు, పెళ్లి, పండుగల కానుకలు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ లాంటి 100 కి పైగా సంక్షేమ పథకాలు రద్దు చేశారు. బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి వారికి అన్యాయం చేశారు. నాలుగేళ్ల పాలనలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.57 వేల కోట్ల భారం మోపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పన్నుల భారం మోపారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి పేదల నడ్డి విరుస్తున్నాయి.మా మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని ప్రజలను మోసం చేసారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అరకొర అమలు చేసి 98 శాతం నెరవేర్చామని ప్రజల్ని మభ్యపెడుతున్నారు. నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి. జాబ్ కేలండర్ అని చెప్పి సాక్షి కేలండర్ ఇచ్చారు. వారంలో సీపీఎస్ రద్దని జీపీఎస్ తెచ్చి నిరుధ్యోగులను మోసం చేశారు. ఉధ్యోగులకు జీతాలు, పెన్షన్ కూడా వచ్చే పరిస్థితి లేదు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం బట్టబయలైంది. ప్రగతికి నిజమైన అర్థాన్నిచ్చేది జనసంక్షేమం అంటారు చంద్రబాబు. అధికారం లోకి వస్తే పెద్ద ఎత్తున సంక్షేమ యజ్ఞం చేపట్టనున్నట్లు మహానాడు మినీ పెస్టో తెలియ జేస్తుంది.ఏది ఏమైనా రాష్ట్రాన్ని సర్వనాశనం చేసారు. ఏపి అభివృద్ధి, సంక్షేమాల బాట పట్టా లంటే తెలుగుదేశం పార్టీ విజయం చారిత్రక అవసరం.ఆంధ్రులు విజ్ఞతతో ఆలోచించాల్సిన సమయం ఆసన్న మైనది.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో చూసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు విలవిలలాడుతున్నారు. నిత్యం ప్రజల్లో ఉండే లోకేశ్, చంద్రబాబులను గెస్ట్ ఆర్టిస్టులని వైసిపి విమర్శించడం సిగ్గుచేటు.

- పెందుర్తి శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి

# ఘనంగా ఏరువాక పౌర్ణమి

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. రైతులు నాగలి పట్టి, పొలం దున్ని సాగుకు శ్రీకారం చుట్టారు. కాడెద్దులు, నాగలిని ప్రత్యేకంగా అలంకరించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి సందడి చేశారు.ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో వైసీపీ పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రైతులు పండించిన పంటలను అమ్ముకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం మార్కెట్ సౌకర్యం కూడా కల్పించలేకపోతోందన్నారు.





సత్తెనపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గారి ఆధ్వర్యంలో ఏరువాక ఘనంగా నిర్వహించారు.



పెనమలూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి నిర్వహించారు. ముందుగా దుక్కి దున్ని, సాగుకు శ్రీకారం చుట్టారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన పోరాడుతాం: కృష్ణ ప్రసాద్

పెడన నియోజకవర్గం పెడన మండలం నందిగామ గ్రామంలో సోమవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏరువాక కార్యక్రమంలో పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ రైతులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మీడియా తో మాట్లడుతూ, వైసిపి రైతు వ్యతిరేక విధానాలను నిరసించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రైతాంగ సమస్యలకు పూర్తి పరిష్కారాన్ని కనుగొంటామని తెలిపారు. రాబొయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నీ పెడన నియోజకవర్గంలో గెలిపించి అధినేత నారా చంద్రబాబు నాయుడు కి గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ సాధరబోయిన ఏడుకొండలు, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణు గోపాలరావు, మండల జడ్పిటిసి అర్జా వెంకట నగేష్, మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్, ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్, స్థానిక



నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు, బొడ్డు చినబాబు, అంకాలరావు, ఎరగాని వీరరాఘవులు, బంటుమిల్లి మండలం పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు, సొంటి రాము గంధం గోపాలకృష్ణ, సమ్మెట రాంబాబు, చెన్నూరు శేఖర్, పరస చిన్న, ఊచ జ్వాలా బాబు, మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్న గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అనంతపురం అర్బన్ నారాయణ పురం పంచాయితీ నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్లను పూజించే పండుగ ఇది. చంద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేసి లాభసాటి చేసారని గుర్తు చేశారు.

### ధర్మవరం నియోజకవర్గంలో



ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలంలో, రామాపురం గ్రామం లో ఏరువాక పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. ఏరువాక పౌర్ణమి రైతులకు అతి పెద్ద పండుగ. భూమిని, పశువులను, వ్యవసాయ పనిముట్లను పూజించే పండుగ ఇది. చంద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేసి లాభసాటి చేయగా, ఈ నాలుగేళ్ల జగన్ రెడ్డి పాలనలో అన్నదాతలు అప్పుల పాలయ్యారన్నారు. వ్యవసాయాన్ని దండగ చేశారని విమర్శించారు. పండిన పంటకు గిట్టుబాటు ధరలు లేవు, రైతు భరోసా, పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోళ్లు, రైతులకు యంత్ర పరికరాల పంపిణీలో వైఫల్యం. రైతు భరోసాను రైతు దగా చేసి, మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారు.

ధరల స్థిరీకరణ నిధి ఊసే లేదు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఇప్పటికైనా రైతుల అవసరాలను గుర్తించి రైతుల సమస్యలను పరిష్కరించి రైతుల్ని ఆదుకోమని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలం దావులూరు గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులతో కలిసి తొలకరికి స్వాగతం పలికిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు ఏరువాకలో పాల్గొన్నారు. రైతన్నలు సేద్యం మొదలుపెట్టే ఉత్సవం ఏరువాక పౌర్ణమి అని అన్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

> భారత్‌లోని రైలు ప్రమాదం మనసును కలచివేసింది. మృతులకు సంతాపాన్ని ప్రకటిస్తున్నా. తమ వారిని కోల్పోయిన వారి కోసం ప్రార్థిస్తున్నాం. మా ఆలోచనలన్నీ బాధితుల కుటుంబాలపైనే ఉన్నాయి.
> - జోబైడెన్, అమెరికా అధ్యక్షుడు



# బెల్గొరోడ్‌పై కొనసాగుతున్న దాడులు

### ఇద్దరు మృతి, రాత్రంతా దాడులే దాడులు

రష్యా సరిహద్దు ప్రాంతమైన బెల్గొరోడ్‌పై ఉక్రెయిన్ దళాలు ఆదివారం రాత్రి షెల్లింగ్ కొనసాగిస్తున్నాయి. అంతకుముందు రాత్రి ఇద్దరు వ్యక్తులు మరణించారు. వందలాది మంది పిల్లలను సరిహద్దు నుంచి దూరంగా తరలించినట్లు గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్‌కోవ్ తెలిపారు. 'రాత్రిపూట విరామం లేకుండా కాల్పులు కొనసాగాయ గ్లాడ్కోవ్ చెప్పారు. షెబెకినో, వోలోకోనోవ్కి జిల్లాలు తాజా షెల్లింగ్ నుంచి చాలా' నష్టాన్ని చవిచూశాయి. గ్లాడ్‌కోవ్ తర్వాత షెబెకినో పట్టణంలో మంటలు చెలరేగాయని, ఉక్రెయిన్ దళాలు మధ్యలో ఉన్న మార్కెట్ ప్రాంతాన్ని షెల్ చేయడంతో ఎవరూ గాయపడలేదని చెప్పాడు. షెబెకినో ఉక్రేనియన్ సరిహద్దు నుంచి 7 కిమీ (4 మైళ్ళు) దూరంలో ఉంది. ఈ ప్రాంతంలో 4,000 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డ్కోవ్ చెప్పారు.



2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌లో మాస్కో ప్రారంభించిన యుద్ధం వాస్తవికత, సరిహద్దు ప్రాంతాలపై తీవ్రమైన షెల్లింగ్‌తో పాటు, గత వారం మాస్కో సహా దేశంలో ప్రధాన ప్రాంతాలపై వైమానిక దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మే చివర్లో రష్యా సైన్యం బెల్గొరోడ్‌లోని రష్యా భూభాగంలోకి ప్రవేశించిందని ఉక్రెయిన్ విధ్వంసక బృందం చేసిన అత్యంత తీవ్రమైన సరిహద్దు దాడుల్లో ఒకదానిని తిప్పికొట్టింది. ఉక్రెయిన్ గత వారం మాస్కోపై దాడి చేయడాన్ని ఖండించింది. బెల్గొరోడ్‌లోని చొరబాట్లలో తమ సైన్యం ప్రమేయం ఉందని కూడా ఖండించింది. వాటిని రష్యన్ వాలంటీర్ ఫైటర్స్ నిర్వహిస్తున్నారని చెప్పారు. శనివారం, గ్లాడ్కోవ్ ఈ ప్రాంతంలోని షెబెకినో మరియు గ్రేవోరాన్ జిల్లాల నుంచి ఉక్రేనియన్ సరిహద్దుకు దూరంగా ఉన్న యారోస్లావల్, కలుగా నగరాలకు దాదాపు 600 మంది పిల్లలను తీసుకెళ్లారు. షెబెకినో పిల్లలు తమ స్వస్థలం గురించి చాలా ఆందోళన చెందుతున్నారని ఆయన చెప్పారు. దాదాపు 40,000 మంది జనాభా కలిగిన షెబెకినో పట్టణం. బెల్గొరోడ్‌లోని ఇతర ప్రదేశాలు ఇటీవల పదేపదే దాడికి గురయ్యాయి. మాస్కో ఉక్రెయిన్‌లో తన చర్యలను ప్రత్యేక సైనిక చర్య అని పిలుస్తుంది. ఇది యుద్ధం కాదని, పశ్చిమ దేశాల వైపు ఉక్రెయిన్ కదలికల ముప్పు నుంచి రష్యాను రక్షించడానికి ఇది ప్రారంభించినట్లు పేర్కొంది.

## 80 మంది స్కూల్ బాలికలపై విషప్రయోగం

ఉత్తర ఆఫ్ఘనిస్తాన్‌లో దాదాపు 80 మంది పాఠశాల బాలికలు విషప్రయోగం చేసి ఆసుపత్రి పాలయ్యారు. ఉత్తర ఆఫ్ఘనిస్తాన్‌లోని ఒక విద్యాధికారి రెండు ప్రాథమిక పాఠశాలల్లో దాదాపు 80 మంది బాలికలు లక్ష్యంగా చేసుకుని విషప్రయోగం చేశారని చెప్పారు. ఉత్తర ఆఫ్ఘనిస్తాన్‌లోని ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో దాదాపు 80 మంది బాలికలు విషప్రయోగంతో ఆసుపత్రి పాలైనట్లు స్థానిక విద్యాశాఖ అధికారి ఆదివారం తెలిపారు. 2021 ఆగస్టులో తాలిబన్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆఫ్ఘన్ మహిళలు, బాలికల హక్కులు, స్వేచ్ఛలపై వారి అణిచివేత ప్రారంభించిన తర్వాత ఈ రకమైన దాడి జరగడం ఇదే మొదటిసారి అని భావిస్తున్నారు. యూనివర్శిటీ సహా బాలికలు ఆరోతరగతికి మించిన విద్యను నిషేధించారు. మహిళలు చాలా ఉద్యోగాలు, బహిరంగ ప్రదేశాల నుంచి నిషేధించారు. వ్యక్తిగత పగతోనే ఈ విషప్రయోగం జరిగిందని భావిస్తున్నారు. సంచారక్ జిల్లాలో దాదాపు 80 మంది విద్యార్థినులు, నస్వాన్-ఎ-కబోద్ ఆబ్ స్కూల్‌లో 60 మంది, నస్వాన్-ఎ-ఫైజాబాద్ పాఠశాలలో 17 మంది విద్యార్థులు విషప్రయోగానికి గురయ్యారని ప్రావిన్షియల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ రహ్మానీ చెప్పారు.

## పోలాండ్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు

పోలాండ్ ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్లో వందల వేల మంది కవాతు నిర్వహించారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్సాలో ప్రదర్శనకారులు మూకుమ్మడిగా కవాతు చేశారు. సెంట్రిస్ట్ ప్రతిపక్ష పార్టీ నాయకుడు డొనాల్డ్ టస్క్ నేతృత్వంలోని ప్రభుత్వ వ్యతిరేక మార్చ్‌లో చేరారు. ఇతర విమర్శకులతో పాటు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. తూర్పు యూరోపియన్ దేశం మొదటి యుద్ధానంతర ప్రజాస్వామ్య ఎన్నికల 34వ వార్షికోత్సవం సందర్భంగా పోలాండ్‌లో లక్షలాది మంది వీధుల్లో గుమిగూడారు. పొరుగున ఉన్న ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం ఐరోపాలో క్రెమ్లిన్‌కు వ్యతిరేకంగా ప్రముఖ వాయిస్‌గా ఉద్భవించిన లా అండ్ జస్టిస్ ప్రభుత్వానికి ప్రోత్సాహాన్ని ఇవ్వడంతో వేసవి తర్వాత ఎన్నికలు జరగనున్నాయని అభిప్రాయ సేకరణలు చూపిస్తున్నాయి.

## 84 మంది శాంతిపరిరక్షకులు హతం: ఉగాండా

సోమాలియాలో 54 మంది ఆఫ్రికన్ యూనియన్ శాంతి పరిరక్షకులను అల్-షబాబ్ మిలిటెంట్లు హతమార్చారని ఉగాండా తెలిపింది. గత ఆగస్టులో జిహాదీలపై ప్రభుత్వ అనుకూల బలగాలు దాడి ప్రారంభించినప్పటి నుంచి మరణాల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. గత వారం సోమాలియాలోని ఆఫ్రికన్ యూనియన్ స్థావరాన్ని మిలిటెంట్లు ముట్టడించినప్పుడు 54 మంది ఉగాండా శాంతి పరిరక్షకులు మరణించారని ఉగాండా అధ్యక్షుడు యోవేరి ముసెవెని అన్నారు. 'ఒక కమాండర్ సహా 54 మంది సైనికుల మృతదేహాలు లభించాయని ముసెవేని శనివారం ఆలస్యంగా ట్విట్టర్ పోస్ట్‌లో తెలిపారు. ఒక దశాబ్దానికి పైగా సోమాలియాలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు కొనసాగిస్తున్న అల్-షబాబ్, మే 26న దాడికి బాధ్యత వహించి, స్థావరాన్ని ఆక్రమించిందని, 137 మంది సైనికులను చంపిందని పేర్కొంది.

## నలుగురు పాక్ ఆర్మీ జవాన్ల మృతి

పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో ఆదివారం ట్రక్కు లోయలో పడి నలుగురు సైనికులు మృతి చెందారు. కార్గో ట్రక్కు నీలం లోయలోని చంగన్ ప్రాంతం నుంచి బత్రాసి మీదుగాయముాండ్కారోకు వెళుతుండగా ప్రమాదం జరిగింది. డ్రైవర్ అదుపు తప్పిత ట్రక్కు లోయలో పడిందని స్థానిక పోలీసులు మీడియాకు తెలిపారు.

## తూర్పు ఇండోనేషియాలో భూకంపం



ఇండోనేషియాలోని తూర్పు ప్రావిన్స్ మలుకులో ఆదివారం ఉదయం 6.0 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇండోనేషియా వాతావరణ క్లైమాటాలజీ, జియోఫిజికల్ ఏజెన్సీ నివేదించిన ప్రకారం, భూకంప కేంద్రం కెపులావాన్ తనింబర్ జిల్లాకు వాయువ్యంగా 154 కిలోమీటర్ల దూరంలో ఉంది. 153 కిలోమీటర్ల పరిధిలోఉంది. ఏజెన్సీ ప్రకారం, ప్రస్తుతానికి ఎటువంటి ప్రాణ నష్టాలు నివేదించలేదు.

## గగనతలాన్ని ఉల్లంఘించిన విమానాన్ని తరిమిన యుఎస్

యుఎస్ రాజధాని వాషింగ్టన్ డిసి ప్రాంతంలో గగనతలాన్ని ఉల్లంఘించిన, తరువాత వర్జీనియా పర్వతాలపై కూలిపోయిన స్పందించని పైలట్‌తో ఒక చిన్న విమానాన్ని సూపర్‌సోనిక్ ఛేజ్‌లో యునైటెడ్ స్టేట్స్ %ళ%-16 ఫైటర్ జెట్‌లను చిత్తు చేసింది. జెట్ ఫైటర్స్ వాషింగ్టన్ డిసిపై ఒక సోనిక్ బూమ్‌ను ప్రేరేపించాయి. ఇది తప్పుగా ఉన్న సెస్నా సైటేషన్‌ను కొనసాగించే ప్రయత్నంలో ఉంది. దీనివల్ల ఆ ప్రాంతంలోని ప్రజల్లో దిగ్భ్రాంతి ఏర్పడిందని అధికారులు వార్తా సంస్థ రాయిటర్స్‌తో చెప్పారు. సెస్నా సైటేషన్‌లో ఏడు నుంచి 12 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు. సెస్నాలో నలుగురు వ్యక్తులు ఉన్నారు. విషయం తెలిసిన ఒక మూలం తెలిపింది. ఫ్లైట్-ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ అవేర్ ప్రకారం, సెస్నా ఫ్లోరిడాలోని మెల్‌బోర్న్‌కు చెందిన ఎంకోర్ మోటార్స్‌లో రిజిస్టర్ చేయబడింది.

## యుద్ధంతో 500 మంది చిన్నారుల మృతి



రష్యా యుద్ధంతో తమ దేశానికి చెందిన సుమారు 500 మందికి పైగా చిన్నారులు మృతి చెందారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఆదివారం వెల్లడించారు. "రష్యా ఆయుధాలు, వారి ద్వేషం.. ప్రతిరోజూ ఉక్రెయిన్ చిన్నారుల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. వారిలో చాలా మంది గొప్పవారిగా, కళాకారులుగా, క్రీడా ఛాంపియన్లుగా ఉక్రెయిన్ చరిత్ర పుటల్లో నిలిచి ఉండేవారు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల కారణంగా ఎంత మంది మరణించారన్నది మాత్రం కచ్చితంగా చెప్పలేమని, కొన్ని ప్రాంతాలు రష్యా ఆధీనంలో ఉండడమే దానికి కారణమని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రష్యా జరిపిన తాజా దాడుల్లో ఓ రెండేళ్ల బాలిక మృతదేహాన్ని సహాయక సిబ్బంది గుర్తించారు. దినిప్రో నగరంలో ఓ అపార్ట్‌మెంట్ భవన శిథిలాలను తొలగిస్తుండగా ఆ చిన్నారి భౌతికకాయాన్ని ఆమె తండ్రే రోదిస్తూ వెలికితీయడం అక్కడి వారిని కలచివేసింది. ఆ శిథిలాల నుంచి ఆ వ్యక్తి భార్య కూడా గాయాలతో బయటపడ్డారు.